PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 318 | విజయవాడ, శుక్రవారం 20 జూన్ 2025 | 8+ 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 20 June 2025 | Rs

'ప్రకాశం' రామయ్య మృతి

- రేపు అంత్యక్రియలు

ప్రజాశక్తి-కందుకూరు

నెల్లూరు జిల్లా ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల అధినేత కంచర్ల రామయ్య (76) మరణించారు. అనారోగ్య సమస్యలతో మే 7న హైదరాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో చేరారు. పరిస్థితి విషమించి బుధవారం మరణించారు. పలువురు నేతలు, నాయకులు సంతాపం తెలిపారు. రామయ్యకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్న కుమారుడు కంచర్ల శ్రీకాంత్ ఎమ్మెల్సీగా ఉన్నారు. భౌతికకాయాన్ని శుక్రవారం ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలకు తీసుకురానున్నారు.

శనివారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. రామయ్య వలేటివారిపాలెం మండలం అత్తంటివారి పాలెం ఆయన స్వగ్రామం. కందుకూరు టిఆర్ఆర్ కాలేజీలో డిగ్రీ చదివారు. ఈనాడు జిల్లా విలేకరిగా సుదీర్ఘ కాలం పాటు పనిచేశారు. జర్నలిస్టుగా పనిచేస్తున్న సమయంలో ప్రజా సమస్యల పరిష్కారానికి తీవ్రంగా కృషి చేశారు. 1994 తర్వాత జర్నలిస్టుగా రాజీనామా చేసి కందుకూరు పట్టణంలో తన మిత్రులతో కలిసి ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీని ఏర్పాటు చేశారు.

ప్రజాశక్తి అభిమాని

జర్నలిస్టుగా ఉన్న రామయ్య కందుకూరు పట్టణంలో ప్రకాశం కాలేజీ ఏర్పాటు చేసిన తర్వాత ప్రజాశక్తికి వీరాభిమానిగా ఉన్నారు. నిత్యం ప్రజాశక్తిలో వచ్చే వార్తలు చదువుతూ విలేకరులతో మాట్లాడటం సలహాలు,సూచనలు ఇస్తూ వచ్చారు. ప్రకాశం కాలేజీలో ప్రజాశక్తి ఏజెన్సీని నిర్వహిచడానికి ఆయన సహకారం అందించారు.

జులై 9 సమ్మెను జయప్రదం చేయండి

సిపిఎం విస్తృత సమావేశం తీర్మానం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జులై 9న దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర విస్తృత సమావేశం ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు చేసిన తీర్మానాన్ని గురువారం మీడియాకు విడుదల చేసింది. 2019లో కరోనా కాలంలో కార్మికుల హక్కులను కాలరాస్తూ బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో నాలుగు లేబర్‌కోడ్లు తీసుకువచ్చిందని తెలిపారు. దీనిలో భాగంగా ఫ్యాక్టరీస్, షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టాలు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోనూ 8 గంటల పని స్థానంలో 10 గంటల పనిదినంగా మార్పు చేసిందని తెలిపారు. రక్షణ సౌకర్యాలు కల్పించకుండా మహిళలతో రాత్రి షిఫ్టులలో పనిచేయించుకునేందుకు యాజమాన్యానికి స్వేచ్ఛ ఇస్తూ, శ్రామిక మహిళల హక్కులను కాలరాస్తూ చట్టంలో సవరణలు తెచ్చిందని తీర్మానంలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అడుగుజాడల్లో రాష్ట్ర ప్రభుత్వం కార్మిక చట్టంలో తెచ్చిన సవరణలను రద్దు చేయాలని సమావేశం డిమాండ్ చేసింది.

ఈ సందర్భంగా తీర్మానంతోపాటు పలు డిమాండ్లను ప్రకటించింది. లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, విశాఖ స్టీల్ ప్లాంట్‌తో సహా అన్ని ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ ఆపివేయాలని, అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, సమగ్ర శిక్ష, నేషనల్ హెల్త్ మిషన్, 108, 104, ఆరోగ్యమిత్ర తదితర చిరుద్యోగులు, కార్మికులకు కనీస వేతనాలు, పెన్షన్, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరింది. స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పనిగంటలు ఉపసంహరించుకోవాలని, రక్షణ సౌకర్యాలు, నిబంధనలు అమలు చేయకుండా రాత్రిపూట మహిళలు పనిచేయాలనే ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలని డిమాండు చేసింది.

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలని, కౌలురైతులకు అన్ని సంక్షేమ పథకాలు వర్తింపజేయడంతోపాటు నూతన కౌలుచట్టం చేయాలని కోరింది. ఉపాధిహామీ రోజు వేతనం రూ.600 చెల్లించాలని, పట్టణ ప్రాంతాల్లోనూ పథకం అమలు చేయాలని, కనీస పెన్షన్ రూ.9,000 చెల్లించడంతోపాటు సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలని విస్తృత సమావేశం తీర్మానించింది.

విద్యుత్ సవరణ చట్టం రద్దు చేయాలని, స్మార్ట్‌మీటర్లు బిగించరాదని, భవన నిర్మాణం, ట్రాన్స్‌పోర్ట్, హమాలీ కార్మికులతో సహా అసంఘటిత రంగ కార్మికులందరికీ సాంఘిక భద్రత కల్పించాలని కోరింది. కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయడంతోపాటు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు మినిమం టైమ్‌స్కేల్ అమలుకు డిమాండు చేసింది. మత్స్యకార్మికులందరికీ వేట నిషేధభృతి చెల్లించాలని కోరింది. వీటిపై జూలై 9న రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు గ్రామీణ ప్రాంతంలో ఆందోళనలకు పిలుపునిచ్చాయని, ఈ నేపథ్యంలో సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చింది.

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

దళిత సర్పంచ్‌ను అవమానించిన బిజెపి ఎమ్మెల్యే పార్థసారథిపై చర్యలు

కర్నూలు జిల్లా ఆదోనిలో ఈ నెల 16న అధికారికంగా జరిగిన ఒక కార్యక్రమంలో ఎస్‌సి సర్పంచ్ చంద్రశేఖర్‌ను వేదికపైకి పిలవకుండా అవమానించిన ఘటనపై బిజెపి ఎమ్మెల్యే పార్థసారథిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం రాష్ట్ర విస్తృత సమావేశం తీర్మానించింది. ఈ తీర్మానాన్ని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రవేశపెట్టగా ఏకగ్రీవంగా ఆమోదించింది. సర్పంచ్‌ను వేదికపైకి పిలవాలని మొదటి ప్రతిపాదించినా ఆ తరువాత అతను ఎస్‌సి అని తెలియగానే ఆగిపోవడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఒక ప్రజాప్రతినిధి కులవివక్షను ఇంత నిస్సిగ్గుగా పాటించడం రాజ్యాంగ వ్యతిరేకం, అనాగరికమని పేర్కొన్నారు. ఇలాంటి వారికి పదవిలో కొనసాగే అర్హత లేదని, ముఖ్యమంత్రి వెంటనే స్పందించి ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని, ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండు చేస్తూ తీర్మానించారు.

ఎస్ఐపిబి సమావేశంలో మాట్లాడుతున్న చంద్రబాబు

ఉద్యోగాల్లో స్థానిక యువతకు ప్రాధాన్యం

- పరిశ్రమకు అనుగుణంగా శిక్షణ
- ఎస్ఐపిబి సమావేశంలో చంద్రబాబు ఆదేశం
- 19 ప్రాజెక్టులకు ఎస్ఐపిబి ఆమోదం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమలు, ప్రాజెక్టులు చేపట్టే పెట్టుబడిదారులకు అదనపు ప్రోత్సహకాలు అందిస్తామని ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబునాయుడు చెప్పారు. కొత్త పరిశ్రమల్లో ఉద్యోగాల విషయంలో స్థానిక యువతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఇందుకోసం పరిశ్రమకు అనుగుణంగా వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఉద్యోగాలకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో పొందుపరచాలన్నారు. సచివాలయంలో సిఎం అధ్యక్షతన రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపిబి) సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ..పరిశ్రమల ఏర్పాటు విషయంలో అన్ని ప్రాంతాలకు సముచిత ప్రాధాన్యత కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోనూ ఎంఎస్ఎంఇ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని, వీటిని వినియోగించుకుని ఒన్ ఫ్యామిలీ - ఒన్ ఎంటర్‌ప్రెన్యూర్ కింద ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు అవకాశం కల్పించాలన్నారు.

క్లస్టర్ వారీగా పరిశ్రమల మ్యాపింగ్ జరగాలని సూచించారు. ఈ సమావేశంలో మొత్తం 19 ప్రాజెక్టులకు సంబంధించి రూ.28,546 కోట్ల విలువైన పెట్టుబడులకు ఎస్ఐపిబి ఆమోదం తెలిపిందని, ఈ పెట్టుబడులతో 30,270 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించన్నుట్లు, ఇప్పటి వరకూ ఎస్ఐపిబి సమావేశాల్లో రూ.5,34,684 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించిందని అధికారులు సిఎంకు వివరించారు. దీంతో 4.73 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రానున్నాయన్నారు. పోలవరం ప్రాజెక్టుతోపాటు పాపికొండల వద్ద బోట్ టూరిజం వంటి ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలన్నారు. విశాఖతోపాటు రాష్ట్రంలోని తీర ప్రాంతాల్లో లగ్జరీ బోట్స్, క్రూయిజ్ షిప్‌లను నిర్వహించేలా ఆయా సంస్థలతో చర్చించాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో అతిథ్య రంగంలో ఒప్పందం చేసుకున్న వివిధ సంస్థలు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసేలా చూడాలన్నారు. ఇకపై ప్రతి నెలలో రెండు పర్యాయాలు ఎస్ఐపిబి సమావేశాలు నిర్వహించాలన్నారు.

23 వరకు టిడిపి 'ప్రజావేదిక' రద్దు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రజావేదిక కార్యక్రమాన్ని ఈ నెల 23వ తేది వరకు వాయిదా వేస్తున్నట్లు టిడిపి కార్యాలయ కార్యదర్శి పి అశోక్ బాబు వెల్లడించారు. ఈ నెల 21వ తేదిన ప్రపంచ యోగా దినోత్సవం జరుగుతున్న సందర్భంగా ఈ కార్యక్రమం రద్దయ్యిందని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23వ తేది వరకు ఎటువంటి గ్రీవెన్స్ ఉండదని పేర్కొన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

'తల్లికి వందనం' సొమ్ము ఫైనాన్స్ సంస్థలకు మళ్లింపుపై చర్యలు

- ఐద్వా డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పిల్లల చదువుల కోసం తల్లుల బ్యాంక్ ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తున్న 'తల్లికి వందనం' సొమ్మును ఫైనాన్స్ సంస్థలు మళ్లించుకోవడంపై తగిన చర్యలు తీసుకోవాలని ఐద్వా రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌కు, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి వినతి పత్రాన్ని గురువారం అందజేశారు. ఈ అంశంపై ఇప్పటికే గుంతకల్‌లో మహిళలు స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. బజాజ్ ఫైనాన్స్ సంస్థ నెలా నెలా ఇఎంఐలు చెల్లించినా అదనంగా డబ్బులు కట్ చేసేకుంటున్న ఘటనలు అనేక చోట్ల వెలుగులోకి వస్తున్నాయని తెలిపారు. చదువు లేని వారికి వస్తువులు, రుణాలు ఇచ్చి ఏళ్ల తరబడి డబ్బులు వసూలు చేస్తున్న ఘటనలు పెరుగుతున్నాయని తెలిపారు. సిఎం సొంత నియోజకవర్గంలోనే వడ్డీ వ్యాపారి శిరీష అనే మహిళపై దాడి చేసిన దారుణం తెలిసిందేనని, బాపట్ల జిల్లాలో ఇద్దరు మహిళలు వేధింపుల కారణంగా తమ ప్రాణాలు కోల్పోయారని తెలిపారు.

21న మద్యం అమ్మకాలు నిషేదించాలి

యోగాంధ్ర నేపథ్యంలో మద్యం షాపులను జూన్ 21 మద్యం షాపులు మూసి వేయాలని, అమ్మకాలు నిషేదించాలని ఐద్వా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు బి.ప్రభావతి, డి.రమాదేవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేశారు. జూన్ 21న ఆరోగ్యానికి హానికరమైన మద్యం సేవించవద్దని, మద్యం షాపులు మూసి వేయాలని మహిళలు, ఆరోగ్యాభిలాషులు కోరుతున్నట్లు పేర్కొన్నారు.

వివాదాస్పద ఫ్లెక్సీ ప్రదర్శించిన యువకుడు అరెస్టు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సత్తెనపల్లి పర్యటనలో వివాదాస్పద ఫ్లెక్సీలు ప్రదర్శించిన యువకుడిని పోలీసులు గురువారం అరెస్టు చేశారు. పుష్ప సినిమాలో "గంగమ్మ తల్లి జాతరలో వేట తలలు నరికినట్టు రప్పా రప్పా నరుకుతాం ఒకొక్కడినీ" అని డైలాగులతో కూడిన ఫ్లెక్సీ పట్టుకున్న యువకుడు రవితేజ పెదకూరపాడు నియోజకవర్గం 88 తాళ్లూరుకు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. టిడిపి నాయకుల ఫిర్యాదు మేరకు ఆయనను అరెస్టు చేసి నకరికల్లు పోలీసు స్టేషన్‌కు తరలించారు. అయితే, రవితేజ టిడిపిలో కార్యకర్తగా పనిచేస్తున్నాడని, తమ పార్టీకి చెడ్డపేరు తెచ్చేందుకు టిడిపి వారే ఇలా ఫ్లకార్డులను రాసి ఆయనతో ప్రదర్శింపజేశారని వైసిపి నాయకులు తొలుత చెప్పారు. అయితే ఈ అంశంపై జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. చంద్రబాబు మీద కోపంతో మా పార్టీలోకి వచ్చిన రవితేజ సినిమా ఫక్కీలో వారిపై ఇలా డైలాగులు రాసి ఉంటాడని వ్యాఖ్యానించారు. ఈ పదాలను ఆయన వ్యతిరేకించకపోగా సమర్థిస్తూ మాట్లాడటం వైసిపి నాయకులను ఇరకాటంలో పడేసింది.

మావోయిస్టుల మృతదేహాల అప్పగింతలో హైడ్రామా

ప్రజాశక్తి - రంపచోడవరం, ఎంవిపి.కాలనీ విలేకరులు

అల్లూరి జిల్లా రంపచోడవరం ఏజెన్సీలో జరిగిన ఎదురు కాల్పుల్లో మృతిచెందిన మావోయిస్టుల మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి వారి కుటుంబీకులకు అందజేసే క్రమంలో గురువారం సాయంత్రం వరకూ హైడ్రామా నడిచింది. పోస్టుమార్టం నిర్వహించేందుకు ఫోరెన్సిక్ అధికారులు రావాలంటూ పోలీసులు కాలయాపన చేశారని మృతుల బంధువులు వాపోయారు. బుధవారం నాటి ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ అగ్రనేతలు గాజర్ల రవి, అరుణ, అంజు మృతిచెందగా వారి దేహాలను పోస్టుమార్టం నిమిత్తం రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడకు మృతుల కుటుంబీకులు గురువారం ఉదయానికే చేరుకున్నారు. చాలా సేపటి వరకూ తమ వారి మృతదేహాలను చూసుకునేందుకు పోలీసులు అనుమతివ్వలేదని మావోయిస్టు అరుణ తండ్రి లక్ష్మణరావు, సోదరి ఝాన్సీ చెప్పుకొచ్చారు. మీడియాలో కథనాలు వచ్చిన తరువాతే అనుమతి ఇచ్చారన్నారు. తమ వారు మృతిచెందిన విషయాన్ని మీడియా ద్వారా తెలుసుకోవడమేగానీ తమకు ఎవరూ సమాచారం ఇవ్వలేదన్నారు. రంపచోడవరం డిఎస్‌పి సాయి ప్రశాంత్ మాట్లాడుతూ.. మావోయిస్టుల మృతదేహాలను చూసేందుకు అనుమతి ఇవ్వలేదన్న వార్తలు నిజం కాదని అన్నారు. పోస్టుమార్టం నిర్వహించిన అనంతరమే మృతదేహాలను బంధువులకు అప్పగించాలని వచ్చిన పై ఆదేశాల మేరకు తాము నడుచుకున్నామని తెలిపారు. పోలీస్ కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందారని అల్లూరి జిల్లా ఎస్‌పి అమిత్ బర్దర్ గురువారం సాయంత్రం విశాఖలోని కైలాసగిరి సమీపంలో ఉన్న పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. గాజర్ల రవి, అరుణ, అంజు మృతిచెందిన విషయాన్ని ధ్రువీకరించారు. గాజర్ల రవి అలియాస్ ఉదయ్‌పై సుమారు 150కు పైగా కేసులు ఉన్నాయని, అతనిపై రూ.25 లక్షల రివార్డు ఉందని, అరుణపైన సుమారు 150కు పైగా కేసులు, రూ.20 లక్షల రివార్డు ఉందని, అంజు అలియాస్ మాసేపై 22 కేసులు రూ.లక్ష రివార్డు ఉందని తెలిపారు. సంఘటనా స్థలంలో మూడు ఎకె 47 తుపాకులు, కిట్టు బ్యాగులు, ఖాళీ తూటాలు, నగదు, మావోయిస్టుల సాహిత్యం, ఆలివ్ గ్రీన్ దుస్తులు, ఇతర సామగ్రి లభించాయని వెల్లడించారు.

25న రాజ్యాంగ హత్యా దివస్

- వింత పోకడకు తెరలేపిన కేంద్రం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

దేశంలో ఎమర్జెన్సీని ప్రకటించి 50 ఏళ్ల పూర్తయిన నేపథ్యంలో దేశ వ్యాప్తంగా ఈ నెల 25న ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలన్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ నిర్ణయం విమర్శలకు తావిస్తోంది. ఎప్పుడో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఎమర్జెన్సీ నిర్ణయాన్ని పార్టీ పరంగా వ్యతిరేకిస్తూ వచ్చిన బిజెపి నేడు ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహించాలని నిర్ణయించడంపై అనేక రాష్ట్రాలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. అందులోనూ ఈ కార్యక్రమానికి రాజ్యాంగ హత్యా దినంగా పేరు పెట్టడంపైనా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 1975 జూన్ 25న అప్పటి ప్రధానమంత్రి దేశంలో అత్యవసర పరిస్థితిని విధించారు. ప్రతి ఏటా జూన్ 25న ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా బిజెపి కార్యక్రమాలు నిర్వహిస్తోంది. అయితే ఈ సారి మాత్రం ప్రభుత్వ కార్యక్రమంగా దీనిని నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర సాంస్కృతిక శాఖ నుంచి అన్ని రాష్ట్రాలకు సర్క్యులర్లు జారీ అయ్యాయి. ప్రతి రాష్ట్రం దీనికోసం ప్రత్యేకంగా ఒక నోడల్ అధికారిని నియమించాలని అందులో ఆదేశించింది. దీనిపై పశ్చిమ బెంగాల్, కేరళ వంటి రాష్ట్రాలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేయగా, ఆంధ్రప్రదేశ్ మాత్రం ఈ కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు చేస్తోంది.

విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఇందుకు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారు. ఎమర్జెన్సీ కాలంలో ఉన్న వారిని ఆహ్వానించి వారి అనుభవాలను ఇదే కార్యక్రమంలో చెప్పించాలని నిర్ణయించారు. 'సంవిధానం హత్యా దివస్' పేరుతో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన లఘు చిత్రాన్ని ప్రదర్శించనున్నారు. దీంతో పాటు కళాశాల, పాఠశాలల్లో ఇదే ఇతివృత్తంతో వ్యాసరచన పోటీలను కూడా నిర్వహించాలని కేంద్రం ఆదేశించింది. కాగా బిజెపి ఇన్నాళ్లూ తన సొంత పార్టీ కార్యక్రమంగా నిర్వహిస్తూ వచ్చిన రీతిలోనూ అదే కార్యక్రమాన్ని ప్రభుత్వ పరంగా నిర్వహించాలనుకోవడం సరికాదని పలువురు విమర్శిస్తున్నారు.

టిడిపి కూటమి మ్యానిఫెస్టోపై నిలదీయండి

- ప్రజలకు మాజీ సిఎం జగన్ పిలుపు
- ఫోన్ ట్యాపింగ్‌తో సంబంధం లేదని వ్యాఖ్య
- ప్రజలపై రూ.15 వేల కోట్ల విద్యుత్ భారాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎన్నికల ముందు టిడిపి కూటమి ప్రకటించిన మ్యానిఫెస్టోను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని, టిడిపి నాయకులను నిలదీయాలని మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ పోరాటంలో తాము కూడా కలిసి వస్తాయని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఏడాదికి రూ.36 వేలు, మహిళలకు నెలకు రూ.1500. ఉచిత బస్ ఇలా కీలక హామీలేవీ అమల్జేయడం లేదని విమర్శించారు. ఒకవైపు సంక్షేమ పథకాలను అమల్జేయకపోగా మరోవైపు ప్రజలపై ప్రభుత్వం భారాలు మోపుతోందని విమర్శించారు. విద్యుత్ భారాలే ఏకంగా రూ.15 వేల కోట్లు మోపారని పేర్కొన్నారు. కాగా తెలంగాణలో దుమారం రేపిన ఫోన్ ట్యాపింగ్‌తో తనకు సంబంధం లేదని చెప్పారు. గురువారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు టిడిపి నాయకులు సంక్షేమ పథకాలు 2024 జూన్ నుండి అమలవుతాయని ఫోన్ ద్వారా ప్రతి ఒక్కరికీ మెసేజ్ పంపించారని గుర్తు చేశారు. అయితే 2025 జూన్ వచ్చినా వాటిని అమలు చేయలేదని తప్పుబట్టారు. దీనిపై టిడిపి కూటమి నాయకులను నిలదీయాలని తెలిపారు. దీనికోసం వైసిపి తరుపున 'రీ కాలింగ్ ఆఫ్ చంద్రబాబు' అనే కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రత్యేక క్యూఆర్‌కోడ్ ద్వారా టిడిపి కూటమి మ్యానిఫెస్టో డౌన్‌లోడ్ అవుతుందని, దాన్ని చూపించి ప్రశ్నించాలని ప్రజలను కోరారు.

అడుగడుగునా వైఫల్యాలు, మోసాలు, అబద్ధాల మధ్య కూటమి పాలన సాగుతోందని అన్నారు. పల్నాడు పర్యటన సందర్భంగా కర్ఫ్యూ వాతావరణం సృష్టించారని విమర్శించారు. రైతులను పరామర్శకు వెళితే 40 వేల మంది ఉన్నచోట 40 మందితో గొడవ చేయించి తిరిగి రైతులపైనే కేసులు పెట్టారని ఆరోపించారు. ప్రకాశం జిల్లాలో ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నా ప్రభుత్వానికి కనిపించడం లేదని విమర్శించారు. ప్రజాసమస్యలపై గొంతెత్తితే భూస్థాపితం చేస్తామని అంటున్నారని, 76 ఏళ్ల వయస్సులో ఆయనకు ఎందుకు ఆ మాటలని చంద్రబాబును ఉద్దేశించి జగన్ ప్రశ్నించారు.

ఏడాదిలో తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకున్న ప్రభుత్వం వైసిపి కీలక నాయకులపై కేసులు పెట్టి సాక్ష్యం కోసం సామాన్యులను వేధిస్తోందని తెలిపారు. కుట్రతోనే టిడిపి సాక్షి కార్యాలయంపై దాడులు చేయించిందని అన్నారు. జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టుపై ప్రభుత్వానికి సుప్రీం కోర్టు మొట్టికాయలు వేసిందని తెలిపారు. రాష్ట్రంలో మహిళలు, బాలికలపై అత్యాచారాలు పెరిగాయని, అనంతపురంలో బాలికపై టిడిపి యువకులు అత్యాచారం చేస్తే ఆమె జీవితాన్ని రాజకీయంతో ముడివేశారని విమర్శించారు. కుప్పం నియోజకవర్గంలో మహిళను చెట్టుకు కట్టేసి వేధించారని, ఇటువంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

నిరుద్యోగ యువతకు ఏడాదికి రూ.36 వేలు, మహిళలకు నెలకు రూ.1500 ఇవ్వలేదని, ఉచిత బస్ ఊసులేదని తెలిపారు. దీపం పథకం కింద సబ్సిడీకి ఏడాదికి రూ.4109 కోట్లు కావాల్సి ఉంటే రూ.865 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారని పేర్కొన్నారు. పెన్షన్ పెంపు పేరుతో ఐదులక్షల మందికి రద్దు చేశారని విమర్శించారు. పిఎం కిసాన్‌తో సంబంధం లేకుండా రూ.20 వేలు ఇస్తామని ఇవ్వలేదని అన్నారు. తల్లికి వందనం రూ.15 వేలు ఇస్తామని రూ.13 వేలు మాత్రమే ఇచ్చారని విమర్శించారు. విద్యాదీవెన, ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన పథకాలు కనిపించడం లేదని పేర్కొన్నారు. రైతులకు పెట్టుబడిసాయం, ఇన్‌పుట్ సబ్సిడీ ఊసేలేదని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయకపోగా ఏడాదిలో రూ.15 వేల కోట్ల విద్యుత్ ఛార్జీల భారం మోపారని, అన్ని పన్నులూ పెంచడంతో ఆద్దెలు పెరిగాయని అన్నారు. ఇంటింటికీ రేషన్ అందించే వాహనాలు ఎత్తేశారని, ఏడాదిలో మూడు లక్షల ఉద్యోగాలు తొలగించారని, ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు ఇవ్వలేదని, డిఏ పెండింగ్ పెట్టారని అన్నారు. జిపిఎస్ తెస్తే ఓపిఎస్ అని దాన్నీ రద్దు చేశారని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వంలో అప్పుల శాతం 4.08 ఉంటే టిడిపి ఏడాదికాలంలో 5.12 శాతానికి పెరిగిందని, ఏడాదిలో రూ.1.61 లక్షల కోట్లు అప్పు చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్‌తో తనకు సంబంధం లేదన్నారు. 'రప్పా రప్పా నరుకుతా' అనే పోస్టర్ పట్టుకుంది టిడిపి కార్యకర్తని తెలిపారు.

బనకచర్లపై అఖిల పక్ష సమావేశం

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గోదావరి - బనకచర్ల ప్రాజెక్టు ఏర్పాటును తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విజయవాడలోని దాసరి భవన్‌లో గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బిజెపి తెలంగాణ అధ్యక్షులు కిషన్‌రెడ్డి బనకచర్ల ప్రాజెక్టును నిలిపివేయాలని కోరుతూ, ఇరు రాష్ట్రాలకు న్యాయం చేయాలని కేంద్ర జలవనరుల శాఖ మంత్రిని కోరినట్లు చెప్పారు. తెలంగాణ సెంటిమెంట్‌కు అనుగుణంగా టిఆర్ఎస్ ప్రచారం చేసుకుంటుందన్నారు. ఈ ప్రాజెక్టును అడ్డుకునేందుకు తెలంగాణలో ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. మరోవైపు ట్రంప్ వ్యాఖ్యలపై ప్రధాని మోడీ జాతికి క్షమాపణలు చెప్పాలన్నారు. వెంటనే పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటు చేసి ఈ అంశాలపై చర్చించాలన్నారు.

మాజీ మంత్రి అంబటి రాంబాబుపై కేసు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మాజీ మంత్రి, వైసిపి నాయకులు అంబటి రాంబాబుపై పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలంలో మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన సందర్భంగా పోలీసుల విధులకు ఆటంకం కలిగించారన్న ఆరోపణలపై సత్తెనపల్లి రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. సత్తెనపల్లి రూరల్ రెంటపాళ్లలో వైసిపి కార్యకర్త నాగమల్లేశ్వరరావు విగ్రహావిష్కరణకు జగన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీకి పోలీసులు పరిమిత వాహనాలకు అనుమతి ఇచ్చారు. పరిమితి దాటిపోవడంతో కొర్రపాడు వద్ద పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేసి వాహనాలను నిలిపివేశారు. అదే సమయంలో అక్కడికి చేరుకున్న అంబటి రాంబాబు, ఆయన సోదరుడు మురళీ బలవంతంగా బారికేడ్లను తొలగించారు. దీంతో అంబటి రాంబాబుపై పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే రెంటపాళ్ల గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారన్న ఆరోపణలపై మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితోపాటు సత్తెనపల్లి వైసిపి సమన్వయకర్త గజ్జల సుధీర్ భార్గవరెడ్డిపై కూడా పోలీసులు కేసులు నమోదు చేశారు.

ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2025కు

ఎంట్రీల ఆహ్వానం...

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తెలుగు జర్నలిజంలో ప్రతిష్టాత్మకమైన మోటూరు హనుమంతరావు (ఎంహెచ్) స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డుకు ఎంట్రీల కోసం ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా ప్రకటన విడుదలైంది. ప్రజాశక్తి సాహితీ సంస్థ కార్యదర్శి ఎంవిఎస్ శర్మ ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో 'మోటూరు హనుమంతరావు (ఎంహెచ్) స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2025'కు ఎంట్రీలను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఉత్తమ వార్తా కథనాలు, ఫీచర్లు రాసిన వారిని గుర్తించి అభినందించడానికి సీనియర్ సంపాదకులు తెలకపల్లి రవి నేతృత్వంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం అండ్ కమ్యూనికేషన్ విభాగం అసోసియేట్ ప్రొఫెసరు జి అనిత, సీనియర్ జర్నలిస్ట్, కవి నల్లి ధర్మారావుతో కూడిన ఎంహెచ్ అవార్డు కమిటీ నిర్ణయించిందని తెలిపారు. గత కొన్నేళ్లుగా అప్రతిహతంగా సాగుతున్న ఈ బృహత్తర ప్రయత్నంలో భాగంగా ఈ ఏడాది కూడా ఎంట్రీలను ఆహ్వానిస్తున్నట్లు ఎంవిఎస్ శర్మ తెలిపారు. 2025 జూన్ 30లోగా ఎంట్రీలు తమకు చేరేలా పంపాలన్నారు.

బాధాసర్పదష్టుల కథనాలే....

'మహిళలు, పిల్లలు, దళితులు, వికలాంగులు, బడుగు, బలహీనవర్గాలు, అల్పసంఖ్యాక వర్గాలు, సమాజంలో వీరి సమస్యలు, సవాళ్లు ప్రత్యేకమైనవి. వీరి అభివృద్ధి కోసం ప్రభుత్వాలు ఎన్నో పథకాలు ప్రకటిస్తున్నా ప్రగతి పరిమితంగానే ఉంటోంది. ఆయా వర్గాలు అత్యధికంగా అసమానతలు, అత్యాచారాలకు, ఆధిపత్యాలకు బలయ్యే ఘటనలు వింటూనే ఉన్నాం. పత్రికల్లో వీరి సమస్యలపై ఎప్పుడూ ప్రత్యేక దృష్టి పెట్టాల్సి ఉంటుంది. ఇందుకు సంబంధించి క్షేత్రస్థాయిలో విలేకరుల పాత్ర కీలకం. సమాజంలో ఇతరులతో పాటు వారికీ సమానస్థాయి కల్పించడానికి జర్నలిస్టులు కృషి చేస్తూనే ఉన్నారు. అయినా బయటకు రాని వాస్తవాలు ఎన్నో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆయా తరగతులకు సంబంధించిన ఉత్తమ వార్త కథనాలు, ఫీచర్లు రాసిన వారిని ఈ ఏడాది గుర్తించి అభినందించనున్నాం' ' అని ఎంవిఎస్ శర్మ తెలిపారు.

ఎంట్రీలు ఎలా పంపాలి?

ఎంట్రీలు పంపదలచిన వారు కార్యదర్శి, ప్రజాశక్తి సాహితీ సంస్థ, ప్రజాశక్తి భవనం, అమరారెడ్డి కాలనీ, తాడేపల్లి, గుంటూరు జిల్లా, పిన్‌కోడ్ 522501 నెంబరుకు కానీ, లేక psmhaward@gmail.com మెయిల్‌కు పంపాలన్నారు. కథనాలు 2024 జూన్ ఒకటి నుంచి 2025 మే 31 మధ్యలో తెలుగు పత్రికల్లో ప్రచురితమై ఉండాలన్నారు. న్యాయ నిర్ణేతలదే తుది నిర్ణయమని, ఎంపికైన వారికి ప్రజాశక్తి సాహితీ సంస్థ ప్రశంసాపత్రంతో పాటు నగదు బహుమతి అందజేస్తామన్నారు.

రూపాయికి చమురు మంట

- మూడో రోజూ భారత కరెన్సీ పతనం

7

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 318 | విజయవాడ, శుక్రవారం 20 జూన్ 2025 | 8 +8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 20 June 2025 | Rs

గిల్ కెప్టెన్సీకి పరీక్ష

- నేడు భారత్-ఇంగ్లండ్ జట్ల మధ్య తొలిటెస్ట్

8

కలిసికట్టుగా వాడుకుందాం!

- సముద్రంలో కలిసే నీళ్లపై వివాదాలొద్దు
- బనకచర్ల ప్రాజెక్టుపై సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తెలుగు రాష్ట్రాల్లోని నదీ జలాలను కలిసికట్టుగా వాడుకుందామని ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబునాయుడు అన్నారు. సముద్రంలో కలిసే నీళ్లను సద్వినియోగం చేసుకోవడంపై వివాదాలు సృష్టించడం సమంజసం కాదని చెప్పారు. బనకచర్ల ప్రాజెక్టు అక్రమమంటూ..దీనిపై న్యాయపోరాటం చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు. విశాఖపట్నంలో ఈ నెల 21న నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా కార్యక్రమ ఏర్పాట్లపై సచివాలయంలోని తన కార్యాలయంలో ముఖ్యమంత్రి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బనకచర్ల ప్రాజెక్టుపై విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ సముద్రంలో కలిసే జలాలను రెండు రాష్ట్రాలూ కలిసి వాడుకుందామని కోరారు. గోదావరి నీళ్లను ఇరు రాష్ట్రాలు వాడుతున్నాయని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు తప్ప మిగిలినవి అనుమతి రాని ప్రాజెక్టులే అని చెప్పారు. గోదావరి చిట్టచివరి రాష్ట్రంగా వచ్చిన నీటిని మరో బేసిన్‌కు తరలిస్తున్నామని ఆయన చెప్పారు. జలాల విషయంలో వివాదం సృష్టిస్తే ప్రజలను మభ్యపెట్టడమే అవుతుందన్నారు. ఈ అంశంపై పోరాటాలు అక్కర్లేదని, ప్రాజెక్టులు కట్టి నీళ్లు తీసుకుంటే ఎవరు వద్దన్నారని అన్నారు. కృష్ణాలో తక్కువ ఉన్న నీటిపై గొడవ పడితే లాభం లేదన్నారు. ప్రాజెక్టుల వారీగా చేసిన కేటాయింపులను అలాగే కొనసాగిద్దామన్నారు. కొత్త ట్రిబ్యునల్ వచ్చాక కేటాయింపుల మేరకు ముందుకెళ్లాలని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై తాము అభ్యంతరం చెప్పలేదన్నారు.



Overall Achievement		Target	Achievement / Completed	% of Achievement
Citizen Registrations	Total Registrations	2.00 Cr.	2.39 Cr.	119.5%
Trainings	Master Trainers (Nos.)	2,600	5,451	210%
	Trainers (Nos.)	1,25,000	1,44,310	115%
	General Public (Nos.)	2,00,00,000	1,77,42,850	88.71%
Events	Tourist / Iconic Spot Events (Nos.)	103	100	97.08 %
	Theme-Based Yoga Events (Nos.)	26	24	92.30%
Yoga Competitions	Village Level Events (Nos.)	14,999	14,947	100% (Participated: 6,37,029)
	Mandal Level Events (Nos.)	784	784	100% (Participated: 1,16,814)
	District Level Events (Nos.)	26	26	100% (Participated: 9,826)
	State Level Events (Nos.)	1	1	100% (Participated: 526)

DAILY MONITORING REPORT - YOGANDHRA 2025 CAMPAIGN

యోగాంధ్ర కార్యక్రమ వివరాలు తెలియజేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

యోగాకు 3.5 లక్షల మంది తరలింపు

విశాఖపట్నంలో నిర్వహించనున్న యోగాంధ్ర కార్యక్రమానికి 3.5 లక్షల మంది ప్రజలను తరలిస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. రెండు గిన్నీస్ బుక్ రికార్డులతో సహా మొత్తం 22 ప్రపంచ రికార్డుల సాధన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. యోగా సైన్స్‌లో భాగమేనని, ఒక మతానికి సంబంధించిన అంశం కాదని తెలిపారు. 21న ఉదయం 6.30 నుంచి 8 గంటల వరకు యోగా డే కార్యక్రమం జరుగుతుందన్నారు.

గిన్నీస్ బుక్ రికార్డుల కోసం 25 వేల గిరిజన విద్యార్థులు 108 నిమిషాల పాటు సూర్య నమస్కారాలు చేయనున్నట్లు ఆయన చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా యోగా డేలో పాల్గొనేందుకు 2 కోట్ల మంది రిజిస్ట్రేషన్ చేసుకుంటారని అంచనా వేశామని, అంచనాలకు మించి నమోదు చేసుకున్నారని తెలిపారు. 1,05,58,299 మందికి సర్టిఫికేట్లు కూడా జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు.

హింసను ప్రేరేపించేలా జగన్ యాత్రలు

రాష్ట్రంలో రౌడీయిజం, హింసను ప్రేరేపించేలా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరామర్శ యాత్రలు చేస్తున్నారని చంద్రబాబు ఆరోపించారు. 'నరకటం' అనే పదాన్ని సినిమాల్లో డైలాగులుగా చెబుతున్న జగన్, సినిమాల్లో మనుషుల్ని చంపారని నిజ జీవితంలోనూ చంపేస్తారా? అని ప్రశ్నించారు. పోలీసులు ఇచ్చిన పర్యటన అనుమతులన్నీ జగన్ ఉల్లంఘించారని, ఇరుకు సందుల్లో సమావేశాలు నిర్వహించారని పేర్కొన్నారు. 'కొట్టండి, చంపండి' అంటూ ప్లకార్డుల ప్రదర్శనతో ఆనందిస్తున్నారని ఆరోపించారు. దేశంలోని ఏ రాజకీయ నాయకుడికి, రాజకీయ పార్టీకి ఈ తరహా పోకడలు లేవని, సమాజంలో ఇలాంటివి చాలా ప్రమాదకరమని చెప్పారు.

ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టండి

- నల్లబర్లీ చివరి ఆకు వరకు కొంటాం
- మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-పర్చూరు (బాపట్ల జిల్లా)

ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో పొగాకు రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. రైతులు భయపడొద్దని, నల్లబర్లీ పొగాకును చివరి ఆకు వరకూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. కొనుగోలు చేసిన పొగాకును విదేశాలకు ఎగుమతి చేయాలంటే నాణ్యతను, మార్క్‌ఫెడ్ నిబంధనలను రైతులు తప్పనిసరిగా పాటించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐదు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామన్నారు. బాపట్ల జిల్లా పర్చూరు మండలం పర్చూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని గురువారం మంత్రి ప్రారంభించారు. ముందుగా పర్చూరు ప్రధాన కూడలి నుంచి మార్కెట్ యార్డ్ వరకు రైతులు నిర్వహించిన ర్యాలీలో అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. హెచ్‌డిఆర్, హెచ్‌డిఎం రకం బ్లాక్‌బర్లీ పొగాకు ఒక క్వింటాలు రూ.12 వేలు, హెచ్‌డి ఎక్స్ రకం క్వింటాలు రూ.ఆరు వేలు ధరతో మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రి ప్రకటించారు. బ్లాక్ బర్లీ పొగాకు పంటను సాగు చేయాలని రైతులపై ఒత్తిడి తెచ్చిన కంపెనీలు దిగుబడి రాగానే చేతులెత్తేశాయని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ముందుకు వచ్చి రైతులకు అండగా నిలిచిందన్నారు. వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి రాజశేఖర్, మార్క్‌ఫెడ్ ఎండి మంజీర్ జిలాని సమూన్, కలెక్టర్ జె వెంకట మురళి, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బివి రాఘవులు

ప్రజల నుండి నేర్చుకోవాలి

- సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు
- పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

సమస్యలను తెలుసుకునేందుకు విస్తృతంగా ప్రజల్లోకెళ్లాలని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజల నుంచే నేర్చుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ఇక్కడి ఎంబివికెలో జరుగుతున్న సిపిఎం రాష్ట్ర విస్తృత సమావేశం రెండవ రోజు గురువారం ప్రతినిధులనుద్దేశించి రాఘవులు ప్రసంగించారు. కర్తవ్యాల సాధనకు నిర్దేశించుకున్న ప్రణాళికను అమలు చేయాలని, అందుకు పై నుంచి కింది వరకు యావత్ యంత్రాంగం కదిలి పని చేయాలని కోరారు. ఆలోచనలో మార్పు రావాలని సూచించారు... కర్తవ్యాలపై శ్రద్ధ వహించాలి. కొన్ని ప్రతిబంధకాలు ఎదురైనా దీక్షతో ముందుకు సాగాలి. ప్రణాళిక వేసుకుంటేనే సరిపోదు. అమలుకు తమ పాత్ర ఏమిటో ఎవరికి వారు గుర్తించి నిర్ణయించుకోవాలి. ఆ విధంగా ప్రతి ఒక్కరికీ స్పష్టత రావాలి. ఎవరు ఏమి చేస్తారో పని విభజన చేసుకోవాలి. అన్ని పనులూ ఒక్కరే చేయాలనుకునే ధోరణిని విడనాడి చిన్న చిన్నవిగా విభజించుకొని అవి పూర్తయ్యేవరకు వాటిపైనే కేంద్రీకరించాలి. క్రియాశీలంగా ఆలోచించాలి. ప్రజారంగాలు స్వతంత్రంగా ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రయత్నించాలి. ప్రజలతో సజీవ సంబంధాలు, పరిచయాలు పెంచుకోవాలి... అని రాఘవులు వివరించారు. మొన్నటి ఎన్నికల్లో బిజెపి బలాన్ని తగ్గించేందుకు మన రాజకీయ విధానం ఉపయోగపడిందని, సానుకూల పరిస్థితుల్లో సైతం పార్టీ బలం పెరగలేదని చెప్పారు. 'ఆపరేషన్ సిందూర్'పై మాట్లాడుతూ.. యుద్ధోన్మాదులను సంతృప్తి పర్చేందుకే మోడీ ప్రభుత్వం 'ఆపరేషన్ సిందూర్' ఆగలేదని పదే పదే ప్రకటనలు చేస్తోంది. భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒడంబడిక తన జోక్యంతోనే జరిగిందన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటనపై నేటికీ కేంద్ర ప్రభుత్వం ప్రజలకు స్పష్టతనివ్వకపోగా రోజుకో ప్రకటనతో గందరగోళం సృష్టిస్తోంది... అని రాఘవులు పేర్కొన్నారు. పార్టీ అఖిల భారత మహాసభ తీసుకున్న కర్తవ్యాల ఆచరణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు యు వాసుకి అన్నారు. కార్పొరేట్లకు, మతశక్తులకు, బిజెపి ప్రభుత్వాన్ని వెనకుండి నడిపిస్తున్న ఆర్‌ఎస్‌ఎస్‌కు, నయా ఫాసిస్టు లక్షణాలు కలిగిన మోడీ సర్కారు నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాల్లోకి సమీకరించాలన్నారు. స్థానిక పోరాటాల ద్వారా పార్టీ విస్తరణకు కృషి చేయాలన్నారు. రెండు రోజుల సమావేశంలో జరిగిన చర్చలపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు సమాధానమిస్తూ మార్పు కోసం నిర్వహించే పోరాటాలకు అధ్యయనం కీలకమన్నారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజల్లో ప్రచారం చేయాలని, నయా ఉదారవాద విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

జులై 9 సమ్మెను జయప్రదం చేయండి

సిపిఎం విస్తృత సమావేశం తీర్మానం

2

అధికారిక కార్యక్రమంలో 'ఆర్‌ఎస్‌ఎస్ భారతమాత'

- రాజ్‌భవన్ నుంచి కేరళ విద్యాశాఖ మంత్రి వాకౌట్
- దేశభక్తిని ఒకే దృక్పథం నుండి చూడాలనడం స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తికి విరుద్ధం : శివన్‌కుట్టి
- ఆ చిత్రపటాన్ని తొలగించం : గవర్నర్

తిరువనంతపురం : ఆర్‌ఎస్‌ఎస్ కార్యక్రమాల్లో భారతమాతగా పేర్కొంటూ ప్రదర్శించే సింహంపై కాషాయ జెండాతో ఉన్న మహిళ చిత్రాన్ని అధికారిక కార్యక్రమంలో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ ప్రదర్శించడాన్ని నిరసిస్తూ కేరళ విద్యాశాఖ మంత్రి వి.శివన్‌కుట్టి వాకౌట్ చేశారు. రాజ్‌భవన్‌లో స్కౌట్స్ అండ్ గైడ్స్ రాజ్య పురస్కార అవార్డు ప్రదానోత్సవానికి గురువారం హాజరైన ఆయన ఆ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ చిత్రాన్ని ప్రదర్శించడాన్ని నిరసిస్తూ బయటకు వెళ్లిపోయారు. అనంతరం శివన్ కుట్టి ఒక ప్రకటన విడుదల చేశారు. దేశభక్తి అంటే రాజ్యాంగ విలువలను, ప్రతి పౌరుడి గౌరవాన్ని కాపాడటం, భారతదేశానికి నిర్వచనమైన వైవిధ్యాన్ని కాపాడటమని గవర్నర్ గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. భారత జాతీయవాదం రాజ్యాంగంలో పొందుపరిచిన సమ్మిళిత, ప్రజాస్వామ్య దృక్పథంపై ఆధారపడి వుందని తెలిపారు. సంఘ్ పరివార్ భారతమాత భావన దేశ సరిహద్దులను గుర్తిస్తుందో, లేదో గవర్నర్ స్పష్టం చేయాలన్నారు. భారతదేశం ఏదైనా చిహ్నం, రూపం లేదా చిత్రం చుట్టూ నిర్మించబడిన ఏకశిలా సంస్థ కాదని పేర్కొన్నారు. మన గణతంత్రం బహుళత్వ, సమాఖ్య, లౌకిక వాదం నుండి పుట్టిందని తెలిపారు. కాషాయ జెండాను పట్టుకున్న స్త్రీ ఫొటోనే దేశభక్తికి ఏకైక చిహ్నంగా పేర్కొనడం ఈ ప్రాథమిక వాస్తవికతను విస్మరిస్తుందని, దేశభక్తిని ఒకే దృక్పథం నుండి చూడాలని సూచించడం సముచితం కాదని, ఇది మన స్వాతంత్ర్య పోరాట చరిత్రను కూడా బలహీనపరుస్తుందని శివన్‌కుట్టి ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఆ చిత్రాన్ని తొలగించేది లేదని గవర్నర్ ఆర్లేకర్ అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ సైద్ధాంతిక అజెండాను ప్రోత్సహించేందుకు గవర్నర్ కార్యాలయాన్ని వినియోగించరాదని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రకటించిన మరుసటి రోజు ఈ ఘటన చోటుచేసుకుంది. రాజ్‌భవన్‌లో ఆర్‌ఎస్‌ఎస్‌కి సంబంధించిన చిత్రాల ప్రదర్శనను విజయన్ ప్రస్తావించారు.

లాసెట్-25 ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - క్యాంపస్ (తిరుపతి)

రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 5న నిర్వహించిన లాసెట్, పిజి లాసెట్ 2025 పరీక్ష ఫలితాలను ఉన్నత విద్యాశాఖ గురువారం విడుదల చేసింది. ఈ ఫలితాలను ఉన్నత విద్యాశాఖ చైర్మన్, లాసెట్ కన్వీనర్, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆన్‌లైన్ ద్వారా విడుదల చేశారు. పరీక్షకు మొత్తం 27,253 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. పరీక్ష రాసిన 21,251 మంది అభ్యర్థుల్లో 20,826 మంది ఉత్తీర్ణులయ్యారు. అత్యధిక మార్కులు సాధించి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన పిజి లాసెట్ విద్యార్థులు బైసాని హరిత శ్రీ - అద్దంకి(113 మార్కులు), యనమల్ల లోకేశ్వరి - కడప (108), కొర్సపాటి ప్రశాంత్ - ఒంగోలు (108) ఉన్నారు. లాసెట్ ఐదేళ్ల కోర్సులో పల్లపు గ్రీష్మ - అన్నమయ్య జిల్లా (107), సింగమల్ల భావన - తిరుపతి (107), బత్తుల సూర్య తేజ - నరసరావుపేట (105) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. లాసెట్ మూడేళ్ల కోర్సులో వేముల వెంకట శివ సాయి భార్గవి - అనకాపల్లి (115), ముదునూరి రాంతేజ్ వర్మ విశాఖపట్నం (113), పల్నాటి సత్య అంజనా దేవి - ఏలూరు(113) మొదటి మూడు స్థానాలు సాధించారు. ఇద్దరు ట్రాన్స్‌జండర్స్ పరీక్షలు రాయగా ఇద్దరు ఉత్తీర్ణులయ్యారు.

'ఆపరేషన్ సింధు'!

- ఇరాన్ నుండి స్వదేశానికి విద్యార్థులు
- ఇజ్రాయిల్ నుంచీ రప్పించడానికి చర్యలు

ఇరాన్ నుంచి న్యూఢిల్లీకి బయలదేరిన భారతీయ విద్యార్థులు

న్యూఢిల్లీ : ఇరాన్ - ఇజ్రాయిల్ మధ్య యుద్ధం తీవ్రతరమవడంతో ఇరాన్‌లో చిక్కుకుపోయిన 110మంది భారతీయ విద్యార్థులు గురువారం స్వదేశానికి చేరుకున్నారు. ఆర్మేనియా రాజధాని యెరవాన్ నుంచి విద్యార్థులంతా ప్రత్యేక విమానంలో బుధవారం బయలుదేరారు. గురువారం తెల్లవారు జామున వీరంతా ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. భారత్‌కు తిరిగివచ్చిన 110మందిలో 94మంది జమ్ముకాశ్మీర్‌కు చెందినవారే. ఇరాన్‌లో మిగిలిన భారతీయులను కూడా త్వరలోనే తిరిగి తీసుకురావాలని ప్రభుత్వాన్ని ఆ విద్యార్థులు కోరారు. జమ్ముకాశ్మీర్ విద్యార్థుల కోసం అక్కడి ప్రభుత్వం బస్సులు ఏర్పాటు చేయడంతో, విమానం ఏర్పాటు చేసి వుండాల్సిందంటూ గత కొన్ని రోజులుగా ప్రయాణంలో ఉన్న విద్యార్థులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇందిరాగాంధీ విమానాశ్రయంలో తమ పిల్లల రాక కోసం ఆతృతగా వేచి చూస్తున్న తల్లిదండ్రులు, వారిని వారి రాష్ట్రాలకు పంపడానికి వచ్చిన అధికారులు, ఎస్కార్టులతో ఆ ప్రాంతమంతా సందడిగా మారింది.

ఈ రోజే మరో విమానం పంపిస్తున్నాం

'ఆపరేషన్ సింధు' పేరిట విద్యార్థులను తీసుకొచ్చామని, మిగిలిన వారిని కూడా రప్పించేందుకు మరో విమానాన్ని ఈ రోజే పంపిస్తున్నామని విదేశాంగశాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ తెలిపారు. కొంతమందిని తుర్క్మెనిస్తాన్ నుంచి తరలిస్తున్నట్లు చెప్పారు. 24గంటలూ తమ కార్యాలయాలు పనిచేస్తాయని, ఎవరైనా ఎలాంటి అభ్యర్థన కోసమైనా సంప్రదించవచ్చని చెప్పారు. అవసరమైతే మరిన్ని విమానాలు పంపిస్తామని చెప్పారు. ఇజ్రాయెల్ దాడులతో టెహ్రాన్ నగరం దద్దరిల్లుతుండటంతో నగరాన్ని వీడి, సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని ఇండియన్ ఎంబసీ ఇప్పటికే భారతీయులందరినీ కోరింది. ఇప్పటివరకు భారత ఎంబసీని సంప్రదించని వారు వెంటనే దౌత్యాధికారులతో కాంటాక్ట్ అవ్వాలని సూచించింది.

ఇజ్రాయిల్ నుండి కూడా రప్పించడానికి చర్యలు

ఇరాన్ ఇజ్రాయిల్ రాజధాని టెల్ అవీవ్‌పై దాడులు చేస్తుండటంతో, అక్కడనుండి రావాలనుకుంటే వారిని కూడా స్వదేశానికి తరలించాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. విదేశాల్లోని భారతీయుల భద్రతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.

జస్టిస్ వర్మను అభిశంసించండి

సుప్రీంకోర్టు త్రిసభ్య కమిటీ సిఫారసు

సామాను గదిలో నగదు లభించిన మాట నిజమేనని నిర్ధారణ

న్యూఢిల్లీ : ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను తొలగించాలని సీనియర్ జడ్జిలతో ఏర్పడిన త్రిసభ్య కమిటీ సిఫార్సు చేసింది. ఈ ఏడాది మార్చి 14న జస్టిస్ వర్మ నివాసంలో కాలిపోయిన రూ.500 నోట్ల కట్టలు కన్పించిన విషయం తెలిసిందే. పంజాబ్ - హర్యానా, హిమాచల్ ప్రదేశ్ హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు జస్టిస్ షీల్ నాగు, జస్టిస్ జిఎస్ సంధావాలియా, కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అను శివరామన్‌లతో సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన కమిటీ 55 మంది సాక్షులను విచారించింది. జస్టిస్ వర్మ స్టేట్‌మెంటును కూడా నమోదు చేసింది. అనంతరం 64 పేజీలతో కూడిన నివేదికను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు, ప్రధాని నరేంద్ర మోడీకి అందజేసింది.

తన జీవితంలో ఎప్పుడూ చూడనన్ని రూ.500 నోట్లను ఆ గదిలో చూసినట్లు ఓ ప్రత్యక్షసాక్షి కమిటీకి చెప్పారు. కాలిపోయిన నగదు కట్టలు అత్యంత అనుమానాస్పదంగా ఉన్నాయని, అవి తక్కువ విలువైనవి కావని నివేదిక ప్రస్తావించింది. జస్టిస్ వర్మ, ఆయన కుటుంబ సభ్యుల అనుమతి లేనిదే అన్ని నోట్ల కట్టలను ఆ గదిలో పెట్టడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. నగదు ఉన్న విషయాన్ని ఎవరికీ చెప్పవద్దని జస్టిస్ వర్మ కుమార్తె దియా వర్మ, వ్యక్తిగత కార్యదర్శి రంజిత్ కెర్కీ అగ్నిమాపక సిబ్బందిని కోరారని పేర్కొంది. 'జస్టిస్ వర్మ అనుమానాస్పద, అసహజ ప్రవర్తనకు తగినన్ని ఆధారాలు ఉన్నాయని కమిటీ అభిప్రాయపడుతోంది. జస్టిస్ వర్మను తొలగించడానికి ఇవి సరిపోతాయి' అని కమిటీ తెలిపింది. సామాను గదిలో నగదు ఉన్న విషయం తనకు కానీ, తన కుటుంబ సభ్యులకు కానీ తెలియదని, ఇంటితో సంబంధం లేకుండా విడిగా ఉండే ఆ గదిలోకి ఎవరైనా తేలికగా ప్రవేశించవచ్చునని జస్టిస్ వర్మ చేసిన వాదనను కమిటీ తోసిపుచ్చింది. అగ్నిప్రమాదం జరిగిన విషయాన్ని జస్టిస్ వర్మ కానీ, ఆయన కుటుంబ సభ్యులు కానీ పోలీసులకు లేదా సీనియర్ న్యాయమూర్తులకు తెలియజేయలేదని ఎత్తిచూపింది. తనపై కుట్ర జరిగిందని జస్టిస్ వర్మ భావించి ఉంటే హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తికి లేదా సిజెఐకి ఎందుకు సమాచారం అందించలేదని ప్రశ్నించింది. ఆయన సరైన వివరణ ఇవ్వడంలో విఫలమయ్యారని వ్యాఖ్యానించింది.

జస్టిస్ వర్మను అభిశంసించే విషయంపై ఏకాభిప్రాయ సాధన కోసం పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఇప్పటికే వివిధ పార్టీలతో సంప్రదింపులు జరిపారు. సిట్టింగ్ జడ్జిని బలవంతంగా పదవి నుండి తొలగించడం ఇదే మొదటిసారి అవుతుంది.

సాగర తీరం మూసివేత

- 26 కిలోమీటర్ల పొడవున యోగా విన్యాసాలకు ఏర్పాట్లు
- ట్రాఫిక్‌తో జన జీవనం స్తంభించిపోతున్నా స్పందన కరువు
- సుమారు పది వేల మంది పోలీసుల మోహరింపు
- నేడు విశాఖకు ప్రధాని మోడీ రాక

పోలవరంలో డీవాటరింగ్ ప్రారంభం

- త్వరలో గ్యాప్ 1 నిర్మాణ పనులు
- కొనసాగుతున్న మట్టి తవ్వకం పనులు

5

అమరావతి స్పోర్ట్స్ సిటీకి సహకారం అందించండి

- కేంద్ర క్రీడల మంత్రి మన్సుఖ్ మాండవీయకు నారా లోకేష్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించే స్పోర్ట్స్ సిటీకి సహకారం అందించాలని రాష్ట్ర విద్య శాఖ మంత్రి నారా లోకేష్ కేంద్రాన్ని కోరారు. గురువారం నాడిక్కడ కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడలు శాఖల మంత్రి మన్సుఖ్ మాండవీయతో లోకేష్ భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ అమరావతిలో రాజధాని నిర్మాణపనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌ను స్పోర్ట్స్ హబ్‌గా మార్చడానికి సహకారం అందించాలని, రాష్ట్రంలోని పాఠశాలలు, గ్రామ స్థాయి నుంచి క్రీడల అభివృద్ధికి చేయూతనందించాలని కోరారు.

రాష్ట్రంలోని 26 జిల్లాల్లో జిల్లాస్థాయి ఖేలో ఇండియా సెంటర్లను ఏర్పాటు చేయాలని, ఈఎస్ఐ హాస్పిటల్స్ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

దీనికి కేంద్రమంత్రి మాండవీయ సానుకూలంగా స్పందించారు. అనంతరం యువగళం పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయకు లోకేష్ అందజేశారు. బ్రిటన్ మాజీ ప్రధాని, టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్(టిబిఐ) వ్యవస్థాపకులు టోనీ బ్లెయిర్‌తో నారా లోకేష్ భేటీ అయ్యారు. తాజ్ ప్యాలెస్‌లో జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. గ్లోబల్ ఇనిస్టిట్యూట్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (జిఐజిజి) సలహా బోర్డులో చేరాల్సిందిగా టోనీ బ్లెయిర్‌ను లోకేష్ ఆహ్వానించారు.

టిడిపి కూటమి మ్యానిఫెస్టోపై నిలదీయండి

- ప్రజలకు మాజీ సిఎం జగన్ పిలుపు

2

సంపాదకీయం

'ఉపాధి' చట్టబద్ధ హక్కు

పశ్చిమ బెంగాల్‌లో మూడేళ్లుగా నిలిపివేసిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని ఈ ఏడాది ఆగస్టు 1 నుంచి మళ్లీ ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ కోల్‌కతా హైకోర్టు బుధవారం తీర్పునివ్వడం హర్షణీయం. 'ఉపాధి హామీ చట్టాన్ని ఎప్పటికీ నిలిపేసే హక్కు ఎవరికీ లేదు. ఇది చట్టబద్ధ హక్కు' అని హైకోర్టు పేర్కొనడం కేంద్ర ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిది. నిధుల దుర్వినియోగంపై విచారణ కొనసాగించవచ్చు కానీ, లక్షల మంది పేద గ్రామీణ కార్మికులకు ఉపాధి హక్కు నిలిపివేయడం సరికాదని కోర్టు స్పష్టం చేసింది. రాష్ట్రంలో అమలు చేస్తున్నప్పుడు ఎలాంటి చట్టవిరుద్ధ లేదా అక్రమాలు జరగకుండా నిరోధించడానికి కేంద్రం చర్యలు తీసుకోవచ్చునని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేయడం ద్వారా అవినీతికి కళ్లెం వేసినట్టే! అక్రమాలకు సంబంధించిన ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని, రికవరీలు కూడా జరిగాయని, ఈ మొత్తాన్ని పశ్చిమ బెంగాల్‌లోని ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ రాష్ట్ర నోడల్ ఏజెన్సీ బ్యాంకు ఖాతాలో జమ చేసిన విషయాన్ని ధర్మాసనం ప్రస్తావించింది. ఉపాధి హామీని శాశ్వతంగా కోల్డ్ స్టోరేజ్‌లో ఉంచడాన్ని ఊహించలేమని, రాష్ట్రంలో కొనసాగించడానికే కోర్టు ప్రయత్నం చేస్తుందని ధర్మాసనం పేర్కొనడం ప్రశంసార్హమైనది. ఇంట్లో ఎలుకలున్నాయని ఇంటిని తగులబెట్టిన చందంగా అవినీతి చోటు చేసుకుందన్న పేరుతో కేంద్రం పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఉపాధి హామీ చట్టాన్ని గత మూడేళ్లుగా నిలిపివేసింది. ఆ కేసులో ఉన్నత న్యాయస్థానం సానుకూల తీర్పునిచ్చి గ్రామీణ పేదలకు న్యాయం చేసింది.

పనులు లేక బెంగాల్ నుండి లక్షల మంది పేదలు ఇతర రాష్ట్రాలకు వలస పోతున్నా టిఎంసి, బిజెపి ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం శోచనీయం. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వేల కోట్ల రూపాయల వేతనాలు పేదలకు అందకుండా మూడేళ్లుగా ద్రోహం చేశాయి. గత మూడేళ్లుగా గ్రామీణ పేదలు ఉపాధి కోసం పెద్దయెత్తున ఉద్యమాలు చేయడం, అందులో భాగంగా ఎఐఎడబ్ల్యుయు, ఎఐకెఎస్, సిఐటియు ఆధ్వర్యాన ఏప్రిల్ 20న లక్షల మందితో మార్చ్ టు బ్రిగేడ్ కార్యక్రమం నిర్వహించడం దేశానికి తెలుసు. న్యాయస్థానం రాజ్యాంగం, చట్టాలనుబట్టి తీర్పులివ్వడం సహజమే కానీ ఇటువంటి ఉద్యమాల ప్రభావం కూడా పడకమానదు. న్యాయమూర్తులు రోజూ మీడియా ను పరిశీలిస్తుంటారు. గ్రామీణ పేదల బాధలకు స్పందిస్తుంటారు. ఇలాంటి అంశాలు వారిపై పరోక్ష ప్రభావాన్నయినా వేయక మానవు. ఏది ఏమైనా కోల్‌కతా హైకోర్టు తీర్పు ముమ్మాటికీ ప్రజల హక్కుల విజయానికి సంకేతం.

వామపక్షాల ఒత్తిడి ద్వారా సాకారమైన ఉపాధి హామీ చట్టం పట్ల బిజెపికి తొలినుండీ కంటగింపే! అందుకే నరేంద్ర మోడీ అధికార పీఠాన్ని అధిష్టించినప్పటినుండీ కేంద్ర బడ్జెట్ లో 'ఉపాధి' కేటాయింపులకు కోత పడుతూనే వుంది. కోవిడ్ బాధిత సంవత్సరాలు మాత్రమే అందుకు మినహాయింపు. ఈ ఏడాది కూడా కేటాయింపులకు కోత పెట్టారు. పైపెచ్చు ఏడాదికేడాది వేతన భాగం తగ్గించి మెటీరియల్‌కు, యంత్రాలకు కేటాయింపులు పెంచుతున్నారు. అన్నివిధాలుగా శ్రమ జీవులు నష్టపోతున్న పరిస్థితి. చట్టం ప్రకారం ఏడాదిలో సాధారణంగా వంద రోజులు, కరువు ప్రాంతాల్లో 150 రోజులు పని కల్పించాలి. కానీ వాస్తవానికి అందులో సగం రోజులే పని కల్పిస్తున్నారు. వేతన బకాయిలు షరా మామూలే! ఏడాదికి 200 రోజుల పని కల్పించాలని, దినసరి వేతనం రూ.600కు పెంచాలని గ్రామీణ పేదలు కోరుతున్నవి ఎంతో న్యాయమైనవి. వాటిని అంగీకరించి అమలు చేయడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత. ప్రజల కొనుగోలు శక్తి దిగజారిన నేపథ్యంలో పట్టణ ప్రాంతాల్లో సైతం ఉపాధి చట్టాన్ని అమలు చేయడం అవసరం. కానీ కార్పొరేట్లకు లక్షల కోట్లు కట్టబెట్టే ప్రభుత్వాలు పేదలకు ఆమాత్రం ఇవ్వడానికి కూడా సిద్ధపడడం లేదు. కాబట్టి పేదలు తమ న్యాయమైన కోర్కెను సాధించుకోవడానికి ఉద్యమించడం తప్ప వేరే దారి లేదు. అటువంటి ఉద్యమాలకు సహానుభూతి, సంఘీభావం తెలపడం, తోడ్పాటునందించడం అవసరం.

మహనీయుల మాట

సమాజంలో మార్పు రావాలంటే కుల వ్యవస్థ పోవాలి. స్త్రీల స్థాయి పెరగాలి. చిన్నపిల్లల పెళ్లిళ్లు జరగకూడదు. స్త్రీలు పురుషులకు బానిసలు అన్న భావం తొలగిపోవాలి.

- గోపాల్ గణేష్ అగార్కర్,
19వ శతాబ్దపు సంఘసంస్కర్త, మహారాష్ట్ర.

ప్రజలు కోరేది శాంతి, యుద్ధం కాదు

అంతర్జాతీయం

విజయ్ ప్రసాద్

నాటో ఒక స్వతంత్ర సంస్థ కాదు. రుట్టే సూచించినట్లు, అది ప్రపంచ వేదికపై తన బల ప్రదర్శనకు అమెరికా వాడే ఒక పనిముట్టు. ప్రచ్ఛన్న యుద్ధం ముగిశాక తూర్పు ఐరోపాను క్రమంగా నాటో నీడ లోకి లాగి, అమెరికా ఆ ప్రాంతాన్ని తన అక్కరకు వాడుకునే దేశాల గుంపుగా మార్చింది. ఐరోపా సమాఖ్య (యూరోపియన్ యూనియన్) తూర్పు ఐరోపా దేశాలకు సభ్యత్వం ఇస్తూ, సభ్యదేశాల మధ్య రాజకీయ, ఆర్థిక సమన్వయం కోసం పలు స్వతంత్ర సంస్థల ఏర్పాటుకు ప్రయత్నించినా, నాటో జోక్యం ద్వారా ఈ ప్రయత్నాలను నీరుగార్చి, తన ప్రయోజనాలే ఐరోపా సమాఖ్య విస్తరణకూ పునాదులయ్యేట్టు చూసింది, అమెరికా.

జూన్ 24, 25 తేదీలలో ఉత్తర అట్లాంటిక్ ఒప్పంద సంస్థ (నాటో) శిఖరాగ్ర సమావేశం, నెదర్లాండ్ లోని 'ది హేగ్' నగరంలో జరగబోతోంది. ట్రంప్ రెండవ దఫా అధ్యక్షుడయ్యాక జరుగుతున్న మొదటి నాటో శిఖరాగ్ర సమావేశమిది. నాటో కొత్త ప్రధాన కార్యదర్శి మార్క్ రుట్టే, మార్చి 13న వైట్ హౌస్‌లో ట్రంప్‌ను కలిసి, అమెరికా ప్రభుత్వం ఉక్రెయిన్ యుద్ధానికి అందిస్తున్న సాయంపై ప్రశంసలు కురిపించి, అమెరికా శక్తిని విశ్వవేదికపై చాటేలా, ట్రంప్ సహకారంతో నాటో శిఖరాగ్ర సమావేశం విజయవంతం అవుతుందన్న ఆకాంక్షను వ్యక్తం చేశాడు. నాటోలో పూర్తి సభ్యులుగా ఉన్న 32 దేశాలలో, ముప్పై ఐరోపాలో ఉండగా, అమెరికా, కెనడా మాత్రమే ఐరోపాయేతర దేశాలు. అన్ని ఐరోపా దేశాలున్నా, నాటో ఉనికిని నిర్వచించేది అమెరికా మాత్రమే. అది అమెరికా బల ప్రదర్శన వేదిక తప్ప మరొటి కాదని, నాటోయే అమెరికా అని, రుట్టే వ్యాఖ్య చెబుతోంది. ఈ నేపథ్యంలో, ఐరోపా సభ్యులు తమ మిలిటరీ వ్యయాలను పెంచకపోతే అమెరికా నాటో నుండి వైదొలుగుతుందన్న ట్రంప్ బెదిరింపులు, తాటాకు చప్పుళ్ళు తప్ప మరేమీ కావు.

నాటో ఒక స్వతంత్ర సంస్థ కాదు. రుట్టే సూచించినట్లు, అది ప్రపంచ వేదికపై తన బల ప్రదర్శనకు అమెరికా వాడే ఒక పనిముట్టు. ప్రచ్ఛన్న యుద్ధం ముగిశాక తూర్పు ఐరోపాను క్రమంగా నాటో నీడ లోకి లాగి, అమెరికా ఆ ప్రాంతాన్ని తన అక్కరకు వాడుకునే దేశాల గుంపుగా మార్చింది. ఐరోపా సమాఖ్య (యూరోపియన్ యూనియన్) తూర్పు ఐరోపా దేశాలకు సభ్యత్వం ఇస్తూ, సభ్యదేశాల మధ్య రాజకీయ, ఆర్థిక సమన్వయం కోసం పలు స్వతంత్ర సంస్థల ఏర్పాటుకు ప్రయత్నించినా, నాటో జోక్యం ద్వారా ఈ ప్రయత్నాలను నీరుగార్చి, తన ప్రయోజనాలే ఐరోపా సమాఖ్య విస్తరణకూ పునాదులయ్యేట్టు చూసింది, అమెరికా.

అమెరికా చేతుల్లోని అత్యంత ప్రమాదకరమైన సంస్థ

ఈ భూమిపై అత్యంత ప్రమాదకరమైన సంస్థ నాటో అనడంలో అతిశయోక్తి లేదు. ఇది నాటో కూటమి నిజస్వరూపం. సోవియట్ యూనియన్ పడిపోయాక, పలు దేశాలలో నాటో చేసిన విధ్వంసం తెలియనిది కాదు. ఈ కూటమి ఎగదోసిన సాయుధ వైరాలు, మానవాళిని అణు యుద్ధపు అంచులకు తోసుకుపోతున్నాయి. గడచిన కొన్ని దశాబ్దాలలో ఈ కూటమి ఒడిగట్టిన దారుణాలు అన్నీ ఇన్నీ కావు.

1995లో బోస్నియా లోని సెర్బులపై నాటో బాంబు దాడులు జరిపినప్పుడు, రష్యా అధ్యక్షుడు అన్న మాట గుర్తు చేసుకోవాలి. "రష్యా సరిహద్దుల వరకు నాటో వస్తే, ఏం జరుగుతుందో ఈ బాంబు దాడులే సూచిస్తున్నాయి.....అదే జరిగితే ఐరోపా ఖండం అంతటా యుద్ధం రగులుకుంటుంద" ని చెప్పిన ఆ రష్యా అధ్యక్షుడు పుతిన్ కాదు. మనకు అమెరికా పక్షపాతిగా పరిచయమున్న బోరిస్ ఎల్సిన్ అన్న మాటలవి.

నాటో కూటమి జర్మనీని దాటి తూర్పుకి విస్తరించబోదని అమెరికా ఇచ్చిన హామీతో, 1990లో జర్మనీ పునరేకీకరణకీ, ఆ దేశ నాటో సభ్యత్వానికీ అయిష్టంగానైనా సోవియట్ యూనియన్ ఒప్పుకోలు తెలిపింది. 'జర్మన్లను తొక్కి ఉంచాలి. రష్యన్లను బయట ఉంచాలి' అన్న అమెరికా లక్ష్యం జగద్విదితం. ఈ లక్ష్యం నాటో నిర్మాణంలో ఒక ముఖ్య భాగం. రష్యా సరిహద్దుల దాకా తన సాయుధ కార్యకలాపాలను విస్తరించడం ఆనాటి నాటో ఒప్పందంలో భాగం కాదు. అలాగే నాటో జెండానెత్తి ఎక్కడో ఉన్న దక్షిణ చైనా సముద్రానికి పోయి, అక్కడ 'ఓడల రాకపోకల స్వేచ్ఛ' (ఫ్రీడం ఆఫ్ నావిగేషన్) నెపం పెట్టి చైనాని కవ్వించడం, నాటో విధిలో ఒకటి కాదు. ఈ చేతలవల్ల కూటమిలోని ఐరోపా సభ్య దేశాల ప్రయోజనాలు ఎంతగానో దెబ్బతిన్నాయి. అయినా, తనకు పోటీ ఇవ్వగలిగే సత్తా ఉన్న చైనా, రష్యాలను ఏం చేసైనా బలహీనపరచాలన్న అమెరికా పంతమే తన పరమావధిగా నాటో ముందుకు పోతోంది.

రష్యా, చైనాల వల్ల ఐరోపా దేశాలకు ఏ ముప్పు లేదు, రాబోదు. తన సరిహద్దులను నాటో మోహరింపు నుండి కాపాడుకోవడానికి మాత్రమే ఉక్రెయిన్‌లో యుద్ధం మొదలు పెట్టవలసి వచ్చిందని రష్యా...తమ సాయుధ బలం స్వరక్షణకే తప్ప, ఐరోపా దేశాలపై దాడి చేసే ఆలోచనగాని అవసరంగాని తనకు లేదని చైనా, పలుమార్లు స్పష్టం చేశాయి.

నాటో రక్షణ బడ్జెట్‌పై మల్లగుల్లాలు

2024 డిసెంబర్ ఎన్నికల్లో ట్రంప్ గెలుపు అనంతరం ఐరోపా అధికారులతో సంప్రదింపులు జరిపిన ఆయన సహాయక బృందం, నాటో సభ్య దేశాలు తమ సైన్యాల బడ్జెట్లను దేశ ఆదాయంలో కనీసం 5 శాతానికి పెంచాలన్న ట్రంప్ డిమాండ్‌ను లేవనెత్తింది. ఇప్పటి వరకు ఉన్న లక్ష్యం 2 శాతం కాగా, రక్షణ ఖర్చును 5 శాతానికి పెంచడం వెంటనే చేయగల పని కాదు. 2024లో ఒక్క పోలాండ్ మాత్రమే తన స్థూల ఆదాయంలో 4 శాతం పైన (4.12 శాతం) సైనిక రంగానికి వెచ్చించింది.

సైన్యానికి భారీగా ఖర్చు చేసే అమెరికానే తన స్థూల ఆదాయంలో 3.38 శాతం వెచ్చిస్తుంది. అలాంటిది ఉన్నపళంగా ఐరోపా దేశాలు సైన్యంపై వ్యయం 5 శాతానికి పెంచాలంటే, ఆయా దేశాలు సాంఘిక సంక్షేమం కేటాయింపుల్లో భారీ కోతలు పెట్టాల్సిందే. 5 శాతం చేరుకోవడానికి అమెరికా గడువు పెట్టలేదు. అయితే, కూటమిలోని దేశాలన్నీ, పై లక్ష్యం చేరుకోవడానికి తగిన ప్రణాళికలు రూపొందించి, తామే గడువులు నిర్ణయించి, అవి నిక్కచ్చిగా అమలు చేయాలని–అమెరికా నుండి నాటోకు రాయబారిగా ఉన్న మాథ్యూ విటాకర్ స్పష్టం చేశాడు. 1949లో నాటో ఏర్పడినప్పటి నుండి, సభ్య దేశాలు సైన్యంపై ఎంత ఖర్చు పెట్టాలో, ఎన్నడూ స్పష్టమైన ప్రమాణాలు ఎన్నడూ పెట్టుకోలేదు. 1952లో జరిగిన లిస్బన్ ఒప్పందంలో నాటో బలగాల సంఖ్యకు సంబంధించి లక్ష్యాలను నిర్ణయించినా, యుద్ధానంతర యూరోప్‌లో ఉన్న ఆర్థిక సంక్షోభం వల్ల ఆ లక్ష్యాలు చేరుకోలేదు. 1990లలో, నాటో సభ్య దేశాలు తమ దేశరక్షణ అవసరాలపై అంచనా కోసం ఒక 'రక్షణ ప్రణాళికా ప్రశ్నావళి' నింపాయి. కానీ దాని ఆధారంగా బడ్జెట్ లక్ష్యాలు నిర్ణయించలేదు. రీగన్ సమయంలో (1981–1989) అమెరికా తన దేశ ఆదాయంలో సుమారు 6 శాతాన్ని రక్షణకు వెచ్చించేది. ఆనాడు కూడా నాటో బలగాలపై అమెరికా చర్చ లేవనెత్తి, యూరోపియన్ సభ్యదేశాలు తమ సైనిక వ్యయాన్ని జిడిపి లో 4 శాతం వరకు పెంచాలని డిమాండు చేసింది. సోవియట్ యూనియన్ పతనమైన తొలి నాళ్ళలో నాటో సభ్యదేశాలు తమ సైనిక బడ్జెట్లను తగ్గిస్తాయన్న భయం అమెరికాకు ఉండేది.

2001లో తాను మొదలెట్టిన 'ఉగ్రవాదంపై యుద్ధం' నేపథ్యంలో నాటో దళాల ఆధునీకరణ అవసరాన్ని అమెరికా లేవనెత్తింది. దరిమిలా, 2002లో ప్రాగ్‌లో జరిగిన నాటో శిఖరాగ్ర సభలో, కూటమి నాయకులు 'రక్షణ సామర్థ్యాలపై అంగీకారాన్ని' (ప్రాగ్ కేపబిలిటీస్ కమిట్మెంట్) ఆమోదించారు. అయితే, ఈ దఫా కూడా రక్షణ ఖర్చుల విషయంలో ఎలాంటి లక్ష్యాలూ నిర్ణయించలేదు.

2006లో రిగాలో జరిగిన శిఖరాగ్ర సభలో, సభ్యదేశాలు తమ రక్షణ బడ్జెట్లను దేశ ఆదాయంలో 2 శాతానికి పెంచాలని నాటో కూటమి మొట్టమొదటిసారి అధికారిక నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయాన్ని గట్టిగా అమలుపరచాలని 2014 వేల్స్ శిఖరాగ్రసభలో ఒత్తిడి తెచ్చినా, సభ్య దేశాలు ఆసక్తి చూపలేదు. ఇతర దేశాలు 2 శాతానికి రక్షణ బడ్జెట్టు పెంచకపోతే అమెరికా నాటో నుండి బయటకి వచ్చేస్తుందని ఆనాడు ట్రంప్ బెదిరించాడు. 2022లో రష్యా ఉక్రెయిన్ యుద్ధం మొదలుతో, ఐరోపా సభ్యదేశాలు తమ రక్షణ బడ్జెట్లను 2 శాతానికి పెంచడం మొదలెట్టాయి. అప్పటి నాటో ప్రధాన కార్యదర్శి జెన్స్ స్టోల్టెన్‌బర్గ్ మాటల్లో చెప్పాలంటే, ఆ రెండు శాతం, బడ్జెట్లపై 'దిగువ పరిమితి కానీ, ఎగువ పరిమితి కాదు'. వచ్చే శిఖరాగ్ర సభలో ఏం జరగనుందో సూచిస్తూ, మార్క్ రుట్టే, యుద్ధ సంసిద్ధత చూపి తమ రక్షణ వ్యయాన్ని, ఆయుధ ఉత్పత్తిని వేగంగా పెంచాలని నాటో దేశాలకు పిలుపునిచ్చాడు.

అమెరికా లేని నాటో?

తాజా శిఖరాగ్ర సమావేశం సందర్భంగా ఐరోపాలోని పలు సంస్థలు నివేదికలను విడుదల చేశాయి. అమెరికా లేని నాటో కూటమికి ఐరోపా దేశాలు సిద్ధం కావాలని, తమ తమ సైనిక వ్యయాలను భారీగా పెంచాలని ఈ నివేదికల సారాంశం. ఇలాంటి సలహాల్లో రెండు సమస్యలు ఉన్నాయి. ఒకటి, ఐరోపా దేశాలను అమెరికా ప్రయోజనాలకు లోబరచి ఉంచే సాధనం నాటో. దాని కొనసాగింపు పరిష్కారం కాదు కదా, అది ఐరోపా ఉనికికి చేటు. రెండవది, ఐరోపా దేశాలు తమ జిడిపి లో 5 శాతం సైన్యానికి వ్యయం చేయడం సాధ్యపడే పని కాదు. ఆ సామర్థ్యం ఆయా దేశాలకు లేదు.

ఇదే మూసలో, బ్రిటిష్ ప్రభుత్వం ఈ మధ్య విడుదల చేసిన 'వ్యూహాత్మక రక్షణ సమీక్ష–2025', దేశాన్ని దివాళా తీయించే ఓ ప్రణాళిక. ఆ సమీక్షలో చెప్పినట్టు హైబ్రిడ్ నౌకా దళాలను, హైబ్రిడ్ వైమానిక దళాలను నిర్మించే ఆర్థిక బలం ఇంగ్లాండుకు లేదు. ఇప్పటికే ఇంగ్లండులో సాంఘిక సంక్షేమ వ్యవస్థ సంక్షోభంలో నలిగిపోతోంది. హైబ్రిడ్ దళ ప్రణాళికకు వనరులు మళ్లించాలంటే ప్రజా వ్యయానికి, ఆరోగ్య వ్యవస్థకు పెద్దఎత్తున కోతలు పెట్టాలి, ప్రజల కష్టాలు రెట్టింపు చేయాలి.

ఇంగ్లాండులోని 'అణ్వాయుధ నిర్మూలనా ప్రచార సంఘం'తో కలసి 'జాతీయ రైలు, పోర్టు, రవాణా కార్మికుల సంఘం' రూపొందించిన 'ప్రత్యామ్నాయ రక్షణ సమీక్ష' మెరుగైన ప్రతిపాదనలు చేసింది. వాటిలో ముఖ్యమైనవి. 1) జాతీయ విధానాలలో దౌత్యం, అంతర్జాతీయ సహకారం, యుద్ధ నివారణలకు ప్రాముఖ్యతనివ్వడం. 2) విద్య, వైద్యం, ఆరోగ్యం, పర్యావరణ రక్షణ, సాంఘిక సంక్షేమాలపై పెట్టుబడులు పెట్టడం. 3) సరిపడా వేతనాలతో, కార్మిక హక్కులను పదిల పరుస్తూ, సమాజానికి ఉపయోగపడే ఉద్యోగాల పెంపుదలకు జాతీయ వనరులు వెచ్చించడం. 4) ఆయుధాల బడ్జెట్టు తగ్గించి, యుద్ధాలు, మారణకాండల జరుపుతున్న ఇజ్రాయిల్ వంటి దేశాలకు వెంటనే ఆయుధాల ఎగుమతులు నిలిపివేయడం 5) యుద్ధ పరిశ్రమలో పని చేసే కార్మికులను ప్రణాళికాబద్ధంగా వేరే పరిశ్రమలలోకి తరలించడం.

ఇంగ్లండు కార్మికులు ముందుకు తెచ్చిన ఈ ప్రతిపాదనలు అర్థవంతమైనవి. ఎందుకంటే ఏ దేశంలోనైనా దేశాలలోని సామాన్య ప్రజానీకం కోరుకునేవి యుద్ధాలు, అనర్థాలు కావు. వారు కోరేది శాంతి.

(వ్యాసకర్త 'లెఫ్ట్ వర్డ్ బుక్స్' చీఫ్ ఎడిటర్)

టిడిపి కూటమి ఏడాది పాలన

వ్యవసాయ రంగానికిచ్చిన హామీలు - అమలు

విశ్లేషణ



కె. ప్రభాకర రెడ్డి

తెలుగుదేశం కూటమి ప్రభుత్వం... రైతాంగం, కౌలు రైతులకు ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలు కోసం... వెనుకబడిన ప్రాంతాల సాగునీటి ప్రాజెక్టుల నిధులు, ఉచిత పంటల బీమా, రైతులు పండించిన పంటల గిట్టుబాటు ధరల కోసం పోరాటం తప్ప మరో మార్గం లేదు. రైతాంగ ఐక్య పోరాటంతో ప్రభుత్వం మెడలు వంచి రైతాంగ ప్రయోజనాలు, వ్యవసాయ రంగ ప్రయోజనాలు కాపాడుకోవాలి.

రాష్ట్రంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమి ప్రభుత్వం వచ్చి జూన్ 12తో సంవత్సరం పూర్తయింది. ఎన్నికల ముందు రైతును ఆదుకునేందుకు వ్యవసాయ రంగానికి సంబంధించి అనేక హామీలను గుప్పించింది. ఏడాది తర్వాత హామీల అమలు పరిశీలిస్తే వ్యవసాయ రంగానికి చేసింది శూన్యం. వాస్తవాలను పరిశీలిస్తే ఈ రంగం పురోగమనం బదులు తిరోగమనంలో ఉన్నదని స్పష్టం అవుతోంది. ఎన్నికల సందర్భంగా సూపర్ సిక్స్‌లో భాగంగా పెట్టుబడి సాయం కింద ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.20 వేలు ఇస్తామని టిడిపి కూటమి హామీ ఇచ్చింది. సంవత్సరం గడిచినా ఎన్నికలలో ఇచ్చిన పెట్టుబడి సాయం హామీ ఇప్పటివరకు అమలు చేయలేదు. తక్షణమే రైతుల ఖాతాలలో జమ చేయాలి.

రాయలసీమ, ఉత్తరాంధ్ర, వెనుకబడిన ప్రాంతాలలోని గాలేరు–నగరి, హంద్రీ–నీవా, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, తోటపల్లి రిజర్వాయర్, వంశధార–నాగావళి వంటి ప్రాజెక్టుల శీఘ్రతర నిర్మాణానికి చర్యలు తీసుంటామని, రాష్ట్రంలో నదుల అనుసంధానం ద్వారా ప్రతి ఎకరాకు సాగునీరు ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి 2025–26 బడ్జెట్‌లో కేవలం 6 శాతం లోపుగానే నిధులు కేటాయించారు. రూ. 3,22,359 కోట్ల బడ్జెట్‌లో సాగునీటి ప్రాజెక్టులకు కేటాయించింది రూ.18,019 కోట్లు మాత్రమే. ఈపాటి నిధులతో ఏ ప్రాజెక్టు పూర్తిచేస్తారు? చెప్పే మాటలకు చేసే పనులకు పొంతనే లేదు. ఇరవయ్యేళ్లుగా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పూర్తి చేయలేని ప్రభుత్వం రూ.81,000 కోట్లతో గోదావరి–బనకచర్ల నిర్మించి నదులు అనుసంధానం చేస్తామని కబుర్లు చెప్తోంది. ముందుగా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు నిధులు కేటాయించి వాటిని పూర్తి చేసిన తరువాత గోదావరి–బనకచర్ల నిర్మిస్తామంటే ప్రజలు నమ్ముతారు, హర్షిస్తారు.

గత ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ చట్టం పేరుతో భూములను రీసర్వే చేసి వ్యవసాయ భూముల రికార్డులను గందరగోళంగా మార్చింది. సర్వే నంబర్ల స్థానంలో ఎల్.పి.ఎం పేరిట రైతులకు కొత్త సమస్యలను సృష్టించింది. రైతుల దస్తావేజులు, పట్టాదారు పాసు పుస్తకాలపై జగన్మోహన్ రెడ్డి బొమ్మలు వేయటంతో రైతులలో అభద్రతా భావం కలిగింది. ఎన్నికల సందర్భంగా ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేస్తామని టిడిపి కూటమి హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ చట్టం రద్దు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. కానీ సంవత్సరం గడుస్తున్నా గత ప్రభుత్వ కాలంలో రీసర్వేలో తలెత్తిన సమస్యలను ఇప్పటివరకు కూటమి ప్రభుత్వం పరిష్కరించలేదు. పైగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో రైతుల భూములను డిజిటల్ అగ్రి మిషన్ కింద డిజిటలైజ్ చేస్తూ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాలకు అనుకూలంగా భూ రికార్డులను రూపొందిస్తున్నారు. ఈ విధానం రైతుల కంటే కార్పొరేట్ కంపెనీలకే ఉపయోగపడుతుంది. రైతుల భూములను గుండుగుత్తగా కార్పొరేట్ కంపెనీలకు స్వాధీనం చేసే ప్రక్రియ తప్ప మరొకటి కాదు. రెవెన్యూ శాఖలో అవినీతి శృతి మించింది.

పాల రైతులకు పశువుల కొనుగోళ్లకు, దాణా, మందుల కొనుగోళ్లపై సబ్సిడీ ఇస్తామని, ఇన్సూరెన్స్ సౌకర్యం అమలు చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. 40 లక్షలకు పైగా ఉన్న పాల రైతులకు సంవత్సర కాలంలో ఇచ్చిన ఏ హామీ అమలు చేయలేదు. ప్రైవేటు డెయిరీల ప్రయోజనం కోసం సహకార డెయిరీల ఉసురు తీసే విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నది. విశాఖ డెయిరీ యాజమాన్యం చేస్తున్న అక్రమాలపై డెయిరీ పరిధిలోని పాలసేకరణ ధర తగ్గింపు, బోనస్ ఇవ్వకపోవడం, పాల సేకరణ లక్ష్యం కుదించటం వంటి అంశాలపై అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం జిల్లాలలోని వేలాది మంది రైతులు నెలల తరబడి ఆందోళన చేశారు. పాల రైతుల ఒత్తిడికి తలొగ్గిన ప్రభుత్వం విశాఖ డెయిరీలో జరిగిన అక్రమాలపై విచారణకు శాసనసభ కమిటీ వేసింది. నెలలు గడుస్తున్నా శాసన సభా కమిటీ ఎలాంటి నివేదిక ఇవ్వకుండా కాల హరణం చేస్తోంది. కేవలం తమ రాజకీయ ప్రయోజనాల కోసమే ఈ రకమైన కాలహరణం చేస్తున్నదని విశాఖ డెయిరీ పరిధిలోని పాల రైతులు తీవ్రమైన ఆందోళనతో ఉన్నారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి అన్ని సంక్షేమ పథకాలు అందిస్తామని, పంటల బీమా వర్తింప చేస్తామని, బ్యాంకు రుణాలు అందిస్తామని ఎన్నికలలో హామీ ఇచ్చారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరం దాటినా ఇప్పటివరకు కౌలు రైతులకు ఇచ్చిన హామీ ఏదీ అమలు చేయలేదు. ప్రభుత్వం వచ్చిన కొత్తలో పాత కౌలు చట్టం స్థానంలో కొత్త కౌలు చట్టం తీసుకొస్తామని కౌలు రైతుల ప్రయోజనాలు కాపాడుతామని ప్రకటించారు. మాటల్లో తప్ప చేతల్లో నూతన కౌలు చట్టం తీసుకు వచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు. రాష్ట్రంలో 30 లక్షల మంది కౌలు రైతులు ఉంటే లక్ష మందికి కూడా కౌలు కార్డులు ఇచ్చింది లేదు. ఈ రకంగా లక్షలాది మంది కౌలు రైతులను మాయమాటలతో ప్రభుత్వం మోసం చేస్తున్నది.

సబ్సిడీపై డ్రిప్, స్ప్రింక్లర్లు ఇస్తామని, రాయలసీమ ప్రాంతాన్ని విత్తన రాజధానిగా, హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని ఇచ్చిన హామీ, హామీగానే ఉంది తప్ప ఆచరణకు నోచుకోలేదు. హార్టికల్చర్ హబ్‌గా మార్చలేదు కానీ సోలార్ హబ్‌గా మార్చుతున్నారు. సోలార్, గ్రీన్, క్లీన్ ఎనర్జీ వంటి ముద్దు పేర్లతో, కొత్త పేర్లతో మొత్తం రాయలసీమలోని అనంతపురం, సత్య సాయి, కర్నూలు, నంద్యాల, కడప జిల్లాలలో లక్షలాది ఎకరాల రైతుల భూములు, ప్రభుత్వ భూములను విద్యుత్ కార్పొరేట్ కంపెనీల పరం చేస్తున్నారు. రాయలసీమ ప్రాంత భూములను కార్పొరేట్లకు హారతి పందేరం చేస్తున్నారు.

ఆక్వా రంగాన్ని ఆదుకునేందుకు విద్యుత్ యూనిట్‌కు రూ.1.50 పైసలకే సరఫరా చేస్తామని, ట్రాన్స్‌ఫార్మర్ల ధరలు తగ్గిస్తామని, ఏరియేటర్లు సబ్సిడీతో ఇస్తామని ఎన్నికలలో హామీ ఇచ్చారు. ఏవి అమలు చేయలేదు. అమెరికా అధ్యక్షులు ట్రంప్ మన ఆక్వా ఉత్పత్తులపై సుంకాలు పెంచి ఆక్వా రంగాన్ని ఘోరంగా దెబ్బ తీస్తే ఆక్వా రైతుల పక్షాన ఒక్క మాట కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడలేదు. ఆక్వా రైతులను ఆదుకునేందుకు ఎటువంటి చర్యలూ తీసుకోలేదు.

ఖరీఫ్, రబీ సీజన్‌లలో కరువు, తుఫాన్‌లతో నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ లేదు. ఉచిత పంటల బీమా ఎత్తివేశారు. పంటల బీమా పరిహారమూ లేదు. అరకొర పండిన పంటలకు గిట్టుబాటు ధర కూడా లేదు. పండించిన పంటలు కొనే నాథుడే లేడు. పత్తి, మిర్చి, పొగాకు, మామిడి, జొన్నలు, కందులు, మినుములు, టమోటా, కోకో, జీడి మామిడి, ఆయిల్ పామ్ ఇలా ఏ పంటకూ గిట్టుబాటు ధర లేక రైతు విలవిల లాడుచున్నాడు.

ఆదుకోవలసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాటలతో కాలయాపన చేస్తున్నాయి. 2023–24లో మిర్చి క్వింటాల్‌కు రూ.25,000కు పైనే ధర వచ్చింది. 2024–25లో 8,000కు పడిపోయింది. మిర్చికి కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ.11,781గా ప్రభుత్వాలు ప్రకటించాయి. అంతకంటే తక్కువ ధరకు అమ్ముకున్న మిర్చి రైతులకు ఇస్తామన్న ధరల వ్యత్యాస మొత్తం ఇప్పటి వరకు రైతుల ఖాతాలలో వేయనేలేదు.

పొగాకు రైతులను మోసం చేస్తున్న టొబాకో కంపెనీలపై ప్రభుత్వం ఎటువంటి చర్యలూ తీసుకోవటం లేదు. 2024లో క్వింటాల్ రూ.18,000 చొప్పున కొన్న పొగాకు కంపెనీలు 2025లో రూ. 6,000, 8,000లకు మించి కొనటం లేదు. 2024లో పొగాకు పంట దిగుబడి, రేటు ఆశాజనకంగా ఉండటంతో అధిక కౌలు చెల్లించి కౌలు రైతులు పొగాకు సాగు చేశారు. రాష్ట్రంలో ప్రకాశం, బాపట్ల, పల్నాడు, గుంటూరు, నంద్యాల, కర్నూలు జిల్లాలలో వర్జీనియా, తెల్ల బర్లీ, నల్ల బర్లీ, సిరి వంటి రకాలు రైతులు సాగుచేశారు. ఫిబ్రవరిలో ప్రారంభించి మే చివరికి కొనుగోళ్లు ముగించాల్సిన పొగాకు కంపెనీలు మే చివరి నాటికి కూడా రైతులు పండించిన పొగాకులో 25 శాతం కూడా కొనుగోలు చేయలేదు. పొగాకు రైతుల ఆందోళనతో చివరి ఆకు వరకు మార్కు ఫెడ్ ద్వారా జూన్ 7నుండి కొనుగోలు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం జూన్ 17వ తేదీ వచ్చినా కొనుగోళ్ళు ప్రారంభించలేదు.

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో విస్తారంగా పండించే తోతాపురి మామిడి పంటకు కిలో రూ.4, రూ.5 కు మించి ధర ఇవ్వడం లేదు. మామిడి గుజ్జు పరిశ్రమల యజమానుల మాయాజాలంలో మామిడి రైతులు నలిగిపోతున్నారు. మామిడి గుజ్జు పరిశ్రమల యజమానులు మామిడి రైతుల నుండి కిలో రూ.12 లకు కొనాలని, ప్రభుత్వం నుండి కంపెనీలకు కిలోకు రూ. 4 రాయితీ ఇస్తామని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. అయినా మామిడి గుజ్జు పరిశ్రమల యజమానులు రూ.12 ధర అమలు చేయడంలేదు. విపరీతంగా పెట్టుబడి ఖర్చులు పెట్టి మామిడి పండిస్తే కొనే నాథుడే లేడు. మామిడి గుజ్జు పరిశ్రమల యజమానులపై ఎటువంటి చర్యలు తీసుకొనే పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదు.

రైతులు పండించిన కోకో గింజలకు గత సంవత్సరం కిలో రూ.1000 ధర పలికింది. ఈ సంవత్సరం కూడా అంతర్జాతీయ మార్కెట్లో రూ.1,050 ఉంది. కానీ కంపెనీలు కిలోకు రూ.500 కూడా ధర ఇవ్వకుండా, రైతుల దగ్గర ఉన్న కోకో గింజలు కొనుగోలు చేయకుండా రైతులను బ్లాక్ మెయిల్ చేస్తుంటే కోకో కంపెనీలపై ప్రభుత్వం ఎటువంటి చర్యలూ తీసుకోవటం లేదు. రైతుల ఆందోళనల తరువాత స్పందించిన ప్రభుత్వం రైతులకు కంపెనీల నుండి గిట్టుబాటు ధర ఇప్పించలేకపోయింది. రైతుల ప్రయోజనాల కంటే ప్రైవేటు కంపెనీలకే అనుకూలంగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నది.

తెలుగుదేశం కూటమి ప్రభుత్వం రైతాంగం, కౌలు రైతులకు ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలు కోసం... వెనుకబడిన ప్రాంతాల సాగునీటి ప్రాజెక్టుల నిధులు, ఉచిత పంటల బీమా, రైతులు పండించిన పంటల గిట్టుబాటు ధరల కోసం పోరాటం తప్ప మరో మార్గం లేదు. రైతాంగ ఐక్య పోరాటంతో ప్రభుత్వం మెడలు వంచి రైతాంగ ప్రయోజనాలు, వ్యవసాయ రంగ ప్రయోజనాలు కాపాడుకోవాలి.

/ వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు /

★

నేడు ఉచిత సీట్ల జాబితా విడుదల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాల్లో పేద విద్యార్థులకు కేటాయించిన 25 శాతం ఉచిత ప్రవేశాల తుది జాబితా శుక్రవారం విడుదల కానుంది. 2025-26 విద్యాసంవత్సరంలో సీట్లు పొందిన విద్యార్థుల జాబితాను https://cse.ap.gov.in/ వెబ్‌సైట్‌లో పొందుపర్చనున్నట్లు సమగ్ర శిక్ష డైరెక్టర్ బి శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జాబితాలో పేరున్న విద్యార్థులు తగిన ధ్రువీకరణ పత్రాలతో ఈ నెల 30లోగా సంబంధిత పాఠశాలలకు వెళ్లి ప్రవేశాలను నిర్ధారించుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు టోల్‌ఫ్రీ నెంబర్ 18004258599 సంప్రదించాలని తెలిపారు.

జగన్ పర్యటనల ఉద్దేశం విధ్వంసమే : పయ్యావుల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విధ్వంసం సృష్టించడమే వైసిపి అధినేత జగన్ పర్యటనల ఉద్దేశమని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా ప్రవరిస్తే ప్రభుత్వం సహించదని తెలిపారు. రాష్ట్రంలో రౌడీ షీటర్లకు, బ్లేడ్, గంజాయి బ్యాచ్‌లకు మాజీ సిఎం జగన్ నాయకత్వం వహిస్తున్నారంటూ తీవ్రంగా ఆరోపించారు. సచివాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జగన్ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ల పర్యటనలను అడ్డుకున్నారని పేర్కొన్నారు. ఇప్పుడు చంద్రబాబు పాలన వల్లే జగన్ రాష్ట్రం అంతా తిరగగలుగుతున్నాడని చెప్పారు. తెనాలిలో రౌడీ షీటర్లను పరామర్శించడానికి వెళ్లారని, పొదిలి పర్యటనలో మహిళలపై దాడులు చేయించారన్నారు. పర్యనట నేపథ్యంలో ఇద్దరు చనిపోయినా జగన్ స్పందించలేదని పేర్కొన్నారు.

సాగర తీరం మూసివేత

- 26 కిలోమీటర్ల పొడవున యోగా విన్యాసాలకు ఏర్పాట్లు
- ట్రాఫిక్‌తో జన జీవనం స్తంభించిపోతున్నా స్పందన కరువు
- సుమారు పది వేల మంది పోలీసుల మోహరింపు
- నేడు విశాఖకు ప్రధాని మోడీ రాక

బీచ్ రోడ్డులో మోహరించిన పోలీసులు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో, ఎంవిపి.కాలనీ

ఈ నెల 21న విశాఖ వేదికగా జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలపై ప్రభుత్వం విపరీత ప్రచారం చేస్తోంది. 26 కిలోమీటర్ల మేర సాగే ఈ వేడుకలకు సుమారు ఎనిమిది వేల బస్సుల్లో జన సమీకరణకు పూనుకుంటోంది. ఇప్పటికే ఈ యోగాంధ్ర కోసం సాగర తీరం (బీచ్ రోడ్డు) మెత్తాన్ని భద్రతా కారణాల రీత్యా మూసివేశారు. అత్యంత అట్టహాసం, ఆర్భాటంతో యోగా డేను నిర్వహించి గిన్నిస్ బుక్‌లోకి ఎక్కాలన్న తాపత్రయంతో ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో ట్రాఫిక్‌తో జన జీవనం స్తంభిస్తున్నా ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడం లేదు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ కష్టాలు శుక్ర, శనివారాల్లో పెరగనున్నాయి. టిడిపి, బిజెపి, జనసేన రాష్ట్రంలో అధికారం చేపట్టిన ఏడాది తర్వాత యోగా పేరుతో విశాఖ కేంద్రంగా నిర్వహిస్తున్న ఈ భారీ ఈవెంట్ (యోగా డే)కు పూర్తిగా రాజకీయ రంగు పులిమారన్న విమర్శలు మేధావుల నుంచి వినిపిస్తున్నాయి.

'ట్రిబుల్ ఇంజిన్' సర్కారుతో సాధారణ జనం 'ట్రబుల్'

'ట్రిబుల్ ఇంజిన్ సర్కార్' పేరిట రాష్ట్రంలోని టిడిపి కూటమి పార్టీలు ఆధ్యాత్మిక యోగాను పూర్తిగా రాజకీయమయం చేసి సాధారణ ప్రజలకు ట్రబుల్ కలిగించాయని పలువురు చెబుతున్నారు. నేషనల్ హైవే, నగర వీధుల్లో గంటల తరబడి, కిలోమీటర్ల మేర వాహనాలు మంగళ, బుధవారాల్లో నిలిచి ఉండిపోవడంతో ఇప్పటికే ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో విశాఖ నగరం మీదుగా ప్రయాణాలు సాగించాలనుకునేవారు, రోజువారీ పనులకు ఇతర ప్రాంతాలకు వెళ్లే కార్మికులు చాలా మంది తమ ప్రయాణాలను గురువారం మానుకున్నారు. శనివారం ఐదు లక్షల మంది నగరానికి ఒకేసారి వస్తే పరిస్థితి ఎలా ఉంటుందన్నది ఊహించుకుంటేనే భయంగా ఉందని మహారాణిపేట, సిరిపురం, పాండురంగాపురం, దస్‌పల్లా హిల్స్, పెద వాల్తేరు, చినవాల్తేరు, లాసన్స్‌బే కాలనీ, ఎంవిపి.కాలనీ, అప్పుఘర్, సాగర్‌నగర్, రుషికొండ ప్రాంతాల జనం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విఐపిలు ఆశీనులయ్యే కాళీమాత టెంపుల్ నుంచి పార్క్ హోటల్ వరకు మాత్రమే కట్టుదిట్ట ఏర్పాట్లు కనిపిస్తున్నాయి. జనం యోగా చేసే ప్రాంతాల్లో టాయిలెట్లు, మంచినీరు, ఆహార ఏర్పాట్లలో సరైన ప్రణాళిక కానరావడం లేదు. యోగాంధ్ర పేరుతో ఏర్పాట్లు, పది వేల మందితో పోలీస్ బలగాల మోహరింపు తదితరాలతో పరిపాలన అంతా సాగర తీరానికే రాష్ట్ర ప్రభుత్వం పరిమితం చేసింది. ట్రాఫిక్ డైవర్షన్ చేసినా అది ప్రణాళికాబద్ధంగా లేదు. ఈ నేపథ్యంలో సాధారణ జనం నగర ట్రాఫిక్‌లో చిక్కుకుని విలవిల్లాడుతున్నారు.

నేడు మోడీ రాక

అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న ప్రధాని మోడీ ఈ నెల 20న సాయంత్రం 6.30 గంటలకు విశాఖలోని ఐఎన్ఎస్ డేగాకు చేరుకోనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాయంత్రం ఆరు గంటలకు ఐఎన్ఎస్ డేగాకు చేరుకుంటారు. తూర్పునౌకాదళం గెస్ట్‌హౌస్‌లో ప్రధాని బస చేస్తారు. 21న ఉదయం 6.25 గంటలకు ప్రధానిని చంద్రబాబు రిసీవ్ చేసుకుంటారు. ఏడు గంటల నుంచి 8.30 గంటల వరకూ బీచ్‌రోడ్డులో జరిగే యోగా డే వేడుకల్లో అంతా పాల్గొంటారు.

తీరంలో యోగా వాక్‌థాన్

విశాఖపట్నం ఎయు కన్వెన్షన్ హాలు నుంచి విశ్వప్రియ ఫంక్షన్ హాలు వరకు యోగా వాక్‌థాన్ నిర్వహించారు. ఇందులో మంత్రులు డోలా వీరాంజనేయ స్వామి, సత్యకుమార్ యాదవ్, సవిత పాల్గొన్నారు. విశాఖ వేదికగా ఈ నెల 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రజలంతా స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని, సాగరతీరంలో సరికొత్త రికార్డు సృష్టించేందుకు సహకరించాలని మంత్రులు కోరారు. స్పెషల్ సిఎస్ ఎమ్‌టి.కృష్ణబాబు మాట్లాడుతూ.. మూడు దశల్లో యోగాపై పోటీలు నిర్వహించామని, 25 లక్షల మందికి సర్టిఫికెట్లు జారీ చేశామని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన పోటీల్లో 126 మంది విజేతలుగా నిలిచారని, వారంతా ప్రధాని, ముఖ్యమంత్రితో పాటు ప్రధాన వేదికలో యోగాసనాలు వేస్తారని పేర్కొన్నారు.

మహిళలపై అఘాయిత్యాలను నివారించాలి

- జాతీయ మహిళా కమిషన్‌కు ఐద్వా ఫిర్యాదు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఇటీవల కాలంలో మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోయాయని, వాటిని నివారించేందుకు చర్యలు తీసుకోవాలని జాతీయ మహిళా కమిషన్ సభ్యులు డాక్టర్ అర్చనా మజుందార్‌కు ఐద్వా జిల్లా కార్యదర్శి ధార్ల పి సాయిలక్ష్మి ఫిర్యాదు చేశారు. జిల్లాలో ఐదేళ్ల మహిళలపై జరిగిన అఘాయిత్యాలను, పోలీసులు స్పందించిన తీరును వివరిస్తూ ఆమె వినతిపత్రంలో పేర్కొన్నారు. భూ వివ్రయాల్లో మధ్యవర్తిగా వ్యవహరించిన హేమలతను తీరుచానూరు పోలీసులు తీసుకెళ్లి సిఐ సమక్షంలో ఎస్ఐ, కానిస్టేబుళ్లు చితకబాదిన ఘటనను వివరించారు. తిరుపతి రూరల్ మండలం బిటిఆర్ అంబేద్కర్ కాలనీకి సంబంధించిన ఆటో కార్మికుల భాగ్యశ్రీ మధ్యస్థం పేరుతో తీసుకెళ్లి దళితుడి బంధువులు ఆమెపై దాడిచేశారని, ఈ ఘటనలో ప్రధాన నిందితుల పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చకుండా వదిలేశారని పేర్కొన్నారు. బాధితులకు ఆర్థిక సాయం చేయాలన్నారు. రెండు వారాల్లో విచారించి తమకు నివేదిక పంపించాలని సంబంధిత అధికారులకు జాతీయ మహిళా కమిషన్ సభ్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో బాధిత మహిళలు హేమలత, భాగ్యశ్రీ, వీణ పాల్గొన్నారు.

మైక్రోసాఫ్ట్‌లో మళ్లీ ఉద్వాసనలు..!

శాన్‌ఫ్రాన్సిస్కో : ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ మరోమారు ఉద్యోగులపై వేటు వేయడానికి సిద్ధం అవుతోంది. ఇప్పటికే వేలాది మందికి ఉద్వాసన పలికిన మైక్రోసాఫ్ట్ తాజా పునర్వ్యవస్థీకరణలో భాగంగా మరోమారు వేలాది మందిని ఇంటికి పంపించే పనిలో ఉన్నట్లు బ్లూమ్‌బర్గ్ ఓ రిపోర్ట్‌లో తెలిపింది. తాజా రౌండ్ ఉద్వాసనలు సేల్స్ విభాగంలో ఉండొచ్చని వెల్లడించింది. ఈ ఏడాది మే నెల మధ్యలో మూడు శాతం లేదా దాదాపు 6వేల మందిని తొలగించింది. 2023లో 10 వేలమందికి ఉద్వాసన పలికిన అనంతరం ఇదే రెండో అతిపెద్ద తొలగింపు కావడం గమనార్హం. మేనేజ్‌మెంట్ స్థాయిలను తగ్గించడం, సంస్థ కార్యకలాపాలను క్రమబద్ధీకరించడమే ముఖ్య లక్ష్యమని సంస్థ ప్రతినిధి పేర్కొన్నారు. ఇక ఈ ఏడాది జనవరిలో కూడా పనితీరు ఆధారంగా కొంతమందిని ఈ సంస్థ తొలగించిన విషయం తెలిసిందే. ఈనెల ఆరంభంలో కూడా పలువురిపై సంస్థ వేటు వేసింది. సంస్థను ఉత్తమంగా ఉంచేందుకు అవసరమైన సంస్థాగత మార్పులను అమలు చేస్తున్నామని మైక్రోసాఫ్ట్ పలుసార్లు పేర్కొంది.

మారేడుమిల్లి ఎన్‌కౌంటర్ బూటకం

- తెలంగాణ పౌర హక్కుల సంఘం నేత హరగోపాల్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌లోని మారేడుమిల్లిలో జరిగిన ఎన్‌కౌంటర్ ఒక బూటకమని, దీనిపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని తెలంగాణ పౌర హక్కుల సంఘం నేత, ప్రొఫెసర్ జి.హరగోపాల్ డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌పై న్యాయ విచారణ జరిపించాలని, అందుకోసం పౌర సమాజాన్ని ఐక్యం చేస్తామని చెప్పారు. హైదరగూడలోని ఎన్ఎస్ఎస్‌లో గురువారం మీడియా సమావేశంలో సంఘం అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. కేంద్రం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు మావోయిస్టులను చంపేసి, ఎన్‌కౌంటర్ అంటూ కట్టు కథలు అల్లుతున్నాయని ఆరోపించారు. మారేడుమిల్లి ఎన్‌కౌంటర్ భౌతిక పరిస్థితులను బట్టి చూస్తే సజీవంగా దొరికిన వారిని కాల్చి చంపినట్టుగా అర్థమవుతోందన్నారు. ఎన్‌కౌంటర్‌లో నంబాల కేశవరావు చనిపోతే ఆయన మృతదేహాన్ని ఆంధ్రప్రదేశ్‌లోకి రానివ్వకుండా అడ్డుకున్నారని విమర్శించారు. శవాలపైనా కక్ష తీర్చుకోవడం బహుశా ప్రపంచ చరిత్రలో ఒక సిఎం ఒడిగట్టిన ఘటనగా మిగిలిపోతుందన్నారు. దండకారణ్యంలో ఇప్పటికి 550 మందిని చంపేశారని, అందులో మూడో వంతు ఆదివాసీలు ఉన్నారని తెలిపారు.

దళిత సర్పంచిని అవమానించిన ఎమ్మెల్యేపై కేసు నమోదు చేయాలి

- కెవిపిఎస్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కర్నూలు జిల్లా, ఆదోని మండలం, ధాణాపురం గ్రామ సర్పంచిని అవమానించిన స్థానిక ఎమ్మెల్యే పార్థసారథి, టిడిపి నాయకులు జి కృష్ణమ్మపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ధాణాపురం గ్రామంలో ఈ నెల 16వ తేదీన సాయంత్రం ఏడాది పాలనకు సంబరాల సందర్భంగా నిర్వహించిన సభలో దళితుడైన సర్పంచి చంద్రశేఖర్‌ను అవమానించడం బాధాకరమని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఒ.నల్లప్ప, ఆండ్ర మాల్యాద్రి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సభా వేదికపై సర్పంచి కుల ప్రస్తావన చేస్తూ ఎస్‌సి కాబట్టి వేదికపైకి రాడు అంటూ టిడిపి నాయకులు జి.కృష్ణమ్మ చెప్పడం, ఈ సంఘటపై ఎటువంటి అభ్యంతరం చెప్పకుండా ఎమ్మెల్యే మిన్నకుండటం కుల వివక్షను ప్రోత్సహించడమేనని తెలిపారు. సర్పంచి చంద్రశేఖర్ వేదిక దగ్గరికి వచ్చినా పైకి పిలవకుండా కిందే నిలబెట్టి మాట్లాడటం అంటరానితనాన్ని, కుల వివక్షను పాటించడమే అవుతుందన్నారు. రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన గ్రామ సర్పంచికి విలువ ఇవ్వకపోవడం సిగ్గు చేటని పేర్కొన్నారు. ఇటువంటి కులదురహంకారానికి పాల్పడిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

పోలవరంలో డీవాటరింగ్ ప్రారంభం

- త్వరలో గ్యాప్ 1 నిర్మాణ పనులు
- కొనసాగుతున్న మట్టి తవ్వకం పనులు

ప్రజాశక్తి - పోలవరం

పోలవరం ప్రాజెక్టులో కీలకమైన ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యామ్ (ఇసిఆర్ఎఫ్) నిర్మాణ పనులు చేపట్టేందుకు అనువుగా ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌ల మధ్య నిల్వ ఉన్న నీటిని తోడివేసే పనిని గురువారం ప్రారంభించారు. పోలవరం ప్రాజెక్ట్ ఇఇ డి శ్రీనివాస్, మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎంఇఐఎల్) జనరల్ మేనేజర్ గంగాధర్ డీవాటరింగ్ జరిగే ప్రాంతంలో తొలుత పూజలు నిర్వహించారు. అనంతరం నీటి తోడకాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 15 మోటార్లను ప్రారంభించారు. పోలవరం ప్రాజెక్ట్ గ్యాప్ 1 నిర్మించాలంటే నిర్మాణ ప్రాంతంలో నీటి లెవెల్ తక్కువగా ఉండాలి. ప్రస్తుతం అక్కడ 16 మీటర్ల కంటే ఎక్కువ ఉంది.అది 15 మీటర్ల కంటే తక్కువకు చేరే వరకు నీటి తోడకాన్ని సాగిస్తారు. ఇసిఆర్ఎఫ్‌లో భాగంగా గ్యాప్ 1 నిర్మాణాన్ని వెంటనే చేపడతారు. నిర్మాణ పనులు ప్రారంభించేందుకు అనువుగా ప్రస్తుతం మట్టి తవ్వకం పనులు గ్యాప్1 నిర్మాణ ప్రాంతంలో జరుగుతున్నాయి. నీటి తోడకం పెంచేందుకు మోటర్లను క్రమక్రమంగా పెంచుకుంటూ పోతామని జలవనరుల శాఖ అధికారులు తెలిపారు.

ఉమామహేశ్వరికి మాతృవియోగం

ప్రజాశక్తి-విజయవాడ

ప్రజాశక్తి సబ్ ఎడిటర్ ఉమామహేశ్వరి ఇంట విషాదం నెలకొంది. ఆమె తల్లి సాన.లక్ష్మి(66) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యం బాధపడుతున్న ఆమె పరిస్థితి విషమించడంతో గురువారం మృతి చెందారు. ఆమెకు భర్త, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. అందులో ఒకరు ప్రజాశక్తిలో సబ్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. లక్ష్మి మృతికి ఎడిటర్ బి.తులసీదాస్, సిజిఎం అచ్యుతరావు సంతాపం తెలిపారు.

బల ప్రదర్శనలు కాదు..

ప్రజా సమస్యలపై పోరాటం చేయండి

- పిసిసి అధ్యక్షులు షర్మిలారెడ్డి

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న పిసిసి అధ్యక్షులు షర్మిల

ప్రజాశక్తి-విజయనగరం కంటోన్మెంట్

బెట్టింగ్‌కు పాల్పడి ఆత్మహత్య చేసుకున్న వారి కుటుంబాలకు వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి పరామర్శలు చేయడం ఏమిటని పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. బలప్రదర్శనలు మానుకొని ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని హితవుపలికారు. విజయనగరంలో ఆమె గురువారం విలేకర్లతో మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై పోరాటాలు చేసే కాంగ్రెస్ పార్టీకేనా ఆంక్షలు? జగన్‌మోహన్‌రెడ్డికి వర్తించవా? అని ప్రశ్నించారు. తాము రాజధాని మీద పోరాటం చేయాలనుకుంటే హౌస్ అరెస్టులు చేస్తారని, స్టీల్ ప్లాంట్ కోసం చేసే దీక్షలు భగ్నం చేస్తారని తెలిపారు. ఆంక్షలు అన్ని కాంగ్రెస్ పార్టీకేనా? అని నిలదీశారు. బిజెపికి ఎదురుగా నిలబడి పోరాటం చేస్తున్నందుకు కాంగ్రెస్‌ను అడ్డుకుంటున్నారా? అని ప్రశ్నించారు. వైసిపి పరామర్శల పేరిట చేసే యాత్రలకు ఆంక్షలు ఉండవా ? అని నిలదీశారు. పల్నాడులో బుధవారం జగన్ చేసిన బలప్రదర్శనలో ఇద్దరు చనిపోయారని, ఈ ఘటనకు బాధ్యులు ఎవ్వరని ప్రశ్నించారు. వంద మందికి అనుమతి ఇచ్చినప్పుడు వేలాది మంది ఎలా వచ్చారని, పోలీసు శాఖ చూస్తూ ఎందుకు ఉందని ప్రశ్నించారు. జగన్ రాకముందే ఎందుకు వచ్చే జనాలను ఆపలేదని, బిజెపితో జగన్ పొత్తు కాబట్టే ప్రభుత్వం ప్రేక్షకపాత్ర పోషిస్తోందని విమర్శించారు. ప్రజా నాయకుడిగా ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని హితవుపలికారు. 'సూపర్ సిక్స్ ఏమైందని అడగాలి, పోలవరంపై ప్రజా ఉద్యమాలు చేయాలి, ప్రత్యేక హోదా ఏమైందని అడగాలి" అంతేగానీ బలప్రదర్శనలు చేసి ప్రజల ప్రాణాలుతీసే హక్కు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. ఈ ఘటనపై చర్యలు తీసుకోవాలని, బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. డిసిసి అధ్యక్షులు మరిపి విద్యాసాగర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్.కోట, చీపురుపల్లి, నెల్లిమర్ల నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్లలో మూడో రోజూ యుద్ధ భయాలు

ముంబయి : ఇరాన్-ఇజ్రాయిల్ మధ్య యుద్ధం తీవ్రరూపం దాల్చడంతో వరుసగా మూడో రోజూ దలాల్ స్ట్రీట్‌లో అమ్మకాల ఒత్తిడి కొనసాగింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు, చమురు ధరల్లో పెరుగుదల, యుద్ధం ప్రతికూల ప్రభావాల భయాలు ఇన్వెస్టర్లలో ఆందోళనలను పెంచాయి. మరోవైపు ట్రంప్ విధించిన హెచ్చు టారిఫ్‌లకు సంబంధించిన 90 రోజుల విరామం గడువు సమీపిస్తుండడంతో మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. ఈ నేపథ్యంలోనే గురువారం బిఎస్ఇ సెన్సెక్స్ 82 పాయింట్ల నష్టంతో 81,362కు తగ్గింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 19 పాయింట్లు కోల్పోయి 24,793 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంక్, నెస్లే ఇండియా షేర్లు నష్టాల్లో ముగిశాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన్, ఎల్అండ్‌టి, భారతీ ఎయిర్‌టెల్, మారుతీ సుజుకీ షేర్లు అధికంగా లాభపడిన వాటిలో ఉన్నాయి.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — సిరిస్ బ్రాంచి-(11091)
సిరిస్ కాంప్లెక్స్ ఎదురుగా, పాత చెక్‌పోస్ట్ దగ్గర, ఎం.జి రోడ్డు, విజయవాడ-520007.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: ఋణగ్రహీతలు: 1) మెస్సర్స్ సాయి జవహర్ పౌల్ట్రీ & వెటర్నరీ ఫార్మా, ప్రొప్రయిటర్: శ్రీ తుమ్మలపూడి లక్ష్మీ నరసింహారావు, ఫ్లాట్ నెం.202, మై ఫెయిర్ బ్లాక్, క్యాపిటల్ ఎంపైర్ అపార్ట్‌మెంట్స్, నవత రోడ్డు, కానూరు, విజయవాడ, కృష్ణాజిల్లా-520007. **2) మెస్సర్స్ సాయి జవహర్ పౌల్ట్రీ & వెటర్నరీ ఫార్మా,** ప్రొప్రయిటర్: శ్రీ తుమ్మలపూడి లక్ష్మీ నరసింహారావు, భార్గవి ఫ్యామిలీ హాస్పిటల్ ఎదురుగా, ఎండోమెంట్స్ కాలనీ, కామయ్యతోపు, విజయవాడ-520002.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సిరిస్ బ్రాంచి (11091) వారికి మీకు చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 13-06-2024** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 20-01-2025** న అధీకృత అధికారి స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సిరిస్ బ్రాంచి (11091)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఈ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది.

విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయబడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఈ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఈ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.13-06-2024** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు ఇక్కడ వివరించబడ్డాయి:
కృష్ణాజిల్లా, జగ్గయ్యపేట టౌన్ & మండలం, ఆర్.ఎస్.నెం.112/1ఏ లో ఎకరా 2.11 సెంట్లలలో ఎకరా 0.10 సెంట్లు లేదా 484.00 చ.గ.లు మరియు ఆర్.ఎస్.నెం.112/1డి లో ఎకరా 0.22 సెంట్లు మొత్తం ఎకరా 2.33 సెంట్ల విస్తీర్ణంలో ఖాళీ స్థలం. **హద్దులు: తూర్పు:** సి.హెచ్ వి.ఆర్.కె శేష కుమార్ గారి స్థలం-60 అడుగులు, **దక్షిణం:** డి.నెం.6-997/3 కి చెందిన ఇల్లు-72.6 అడుగులు, **పడమర:** ఇతరుల స్థలం-60 అడుగులు, **ఉత్తరం:** రోడ్డు-72.6 అడుగులు.

తేది: 04-06-2025
ప్రదేశము: విజయవాడ
అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఎన్‌కోర్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ (earc)
కార్పొరేట్ ఆఫీస్: 5వ అంతస్తు, ప్లాట్ నెం.137, సెక్టార్ 44, గురుగ్రామ్ 122002, హర్యానా, ఇండియా.
Phone : +91.124.4527200 | Fax : +91.124.4527231 | Email : contact@encorearc.com
రిజిస్టర్డ్ ఆఫీస్: కాడీ కమర్షియల్ టవర్, రెగస్ బిజినెస్ సెంటర్, 5వ అంతస్తు, ఏరోసిటీ (డయల్), న్యూఢిల్లీ, ఇండియా-110037.| **CIN No : U74140DL2013PTC259641**

స్పీడ్ పోస్ట్/కొరియర్ ద్వారా

తేదీ: 12-06-2025

1) మురికిపూడి సుభాషిణి, డి నెం.42-60-30, బ్లాక్ నెం.59, గంగానమ్మ గుడి దగ్గర, కృష్ణ, ఆంధ్రప్రదేశ్, పిన్:520015.
2) మురికిపూడి వెంకట నాగ సాయి కళ్యాణ్, డి.నెం.42-60-30, బ్లాక్ నెం.59, గంగానమ్మ గుడి దగ్గర, కృష్ణ, ఆంధ్రప్రదేశ్, పిన్: 520015.
(పైన 1 మరియు 2 కింద పేర్కొన్న ప్రతి పార్టీని వ్యక్తిగతంగా "నోటీసు" అని మరియు సమిష్టిగా "నోటీసులు" అని సూచించవచ్చు)

విషయం: సెక్యూరిటైజేషన్ మరియు ఫైనాన్షియల్ అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై "చట్టం"గా సూచిస్తారు)లోని సెక్షన్ 13(2) క్రింద ప్రకటన
డియర్ సర్(లు)/మేడమ్,

మీ అభ్యర్థన మేరకు, మనప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ లేదా (MAHF) దీని **విజయవాడ బ్రాంచ్** ద్వారా ఆర్థిక సహాయం ("ఫైనాన్షియల్ అసెట్స్") ద్వారా వివిధ క్రెడిట్ సౌకర్యాల ద్వారా నోటీసులు నెం.1 **మురికిపూడి సుభాషిణి** కు మంజూరు చేయబడింది, అందుకు 'బ్యాంకు పేరున సెక్యూరిటీ ఇంట్రెస్ట్‌ను సృష్టించబడిన వివిధ ఆస్తులు హామీవున్నది. మీరు నోటీసులు జారీ చేసిన క్రెడిట్ సౌకర్యాల సంబంధిత వివరాలు మరియు సెక్యూరిటీ అగ్రిమెంట్లు)/ డాక్యుమెంట్స్) వరుసగా షెడ్యూల్ 'ఏ' మరియు 'బి' పేర్కొనబడ్డాయి. సంబంధిత ఒప్పందం(లు)/ పత్రం(ల) పరంగా పేర్కొన్న ఆర్థిక సహాయాన్ని తిరిగి చెల్లించే బాధ్యతతో మీరు అన్ని రాష్ట్రాలలో పేర్కొన్న ఆర్థిక సహాయాన్ని పొందినారు.
మీరు నోటీసు నెం.1, సహ-రుణగ్రహీతలు మరియు తనఖాదారులు షెడ్యూల్ 'బి' కింద వివరించిన స్థిరాస్తులకు సంబంధించి టైటిల్ డీడ్‌లను డిపాజిట్ చేయడం ద్వారా సెక్యూరిటీ ఇంట్రెస్ట్‌నుకూడా సృష్టించారు, దానిపై బ్యాంకుకు పేరున సెక్యూరిటీ ఇంట్రెస్ట్‌ను సృష్టించారు.
మీరు కాలానుగుణంగా వివిధ రుణ మరియు భద్రతా పత్రాలను అమలుచేయడం ద్వారా పైన పేర్కొన్న క్రెడిట్ సౌకర్యాలకు సంబంధించి బాధ్యత యొక్క మనుగడను కూడా అంగీకరించారు. పైన పేర్కొన్న ఆర్థిక సహాయం/క్రెడిట్ సౌకర్యం యొక్క ఆపరేషన్ మరియు నిర్వహణ సక్రమంగా లేదు మరియు మీరు అసు రుణం మరియు దానిపై వడ్డీని తిరిగి చెల్లించడంలో చేసిన డిఫాల్ట్ ఫలితంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీ చేసిన ఆస్తి వర్గీకరణకు సంబంధించిన ఆదేశాలు/మార్గదర్శకాల ప్రకారం 10-03-2024న మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ద్వారా రుణాన్ని నిరర్థక ఆస్తులుగా వర్గీకరించారు.
పదే పదే అభ్యర్థనలు చేసినప్పటికీ, మీరు సదరు బకాయిలు/బాకీపడిన బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు మరియు నిర్లక్ష్యం చేశారుజ దయచేసి గమనించండి, 14-12-2023 నాటి అసైన్‌మెంట్ ఒప్పందం ద్వారా బ్యాంక్ నుండి ఆర్థిక ఆస్తులను ఎన్‌కోర్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ ('ఇఏఆర్‌సి') పొందింది, దీని ప్రకారం పేర్కొన్న ఆర్థిక ఆస్తులు మరియు అంతర్లీన సెక్యూరిటీలలోని అన్ని హక్కులు, శీర్షికలు మరియు ఆసక్తులను చట్టంలోని సెక్షన్ 5లోని నిబంధనల ప్రకారం మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ దానికి బదిలీ చేసింది. దానికి కొనసాగింపుగా, ఇఏఆర్‌సికి ఇందుమూలంగా చట్టంలోని చట్టంలోని సెక్షన్ 13(2)ని మీకు తెలియజేస్తుంది, ఈ నోటీసును జారీ చేయడం ద్వారా మీ బాధ్యతలు ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు ఇఏఆర్‌సికి పూర్తిగా తెలియజేయబడ్డాయి.
ఇఏఆర్‌సికి మీరు చెల్లించాల్సిన మరియు బకాయిపడిన మీ బకాయిలు (సరాసరి) **10-06-2025** నాటికి **రూ.10,02,274.09 (రూపాయలు పదిలక్షల రెండువేల రెండువందల డెబ్బై నాలుగు మరియు తొమ్మిది పైసలు మాత్రమే)** మీరు తదుపరి వడ్డీని కూడా చెల్లించవచ్చు 11-06-2025 నుండి ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చు మరియు ఛార్జీలతో పాటు పైన పేర్కొన్న మొత్తంపై ఒప్పంద రేటు, మీరు ఇఏఆర్‌సికి తిరిగి చెల్లించడంలో విఫలమైతే, ఈ నోటీసు వచ్చిన 60 రోజులలోపు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసులో పేర్కొన్న మొత్తం **10-06-2025** నాటికి **రూ.10,02,274.09 (రూపాయలు పదిలక్షల రెండువేల రెండువందల డెబ్బై నాలుగు మరియు తొమ్మిది పైసలు మాత్రమే)** తదుపరి వడ్డీ మరియు ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు మరియు ఛార్జీలతో పైన పేర్కొన్న మొత్తంపై ఒప్పంద రేటును చెల్లించాల్సిందిగా సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ 4 మరియు పేర్కొన్న చట్టంలోని ఇతర వర్తించే నిబంధనల క్రింద వివరించబడింది. సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ బి-సెక్షన్ 13 ప్రకారం, దీని యొక్క షెడ్యూల్ "బి'లో వివరించిన సెక్యూర్డు అసెట్స్‌ను విక్రయం, లీజు లేదా ఇతర మార్గాల ద్వారా బదిలీ చేయడానికి మీరు చట్టబద్ధంగా అనుమతించబడరని కూడా మీరు గమనించగలరు లేకుండా నోటీసు
ఇఏఆర్‌సి యొక్క వ్రాతపూర్వక సమ్మతిని లేకుండా అంతర్లీన సెక్యూరిటీ అసెట్స్ రీడీమ్ చేయడానికి నోటీసులు మీకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ 8 యొక్క నిబంధనపై కూడా మీ దృష్టిని ఆహ్వానించారు.
మీరందరూ ఈ నోటీసు కింద ఉన్న డిమాండ్‌కు అనుగుణంగా ఉండాలని మరియు SARFAESI కింద తదుపరి చర్యలను నివారించాలని సూచించారు. కాబట్టి మీరందరూ ఈ నోటీసు కింద ఉన్న డిమాండ్‌కు కట్టుబడి ఉండాలని మరియు SARFAESI చట్టం కింద తదుపరి చర్యలను నివారించాలని సలహా ఇస్తున్నాము, దీని ఖర్చులు మరియు పరిణామాలకు సంబంధించి మీ పూర్తి బాధ్యత మీపై ఉంటుంది, దీనిని మీరు దయచేసి గమనించవచ్చు.
సర్ఫేసి చట్టం, 2002 యొక్క 13(2)క్రింద జారీచేసిన ఇటీవలి 28.11.2024 తేది నాటికి డిమాండ్ నోటీసుల మరియు దానియొక్క తదుపరి చర్యలు(లు) యొక్క జారీపై ఉపసంహరించబడ్డాయి ప్రస్తుత నోటీసు. దయచేసి ఈ నోటీసు చట్టంలోనిసెక్షన్ 13(2) ప్రకారం మీకు జారీ చేయబడిందని మరియు రుణగ్రహీత నుండి దాని బకాయిలకు సంబంధించి ఎన్‌కోర్ ఇఏఆర్‌సి కి అందుబాటులో ఉన్న అన్ని ఇతర హక్కులు మరియు నివారణలకు ఎటువంటి పక్షపాతం లేకుండా జారీ చేయబడిందని గమనించండి.

మీ విశ్వాసపాత్రులు
కె. లోకేష్ కుమార్
అధీకృత అధికారి
ఎన్‌కోర్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
ఇఏఆర్‌సి-బ్యాంక్-029-ట్రస్టు యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తోంది

షెడ్యూల్ 'ఏ'
10-06-2025 నాటికి బకాయిల నివేదిక- మైక్రో హోమ్ లోన్- 11-06-2025 నాటికి బకాయిలు

రుణ ఖాతా నెంబరు	మంజూరు చేసిన మొత్తం (రూ.లో)	అసలు బాకీపడినవి (రూ.లో)	వడ్డీ @18% (రూ.లో)	పెనాల్ వడ్డీ @ 2% (రూ.లలో)	ఇతర ఛార్జీలు (రూ.లలో)	మొత్తం బాకీపడిన బకాయిలు (రూ.లలో)
PU90PULONS000005000004	9,19,198	7,17,384	1,41,078	1,01,760.25	42,051.83	10,02,274.09

సరాసరి బాకీపడిన మొత్తం 10-06-2025 నాటికి రూ.10,02,274.09 (రూపాయలు పదిలక్షల రెండువేల రెండువందల డెబ్బై నాలుగు మరియు తొమ్మిది పైసలు మాత్రమే) ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు మరియు ఛార్జీలతో కలిపి చెల్లింపు తేదీ వరకు 11-06-2025 చెల్లింపు తేదీ నుండి డాక్యుమెంట్ చేయబడిన రేటుతో తదుపరి వడ్డీతో.
షెడ్యూల్ 'బి': సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు: స్థిరాస్తుల వివరణ: షెడ్యూల్ ఏ: అజిత్ సింగ్ నగర్ ప్రాంతం మరియు ముత్యాలంపాడు గ్రామ పంచాయతీలో మరియు కృష్ణా జిల్లా విజయవాడ ఎస్ఆర్ఓ పరిధిలో సాయి హైమావతి టవర్స్ పేరుతోగల ఫ్లాట్లు ఆర్.ఎస్.నెం:17 భాగం, బ్లాక్ నెం: 124, ఫ్లాట్ నెం: 3116 మరియు 3117, అసెస్‌మెంట్ నెం:30215డి, మున్సిపల్ వార్డ్ నెం:21సిఏ, డోర్ నెం: 43-124-8లోని 266.66 చ.గ.లు లేదా 222.95 చ.మీ.ల విస్తీర్ణంలోని 19.0చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగంలో పెంచిన గ్రూప్ హౌస్ ఫ్లాట్లు. ఆస్తి సరిహద్దులు. తూర్పు: ఫ్లాట్ నెం: 3118 ఆస్తి, దక్షిణం: ఫ్లాట్ నెం: 3134 మరియు 3135 ఆస్తి, పడమర: ఫ్లాట్ నెం: 3115 ఆస్తి, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు. షెడ్యూల్ బి: సాయి హైమావతి టవర్ నిర్మాణం పేరుతో గ్రూప్ హౌస్ ఫ్లాట్లు ఏ-షెడ్యూల్ ఆస్తిలో నిర్మించబడ్డాయి, రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.2బి. ఆస్తి సరిహద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.2-ఎ, దక్షిణం: బాల్కనీ, పమదర: ఉమ్మడి కారిడార్, ఉత్తరం: ఉమ్మడి కారిడార్.

పిరమల్ ఫైనాన్స్ లిమిటెడ్ (Piramal Finance)
సిఐఎన్ : L65910MH1984PLC032639
నమోదిత కార్యాలయం: యూనిట్ నం.601, 6వ అంతస్తు, పిరమల్ అమితి భవనం, పిరమల్ అగస్త్య కార్పొరేట్ పార్క్, కమని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురు, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్), ముంబై-400070-టి+91 22 3802 4000
శాఖా కార్యాలయం: డో.నం.7-1-615, 616 మరియు 617/ఏ, ఇంపీరియల్ టవర్స్, 4వ అంతస్తు, అమీర్‌పేట మెయిన్ రోడ్డు, హైదరాబాద్-500016. తెలంగాణ
సంప్రదించాల్సిన వ్యక్తి : 1. రమణారావు-9849271633, 2. రోహన్ సావంత్-9833143013.

ఇ-వేలం విక్రయ నోటీసు- తదుపరి విక్రయం

పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి క్రింద పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ను సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2022 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద రుణగ్రహీత/ల నుండి బకాయిల రికవరీ కొరకు స్వాధీనం చేసుకోవడం జరిగినది. 'ఎక్కడ ఉందో అక్కడే", "ఆధారం ఏమిటి" మరియు "ఏది ఉందో అదే" ప్రాతిపదికన స్థిరాస్తి కొనుగోలు ఏదైతే భౌతిక స్వాధీనంచేసుకొన్న దిగువసంతకందారు ద్వారా ఆఫర్లు ఆహ్వానించబడుచున్నవి. వివరాలు దిగువ విధంగా ఉన్నవి:

లోన్ కోడ్/శాఖ/ రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	ఆస్తి చిరునామా- ఫైనల్	రిజర్వు ధర	ధరావత్తు డిపాజిట్ మొత్తం (ఇఎమ్‌డి) 10 శాతం ఆర్‌పి)	బకాయి మొత్తం (16.06.2025)
లోన్ కోడ్ నం.: **02400005604** విజయవాడ (శాఖ), **ఏసురత్నం జుజ్జువరపు** (రుణగ్రహీత) **నూర్జాహాన్ జుజ్జువరపు** (సహ రుణగ్రహీత 1)	తేది : 12.05.2021, **రూ.12,86,108/-** (పన్నెండు లక్షల ఎనభై ఆరు వేల ఒక వందా ఎనిమిది రూపాయలు మాత్రమే)	ఆంధ్రప్రదేశ్-521301, కృష్ణ, పామర్రు మండలం, కొమరవోలు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, కొమరవోలు రోడ్డు, డ్రీమ్ సిటీ, ఫేజ్-2, వాటర్ ట్యాంక్ వద్ద, రోడ్డు నం.2, ఫ్లాట్ నం.80 ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ పరిధి. సరిహద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నం.80, దక్షిణం : ఫ్లాట్ నం.81, తూర్పు : ఇతరుల స్థలం, పడమర : 40 అ.లు. వెడల్పు రోడ్డు.	రూ. **11,90,000/-** (పదకొండు లక్షల తొంభై వేల రూపాయలు మాత్రమే)	రూ. **1,19,000/-** (ఒక లక్షా పంతొమ్మిది వేల రూపాయలు మాత్రమే)	రూ. **13,91,722/-** (పదమూడు లక్షల తొంభై ఒక్క వేల ఏడు వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే)
లోన్ కోడ్ నం.: **02400006984** విజయవాడ (శాఖ), **మోహన్ చింతాడ** (రుణగ్రహీత) **అంజన చింతాడ** (సహ రుణగ్రహీత 1)	తేది : 04.11.2022, **రూ.8,51,452/-** (ఎనిమిది లక్షల యాభై ఒక్క వేల నాలుగు వందల యాభై రెండు రూపాయలు మాత్రమే)	ఆంధ్రప్రదేశ్-521181, నరసింహ కృష్ణ (పాత), ఎమ్ఐసి కాలేజి వద్ద కంచికచెర్ల, నరసింహారావు పాలెం, క్యాపిటల్ సిటీ, ఎల్.పి.నం.1168/5364/ఎల్‌పి/ఉర్లపాడు/నర్సింహపాలెం/2018, ఫ్లాట్ నం.14 ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ సరిహద్దులు : ఉత్తరం : 40' వెడల్పు రోడ్డు, దక్షిణం : ఫ్లాట్ నం.13, తూర్పు : 40' వెడల్పు రోడ్డు, పడమర : ఫ్లాట్ నం.5	రూ. **8,30,000/-** (ఎనిమిది లక్షల ముప్పై వేల రూపాయలు మాత్రమే)	రూ. **83,000/-** (ఎనభై మూడు వేల రూపాయలు మాత్రమే)	రూ. **12,00,170/-** (పన్నెండు లక్షల ఒక వందా డెభై రూపాయలు మాత్రమే)
లోన్ కోడ్ నం.: **02400007042** విజయవాడ (శాఖ), **పూసల వెంకట శేషమ్మ** (రుణగ్రహీత)	తేది : 22.02.2022 **రూ.13,62,776/-** (పదమూడు లక్షల అరవై రెండు వేల ఏడు వందల డెభై ఆరు రూపాయలు మాత్రమే)	ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఉన్న పరిధి : ఫ్లాట్ నం.ఎఫ్ ఎఫ్-1, ఒకటవ అంతస్తు శ్రీ సాయి నిలయం, సెంట్ ఆనీస్ స్కూల్ వద్ద, ప్రసాదంపాడు గ్రామం, విజయవాడ రూరల్, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521108.	రూ. **13,10,000/-** (పదమూడు లక్షల పది వేల రూపాయలు మాత్రమే)	రూ. **1,31,000/-** (ఒక లక్షా ముప్పై ఒక్క వేల రూపాయలు మాత్రమే)	రూ. **20,36,107/-** (ఇరవై లక్షల ముప్పై ఆరు వేల ఒక వందా ఏడు రూపాయలు మాత్రమే)
లోన్ కోడ్ నం.: **10600001266** గుంటూరు (శాఖ), **పెద్ద సుబ్బారాయుడు మేకల** (రుణగ్రహీత) **లక్ష్మి మేకల** (సహ రుణగ్రహీత 1)	తేది : 21.06.2022, **రూ.21,40,841/-** (ఇరవై ఒక్క లక్షల నలభై వేల ఎనిమిది వందల నలభై ఒక్క రూపాయలు మాత్రమే)	ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఉన్న విస్తీర్ణం : ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఉన్న విస్తీర్ణం : సెమీ ఫినిష్డ్ ఫ్లాట్ నం.403, బ్లాక్-ఇ, శేషాద్రి బ్లాక్, 3వ అంతస్తు, డో.నం.579, 578/1ఎ, 568/1ఎ, 567, యుడిఎస్ 44.1/4 చ.గ.లు. తిరుమల గార్డెన్స్, గుంటూరు గ్రామం, ఆంధ్రప్రదేశ్-522509. సరిహద్దులు : ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు : కామన్ కారిడార్, పడమర : ఓపెన్ టుస్కై.	రూ. **13,00,000/-** (పదమూడు లక్షల రూపాయలు మాత్రమే)	రూ. **1,30,000/-** (ఒక లక్షా ముప్పై వేల రూపాయలు మాత్రమే)	రూ. **35,11,681/-** (ముప్పై ఐదు లక్షల పదకొండు వేల ఆరు వందల ఎనభై ఒక్క రూపాయలు మాత్రమే)
లోన్ కోడ్ నం.: **02400005010** విజయవాడ (శాఖ), **సోమేశ్వరరావు పెతకంశెట్టి** (రుణగ్రహీత) **ఉమా మహేశ్వరి పెతకంశెట్టి** (సహ రుణగ్రహీత 1)	తేది : 12.05.2021 **రూ.22,61,789/-** (ఇరవై రెండు లక్షల అరవై ఒక్క వేల ఏడు వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే)	ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఉన్న పరిధి : సూర్య తేజ రెసిడెన్సీ గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నం.జిఎఫ్-1 వికాస్ కాలేజి రోడ్డు, విజయవాడ, నున్న కృష్ణ ఆంధ్రప్రదేశ్-521212. సరిహద్దులు : ఉత్తరం : పార్కింగ్ మరియు రోడ్డు, దక్షిణం : ఓపెన్ టు స్కై మరియు ఫ్లాట్ నం.జిఎఫ్-2, తూర్పు : సాధారణ ఏరియా మరియు సూర్య తేజ రెసిడెన్సీ-2, పడమర : కామన్ కారిడార్ మరియు మెట్లకేస్	రూ. **16,20,000/-** (పదహారు లక్షల ఇరవై వేల రూపాయలు మాత్రమే)	రూ. **1,62,000/-** (ఒక లక్షా అరవై రెండు వేల రూపాయలు మాత్రమే)	రూ. **40,45,821/-** (నలభై లక్షల నలభై ఐదు వేల ఎనిమిది వందల ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే)

ఇ-వేలం తేది : 09.07.2025, ఉ॥11.00గం.ల నుండి మ॥1.00గం.ల వరకు (ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో), బిడ్ దాఖలుచేయుటకు చివరి తేది : 08.07.2025, సా॥ 4.00గం.లకు ముందు.
అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు, దయచేసి అందించిన లింక్ www.piramalfinance.com/e-Auction.html లేదా మా ఇ మెయిల్ piramal.auction@piramal.com ను చూడవచ్చును.

రుణగ్రహీత/హామీదారు/తాకట్టుదారుకు సర్ఫేసీ యాక్ట్ క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకపు ప్రకటన
పై పేర్కొన్న రుణగ్రహీత/హామీదారులకు తెలియజేయడమేమనగా, వేలం తేదీకి ముందు తేదీ వరకు వర్తించు వడ్డీతో పూర్తిగా సెక్షన్ 13(2)లో పేర్కొన్నట్లుగా మొత్తాలను చెల్లించవలెను, విఫలం చెందిన ఏదైతే ఆస్తిని వేలం/అమ్మకం జరుపబడుతుంది మరియు మిగతా బకాయాలను రుణగ్రహీత/హామీదారు నుండి వడ్డీ & ఖర్చులతో రికవర్‌చేయబడుతుంది.
రుణగ్రహీతలు జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలు దయచేసి గమనించ వలసింది ఏమనగా ఇక్కడ షెడ్యూల్ చేయబడిన వేలం ఏ కారణం చేతనైనా విఫలమైతే, సెక్యూర్డ్ క్రెడిటార్ ప్రైవేట్ ఒప్పందం ద్వారా దాని భద్రతను అమలు చేయవచ్చు.

తేది : 20.06.2025, ప్రదేశం : కృష్ణ-గుంటూరు- ఎ.పి.
సం/- (అధీకృత అధికారి), పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కాంగ్రెస్ నాయకత్వంతో విభేదాలు ఉన్నాయి

- శశిథరూర్

తిరువనంతపురం : తనకు కాంగ్రెస్ నాయకత్వంతో విభేదాలు ఉన్నాయని ఆ పార్టీ సీనియర్ నేత, ఎపి శశిథరూర్ తెలిపారు. గురువారం కేరళలోని తిరువనంతపురంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'కాంగ్రెస్ పార్టీ నాయకత్వంతో విభేదాలున్నాయి. వాటిలో కొన్ని ప్రజాక్షేత్రంలో ఉన్నాయి. వాటిని పార్టీలోనే పరిష్కరించుకోవడం మంచిది. నిలంబూర్ ఉప ఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థి తరపున ప్రచారానికి పార్టీ నుండి నాకు ఆహ్వానం అందలేదు. అందుకే పార్టీ అభ్యర్థి తరపున నేను ప్రచారం చేయలేదు. కాంగ్రెస్ పార్టీ, దాని విలువలు, ఆ పార్టీ కార్యకర్తలు నాకు చాలా ప్రియమైనవారు. నేను గత 16 సంవత్సరాలుగా వారితో కలిసి పనిచేస్తున్నాను. వారి నిబద్ధత, అంకితభావం, ఆదర్శవాదం నేను చూశాను' అని అన్నారు. పార్టీ హైకమాండ్‌తో సమస్యలున్నాయా? రాష్ట్ర నాయకత్వంతోనా? అన్న విలేకర్ల ప్రశ్నకు ఆయన సమాధానం దాటవేశారు.

రెండు గంటలకు పైగా గాల్లోనే ఇండిగో విమానం

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా సాంకేతిక సమస్యలతో పలు విమానాలు నిలిచిపోవడం ఆందోళన కలిగిస్తోంది. రెండు రోజుల క్రితం సాంకేతిక సమస్యలతో ఐదు ఎయిరిండియా విమానాలను నిలిపివేసిన సంగతి తెలిసిందే. గురువారం ఉదయం సాంకేతిక సమస్యతో లేహ్‌కు వెళ్తున్న ఇండిగో విమానం రెండు గంటలకు పైగా గాల్లోనే చక్కర్లు కొట్టింది. ఢిల్లీ నుండి లేహ్ వెళ్తున్న ఎ320 విమానం రెండు గంటలకు పైగా గాల్లో ప్రయాణించింది. అనంతరం ఢిల్లీకి తిరిగి వచ్చినట్లు ఇండిగో ఎయిర్ లైన్ ప్రతినిధి ఒకరు తెలిపారు. విమానంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో లేహ్‌లో ల్యాండ్ కావడానికి కార్యాచరణ పరిమితులు విధించడంతో తిరిగి ఢిల్లీకి బయలుదేరినట్లు పేర్కొన్నారు.

విదేశీ విద్యార్థుల వీసా ప్రక్రియను పున:ప్రారంభించిన అమెరికా

వాషింగ్టన్ : విదేశీ విద్యార్థుల వీసా ప్రక్రియను పున:ప్రారంభించినట్లు అమెరికా విదేశాంగ శాఖ ప్రకటించింది. దరఖాస్తుదారులు ప్రభుత్వ సమీక్ష కోసం వారి సోషల్ మీడియా ఖాతాలను అన్‌లాక్ చేయాల్సి వుంటుందని ఆంక్షలు విధించింది. ప్రభుత్వం, సంస్కృతి, సంస్థలకు వ్యతిరేకంగా మెసేజ్‌లు, పోస్టులను నిరోధించేలా అమెరికా, అక్కడి అధికారుల నిఘా ఉంటుందని ఆ విభాగం తెలిపింది. కొత్త మార్గదర్శకాల ప్రకారం.. కాన్సులర్ అధికారులు విద్యార్థులు, సందర్శకుల దరఖాస్తుదారులను సమగ్రంగా, నిశితంగా పరిశీలిస్తారని విదేశీ విభాగం ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ పరిశీలనను సులభతరం చేసేందుకు దరఖాస్తుదారులు తమ సోషల్‌మీడియా ప్రొఫైల్‌ను గోప్యంగా ఉంచే సెట్టింగ్స్‌ను 'పబ్లిక్'గా సర్దుబాటు చేయాలని తెలిపింది.

మనోభావాలకు అంతూ దరి లేకుండా పోతోంది!

- థగ్‌లైఫ్ పిటిషన్లపై సుప్రీం వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : అవిభక్త భారతదేశంలో చలనచిత్రాలు, సాహిత్యం, నాటకాల్లో భావ ప్రకటనా స్వేచ్ఛకు వ్యతిరేకంగా మూక దాడులు, హింస, బెదిరింపులు తలెత్తడానికి 'అంతులేని భావోద్వేగాలు' పెల్లుబుకడం ఒక కారణంగా మారిందని సుప్రీం కోర్టు గురువారం వ్యాఖ్యానించింది. ప్రజలను బెదిరించే ఈ మూకలు, గ్రూపులపై చర్యలు తీసుకోవాల్సిన విధి ప్రభుత్వానికి వుందని జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన వెకేషన్ బెంచ్ పేర్కొంది. సినిమాల్లో భావ ప్రకటనా స్వేచ్ఛలో హింస, భయం దాగి వుండరాదని జస్టిస్ భుయాన్ అన్నారు. "మనోభావాలు గాయపడడం అనే దానికి అంత లేకుండా పోయింది. ఏదైనా చూసినా, విన్నా, ఎవరో ఒకరి మనోభావాలు గాయపడుతునే వుంటాయి. ఇక ఆ వెంటనే హింస, విధ్వంసం, ఈ రోజు ఒక సినిమా అయింది, రేపు ఎవరో ఒకరు ఒక నాటకాన్ని వేయద్దొంటారు, ... మనం ఏ దిశగా పయనిస్తున్నాం?" అని జస్టిస్ భుయాన్ ఆందోళన వ్యక్తం చేశారు. సినిమా ప్రదర్శనపై ఎలాంటి ఆంక్షలు విధించబోమని ప్రభుత్వం హామీ ఇవ్వడంతో కమల్ హాసన్ థగ్‌లైఫ్ ప్రదర్శనపై అనధికార నిషేధానికి వ్యతిరేకంగా వచ్చిన పిటిషన్లను ఇక న్యాయస్థానం మూసివేసింది.

పాలస్తీనాకు సంఘీభావంపై నిర్బంధం

- ముంబయిలో పలువురు సిపిఎం, వామపక్ష నేతల అరెస్టు
- ప్రతిఘటించి నిరసన ప్రదర్శన

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పాలస్తీనా సంఘీభావ నిరసనపై ముంబయి పోలీసులు నిర్బంధానికి దిగారు. గాజాలో ఇజ్రాయిల్ మారణహోమాన్ని ఖండిస్తూ వామపక్ష పార్టీలు ముంబయి ఆజాద్ మైదాన్‌లో గురువారం ప్రదర్శన నిర్వహించారు. ఈ నిరసనను అడ్డుకునేందుకు పోలీసులు తెల్లవారుజాము నుంచే పలువురు నాయకులను అరెస్టు చేయడం ప్రారంభించారు. సిపిఎం భాండుప్ కార్యాలయం వద్ద భారీస్థాయిలో పోలీసులు మోహరించారు. సిపిఎం ముంబయి జిల్లా కమిటీ సభ్యులు హరి ఘూడ్గే, శైలేంద్ర చౌహాన్, స్థానిక కమిటీ కార్యదర్శి, ఆరే కాలనీ పోరాట నాయకుడు తబ్రేజ్ అలీని పోవై పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. సిపిఐ సీనియర్ నాయకులు ప్రకాష్ రెడ్డి, చారుల్ జోషిలను ఇళ్ల నుంచి తీసుకెళ్లారు. పిడబ్ల్యుపి రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి రాజు కోర్డే, ధారావికి చెందిన ఇద్దరు అదానీ వ్యతిరేక కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. సమాజ్‌వాదీ పార్టీ (ఎస్‌పి) రాష్ట్ర కార్యదర్శి మెరాజ్ సిద్ధిఖీ, సిపిఐ(ఎంఎల్)కు చెందిన శ్యామ్ గోహిల్, ఐపిఎస్‌ఎఫ్‌కు చెందిన ఫిరోజ్ మిథిబోర్వాలాను కూడా పోలీసులు నిర్బంధంలో ఉంచారు. ఈ ప్రదర్శనలో భాగస్వామ్యం కావాలనుకున్న పార్టీల కార్యాలయాల నుండి పలువురు కార్యకర్తలను నిర్బంధించారు. పోలీసుల ప్రజాస్వామ్య వ్యతిరేక, నిరంకుశ, రాజ్యాంగ వ్యతిరేక అణచివేత చర్యను సిపిఎం మహారాష్ట్ర రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. ఇజ్రాయిల్ మారణహోమానికి మద్దతు ఇస్తున్న బిజెపి నేతృత్వంలోని పాలక ప్రభుత్వ ఆదేశం మేరకు ఈ అణచివేత జరిగిందని పేర్కొంది.

మహారాష్ట్ర ప్రభుత్వం, పోలీసుల అణచివేత చర్యలన్నింటినీ ప్రతిఘటించి ఆలిండియా పీస్ అండ్ సాలిడారిటీ ఆర్గనైజేషన్ (ఎఐపిఎస్‌ఓ) ఆధ్వర్యంలో ముంబయి ఆజాద్ మైదాన్ శివార్లలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. గాజాలో ఇజ్రాయిల్ జాతి విధ్వంసాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. సిపిఎం, సిపిఐ, సమాజ్‌వాదీ పార్టీ, సిఐటియు, ఐద్వా ప్రతినిధులు పోలీసు వలయాన్ని తప్పించుకుని ఈ ఆందోళనలో పాల్గొన్నారు. సిపిఎం, ఎఐపిఎస్‌ఓ నాయకులు డాక్టర్ వివేక్ మోంటెరో, శైలేంద్ర కాంబ్లే, డాక్టర్ ఎస్.కే రేగే, అడ్వకేట్ ఆర్మైటీ ఇరానీ, చంద్రకాంత్ భోజ్‌గర్, సుగంధి ఫ్రాన్సిస్, రేఖ దేశ్‌పాండే, సంగీత కాంబ్లే సహ పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

నెలకు రూ. 25 వేలు దాటట్లే..

- ఆదాయాన్ని అందించని స్వయం ఉపాధి
- పెరుగుతున్న రుణ భారం

న్యూఢిల్లీ : దేశంలో స్వయం ఉపాధి పొందుతున్న వారిలో 70 శాతం మందికి పైగా నెలకు కనీసం పాతిక వేల రూపాయల ఆదాయాన్ని కూడా పొందలేకపోతున్నారు. కొద్దిపాటి మొత్తాలను రుణంగా తీసుకొని వ్యాపారాలు ప్రారంభించిన వారు వాటిని తీర్చలేక అష్టకష్టాలు పడుతున్నారని థింక్360.ఎఐ నిర్వహించిన అధ్యయనం తెలిపింది. డేటా సైన్స్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించుకుంటున్న ఈ సంస్థ రుణ నిర్ణయాలు తీసుకోవడంలో బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు సాయపడుతోంది. మ్యూచువల్ ఫండ్ బదిలీ సంస్థగా పనిచేస్తున్న కంప్యూటర్ ఏజ్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ (సీఏఎంఎస్)కు ఇది అనుబంధంగా ఉంటోంది. ఈ సంస్థ గత సంవత్సర కాలంగా ఇరవై వేల మంది రుణ గ్రహీతల క్రెడిట్ స్కోర్లను నిర్ధారించే పనిలో ఉంది.

నెలకు పాతిక వేల రూపాయల కంటే తక్కువ జీతం తీసుకుంటున్న ఉద్యోగులు లేదా స్వయం ఉపాధి ద్వారా అంతకంటే తక్కువ ఆదాయం పొందుతున్న వారు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధ్యయనం చెబుతోంది. గత సంవత్సర కాలంలో రుణ వాయిదాలలో కనీసం ఒక్క ఇఎంఐని కట్టలేకపోయిన ఉద్యోగులు 76 శాతం మంది ఉండగా, స్వయం ఉపాధి పొందుతున్న వారిలో 64 శాతం మంది ఒక్క ఇఎంఐని చెల్లించలేకపోయారు. ఆదాయం తక్కువగా ఉండడం, అనేక చోట్ల కొద్ది మొత్తంలో అప్పులు తీసుకోవడం, జీవిత ప్రాధాన్యతలు ఈ పరిస్థితికి కారణమని సంస్థ సిఇఒ అమిత్ దాస్ చెప్పారు. నెలకు పాతిక వేల రూపాయల కంటే ఎక్కువ ఆదాయం పొందుతున్న వారు మాత్రం చాలా వరకూ రుణాలను సకాలంలో చెల్లించగలుగుతున్నారని ఆయన తెలిపారు.

చిన్న చిన్న పట్టణాలు, సెమీ-అర్బన్ ప్రాంతాలలో ప్రజలకు ఆర్థిక సంబంధమైన పరిజ్ఞానం తక్కువగా ఉంటోంది. దీంతో వారు ప్రైవేటు వ్యక్తుల నుండి రుణాలు తీసుకుంటూ ఆ సుడిగుండంలో చిక్కుకుంటున్నారు. అదే నగరాలలో ఆ పరిస్థితి లేదు. బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల నుండి వారు తేలికగా రుణాలు పొందుతున్నారు. స్వయం ఉపాధి ద్వారా పాతిక వేల రూపాయల కంటే తక్కువ నెలసరి ఆదాయం పొందుతున్న వారి కంటే అంతే ఆదాయం పొందుతున్న ఉద్యోగులపై రుణ సంబంధమైన ఒత్తిడి ఎక్కువగా ఉంటోందని ఈ సంస్థ తెలిపింది. మరో అధ్యయనం ప్రకారం నగరాలలో ఉండే ఉద్యోగులు తమ నెలసరి ఆదాయంలో మూడో వంతును ఇఎంఐ చెల్లింపుల కోసం వినియోగిస్తున్నారు.

ఆయనకు కృతజ్ఞతలు చెప్పడానికే!

పాక్ ఆర్మీ చీఫ్‌తో విందు సమావేశంపై ట్రంప్

- కాంగ్రెస్ ఆగ్రహం

న్యూఢిల్లీ : పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ మార్షల్ అసిమ్ మునీర్‌ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం విందుకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో భారత్, పాక్‌ల మధ్య ఉద్రిక్తతలను తగ్గించడంలో మునీర్ పాత్రను ట్రంప్ ప్రశంసించారు. "ఆయనను ఇక్కడకు విందుకు ఆహ్వానించడానికి కారణం, ఆయనకు కృతజ్ఞతలు చెప్పడానికే. భారత్, పాక్ మధ్య యుద్ధం జరగకుండా నివారించడానికి ఆయన కృషి చేశారు. ఐ లవ్ పాకిస్తాన్" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ట్రంప్ వ్యవహారంపై కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ట్రంప్ తీరు భారత దౌత్యానికి ఎదురుదెబ్బ అని ఆయన విమర్శించారు.

'పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ ఏ దేశాధినేత కాదు.. లేదా ఏ ప్రభుత్వాధినేత కాదు. ఆయన పాకిస్తాన్ సైన్యాధిపతి మాత్రమే, అయినప్పటికీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆయనను వైట్‌హౌస్‌లో భోజనానికి ఆహ్వానించి, అమితంగా ప్రశంసించారు. పెహల్గామ్ దాడి తర్వాత రెచ్చగొట్టే, అభ్యంతరకరమైన ప్రకటనలు చేసిన వ్యక్తి మునీర్, ఆయన నాయకత్వంలో పాక్ సైనిక యంత్రాంగమే భారత్‌పై దాడి చేసింది. ఇది భారత దౌత్యానికి పెద్ద ఎదురుదెబ్బ అని ఆయన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

ఇజ్రాయిల్, అమెరికా యుద్ధోన్మాదం పై

హేగ్‌లో నిరసనల హోరు

- లక్షా 50వేల మందితో భారీ ప్రదర్శన
- పాలక వర్గాల నిర్లక్ష్య వైఖరికి ఖండన

హేగ్‌లో ప్రదర్శనకు హాజరైన ప్రజానీకం

ది హేగ్ : నియంతృత్వానికి వ్యతిరేకంగా అమెరికాలో అట్లాంటిక్ వ్యాప్తంగా జరుగుతున్న నిరసన ప్రదర్శనలకు సమాంతరంగా అంతర్జాతీయ న్యాయస్థానం వున్న ది హేగ్‌లో ఆదివారం పెద్ద ఎత్తున 'రెడ్ లైన్' ప్రదర్శన జరిగింది. దేశవ్యాప్తంగా 1,50,000మందికి పైగా పాల్గొన్నారు. నెల రోజుల వ్యవధిలోనే ఇటువంటి ప్రదర్శన జరగడం ఇది రెండోసారి. గాజాలో ఊచకోతకు, ఇరాన్‌పై యుద్ధానికి నిరసనగా పెద్ద ఎత్తున ప్రజల్లో పెల్లుబుకుతున్న వ్యతిరేకత, అసంతృప్తి, నిరసనలకు నిదర్శనంగా ఈ ప్రదర్శనలు జరుగుతున్నాయి. నెదర్లాండ్స్ ప్రభుత్వ ఉదాసీనతను, యురోపియన్ పాలక వర్గాల నిర్లక్ష్యవైఖరిని ఖండిస్తూ ప్రజలు ఈ ప్రదర్శనల్లో పాల్గొన్నారు. ఆక్స్‌ఫామ్ నొవిబ్, అమ్నెస్టీ ఇంటర్నేషనల్, పాక్స్, సేవ్ ది చిల్డ్రన్, తదితర సంస్థల కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఇజ్రాయిల్ అరాచకాల పట్ల ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడాన్ని ఖండించారు. ఇయు - ఇజ్రాయిల్ ఒప్పందాలను సమీక్షించాలని, ఆయుధ ఆంక్షలతో సహా అన్ని రకాల ఆంక్షలను విధించాలని ప్రదర్శకులు పెద్దపెట్టున నినాదాలు చేశారు. అంతూ దరి లేకుండా సాగుతున్న ఈ యుద్ధాల వెనుక పెట్టుబడిదారీ వ్యవస్థ చోదక శక్తిగా పనిచేస్తోందని వారు విమర్శించారు.

బ్రస్సెల్స్‌లో లక్ష మందితో మహా ప్రదర్శన

బ్రస్సెల్స్‌లో కూడా ఇదే రీతిలో బ్రహ్మాండమైన ప్రదర్శన జరిగింది. అందులో కూడా దాదాపు లక్ష మంది పాల్గొన్నారు. సామ్రాజ్యవాదం పురిగొలిపే ఈ యుద్ధాలను తీవ్రంగా నిరసిస్తూ, అంతర్జాతీయంగా కార్మిక వర్గ చైతన్యంలో భాగంగా ఈ ప్రదర్శనలు జరుగుతున్నాయి. యుద్ధాలు, పొదుపు చర్యలు, ఊచకోతలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం రాజకీయంగా, స్వతంత్రంగా, అంతర్జాతీయంగా సమైక్య, సోషలిస్టు ఉద్యమంకోసం పోరాడాలని నేతలు పిలుపునిచ్చారు.

ఇరాన్, ఇజ్రాయిల్ కమ్యూనిస్టు పార్టీల ఖండన

టెల్‌అవీవ్, టెహరాన్ : పశ్చిమాసియా వ్యాప్తంగా ఇజ్రాయిల్ సాగిస్తున్న సైనిక దురాక్రమణను ఇజ్రాయిల్ కమ్యూనిస్టు పార్టీ, ఇరాన్‌కు చెందిన టుడెహ్ పార్టీలు తీవ్రంగా ఖండించాయి. తాజాగా ఇరాన్‌పై ప్రత్యక్షంగా దాడికి దిగడాన్ని కూడా తీవ్రంగా ఖండించాయి. ఈ దాడులను ఏవో మిలటరీ దాడులుగా భావించరాదని, మొత్తంగా పశ్చిమాసియా రాజకీయ భౌగోళిక స్వరూపాన్ని మార్చడానికి ఉద్దేశించిన విస్తృత అస్థిరతా వ్యూహంలో భాగమని విమర్శించాయి. అమెరికా సామ్రాజ్యవాదం, దాని మిత్రపక్షాల దీర్ఘకాలిక లక్ష్యాలకు అనుగుణంగానే ఇదంతా జరుగుతోందని ఆ రెండు పార్టీలు విమర్శించాయి. ఈ మేరకు సంయుక్త ప్రకటన విడుదల చేశాయి.

తక్షణమే అన్ని మిలటరీ ఆపరేషన్లు నిలిపివేయాలని వామపక్షాలు డిమాండ్ చేశాయి. లేనిపక్షంలో ఈ ప్రాంతం విస్తృత యుద్ధంలోకి మళ్లుతుందని విమర్శించాయి. గాజాలో మరింత విధ్వంసం జరగకుండా నివారించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఇప్పటివరకు జరిగినదానికి అంతర్జాతీయ జవాబుదారీతనం కావాలని డిమాండ్ చేశాయి. ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు వైఖరిని నిరసించాయి. అమెరికా, బ్రిటన్ సహా ఇతర కీలక యురోపియన్ దేశాలు అందిస్తున్న రాజకీయ, సైనికమద్దతును తీవ్రంగా ఖండించాయి.

ఖమేనీపైనే గురి

- ఇజ్రాయిల్ బెదిరింపులు
- సొరొకో ఆస్పత్రికి అపారమైన నష్టం
- ఇజ్రాయిల్ ఆర్మీ స్థావరాలపై క్షిపణులతో ఇరాన్ దాడి

టెల్ అవీవ్, టెహరాన్ : ఇజ్రాయిల్ ఆర్మీ స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ క్షిపణులతో దాడులకు పాల్పడింది. ప్రధానంగా దక్షిణ ఇజ్రాయిల్‌లోని ఇజ్రాయిల్ ఆర్మీ కమాండ్ అండ్ ఇంటెలిజెన్స్ ప్రధాన కార్యాలయం, బిర్షెబాలోని గవ్ - యామ్ టెక్నాలజీ పార్క్‌లోని సైనిక నిఘా శిబిరాల్ని లక్ష్యంగా చేసుకుని ఇరాన్ గురువారం తెల్లవారుజామున క్షిపణి దాడి చేసిందని ఇస్లామిక్ రిపబ్లిక్ న్యూస్ ఏజెన్సీ టెలిగ్రామ్‌లో వెల్లడించింది. ఆర్మీ ప్రధాన స్థావరాలు బిర్షెబాలోని సోరోకా ఆసుపత్రి పక్కనే ఉండడంతో ఈ దాడుల ప్రభావం ఆ ఆసుపత్రిపై కూడా పడిందని ఇరాన్ మీడియా పేర్కొంది. ఈ దాడిలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయని, 25మంది స్వల్పంగా గాయపడ్డారని ఇజ్రాయిల్‌కు చెందిన ఎమర్జెన్సీ సర్వీసెస్ విభాగం తెలిపింది.

దక్షిణ ఇజ్రాయిల్‌లోని ప్రధానమైన సొరొకో ఆస్పత్రిలో ఎవరికీ తీవ్రమైన గాయాలు కాకపోయినా అపారమైన నష్టం సంభవించినట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. టెల్ అవీవ్‌కు సమీపంలోని బహుళ అంతస్తుల భవనాలు, నివాస భవంతులపైనా క్షిపణుల దాడులు జరిగాయి. మొత్తంగా సెంట్రల్, దక్షిణ ఇరాన్‌లలోని నాలుగు ప్రాంతాల్లో ఇరాన్ ప్రయోగించిన క్షిపణులు ఇజ్రాయిల్‌కు తీవ్రమైన నష్టాన్ని, విధ్వంసాన్ని కలిగించాయి. వంద మందికి పైగా గాయపడ్డారు.

ఇరాన్ సుప్రీం నేత ఖమేనీని అంతమొందించడం తమ యుద్ధ లక్ష్యాల్లో ఒకటని ఇజ్రాయిల్ రక్షణ మంత్రి కట్జ్ ప్రకటించారు. సొరొకో అస్పత్రిని సందర్శించిన ప్రధాని నెతన్యాహు మాట్లాడుతూ, ఖమేనీని లక్ష్యంగా చేసుకునే అవకాశాన్ని తోసిపుచ్చలేమన్నారు. గురువారం రాత్రికి భద్రతా కమిటీతో సమావేశం నిర్వహించనున్నారు.

639మంది మృతి

ఇప్పటివరకు ఇజ్రాయిల్ దాడుల్లో 639మంది మరణించారని, వీరిలో 263మంది సామాన్య పౌరులని ఇరాన్ మానవ హక్కుల గ్రూపు తెలిపింది. మరో 1300మందికి పైగా గాయపడ్డారు. ఇందుకు ప్రతిగా ఇరాన్ దాదాపు 400 వరకు క్షిపణులను, వందలాది డ్రోన్లను ప్రయోగించింది. ఇజ్రాయిల్‌లో ఈ దాడుల్లో 24మంది మరణించగా, వందలాదిమంది గాయపడ్డారు.

ఇజ్రాయిల్ బలహీనపడింది : ఖమేని

ఇజ్రాయిల్‌కు మద్దతుగా అమెరికా, దాని మిత్ర దేశాలు రంగంలోకి దిగుతున్నాయని, అంటే ఇజ్రాయిల్ బలహీనపడిందనే అర్థమని ఖమేని ఎక్స్‌పోస్టులో పేర్కొన్నారు.

ముప్పు ఎదురైతే మూసివేత తప్పదు

ఇరాన్ కీలక ప్రయోజనాలకు ముప్పు ఎదురైనపుడు హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేస్తుందని సీనియర్ పార్లమెంట్ సభ్యుడు ఒకరు వ్యాఖ్యానించారు. తన శత్రువులపై స్పందించేందుకు ఇరాన్ వద్ద అనేక మార్గాలు, అవకాశాలు వున్నాయని, పరిస్థితులను బట్టి ఆ మార్గాలు మారుతుంటాయని పార్లమెంట్ సభ్యుడు బెన్‌హమ్ సయాది చెప్పారు. రోజువారీ అంతర్జాతీయంగా అవసరమయ్యే చమురు వినియోగంలో 20శాతం ఈ జలసంధి మీదుగానే ప్రయాణిస్తుంది. గతంలో కూడా పశ్చిమ దేశాల నుండి ఒత్తిళ్లు ఎదురైనపుడు ఇరాన్ ఈమేరకు హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే.

చెర్నొబిల్ తరహా విపత్తు : రష్యా హెచ్చరిక

ఇరాన్‌కి చెందిన అరక్ భార జల రియాక్టర్‌పై ఇజ్రాయిల్ తాజాగా దాడులు చేసింది. ఇరాన్‌లోని బుషెర్ అణు విద్యుత్ ప్లాంట్‌పై దాడి చేస్తే చెర్నొబిల్ తరహా విపత్తు సంభవిస్తుందని రష్యా అణు ఇంధన కార్పొరేషన్ చీఫ్ గురువారం హెచ్చరించారు. ఇరాన్‌లో పనిచేసే అణు విద్యుత్ ప్లాంట్ బుషెర్ ఒక్కటే, దీన్ని రష్యా నిర్మించింది. బుషెర్ ప్లాంట్‌వద్ద పనిచేసే రష్యా కార్మికులు సురక్షితంగా వుంటారని, వారికి వచ్చిన భయమేదీ లేదని ఇజ్రాయిల్ తమకు హామీ ఇచ్చిందని రష్యా అధ్యక్షుడు పుతిన్ గురువారం ఉదయం విలేకర్లతో మాట్లాడుతూ చెప్పారు.

తగు రీతిలో స్పందన

ఇరాన్ చమురు నష్టాలను పూడ్చేందుకు సౌదీ రంగంలోకి దిగుతుందా అని ప్రశ్నించగా వాస్తవిక పరిస్థితులకు తగినట్లుగా ప్రతిస్పందిస్తామని సౌదీ ఇంధన శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ సల్మాన్ తెలిపారు. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు పెచ్చరిల్లిన వేళ గతవారం చమురు ధరలు 10 డాలర్లకు పైగా పెరిగాయి.

ఇరాన్‌పై బలప్రయోగం వద్దు : అమెరికాకు చైనా హెచ్చరిక

ఇజ్రాయిల్ - ఇరాన్ ఘర్షణల్లో అమెరికా జోక్యాన్ని చైనా తీవ్రంగా విమర్శించింది. ఇరాన్‌పై బలప్రయోగానికి దిగొద్దని అమెరికాను చైనా హెచ్చరించింది. చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి గువో జియాకున్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. 'ఇతర దేశాల సార్వభౌమాధికారం, భద్రత, ప్రాదేశిక సమగ్రతను ఉల్లంఘించే ఏ చర్యనైనా చైనా వ్యతిరేకిస్తుంది. అంతర్జాతీయ సంబంధాలలో బలప్రయోగం లేదా బెదిరింపులను చైనా వ్యతిరేకిస్తుంది' అని తెలిపారు.

ఇరాన్‌పై ఇజ్రాయిల్ దాడుల పట్ల చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. తాజాగా కజకస్తాన్‌లో ఐదు మధ్య ఆసియా దేశాలతో జరిగిన శిఖరాగ్ర సమావేశంలో జిన్‌పింగ్ మాట్లాడుతూ.. 'వీలైనంత త్వరగా ఉద్రిక్తతలను తగ్గించడానికి, పరిస్థితి దిగజారకుండా నిరోధించడానికి అన్ని పక్షాలు కృషి చేయాలి' అని ఆయన పిలుపునిచ్చారు. శాంతిని పునరుద్ధరించడంలో చైనా నిర్మాణాత్మక పాత్ర పోషించడానికి సిద్ధంగా ఉందని అన్నారు.

క్రొయేషియాతో ద్వైపాక్షిక సహకారం పెంపు

- ముగిసిన ప్రధాని మోడీ పర్యటన

జాగ్రెబ్ : క్రొయేషియాలో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన పూర్తయింది. భారత్, క్రొయేషియా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు పెంపొందించుకునేందుకు పలుఅంశాలపై బాల్కన్ దేశ ఉన్నత నాయకత్వంతో ప్రధాని మోడీ చర్చలు జరిపారు. క్రొయేషియాలో పర్యటించిన తొలి భారత ప్రధాని మోడీనే. తొలుత జాగ్రెబ్ నగరానికిచేరుకున్న మోడీకి క్రొయేషియా ప్రధాని ఆండ్రెజ్ ప్లెంకొవిక్ విమానాశ్రయంలో సాదర స్వాగతం పలికారు. అనంతరం అధ్యక్షుడు జోరాన్ మిలనొవిక్‌తో కూడా భేటీ అయ్యారు. ఇరువురు నేతలతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇరు దేశాల మధ్య రక్షణ సహకారం పెంపొందించుకోవడానికి ఒక ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ఈ మేరకు మోడీ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ద్వైపాక్షిక చర్చల్లో విదేశాంగ మంత్రి జై శంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోవల్, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి ప్రభృతులు పాల్గొన్నారు. వ్యవసాయం, సాంస్కృతికం, సైన్స్ రంగాల్లో సహకారానికి నాలుగు ఒప్పందాలపై సంతకాలు చేశారు.

అహ్మదాబాద్ విమాన ప్రమాద మృతుల్లో 211 మంది గుర్తింపు

- 189 మృతదేహాల అప్పగింత

అహ్మదాబాద్ : గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగిన వారం రోజుల తరువాత మృతుల్లో 211 మందిని డిఎన్ఎ టెస్టుల ద్వారా గుర్తించారు. 189 మంది మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ విషయాన్ని అధికారులు గురువారం వెల్లడించారు. ఈ నెల 12న 242 మంది ప్రయాణికులు, సిబ్బందితో అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా 171 విమానం టేకాఫ్ అయిన కొన్ని నిమిషాల్లోనే కుప్పకూలిపోయిన సంగతి తెలిసిందే. ఒక్కరు మినహా విమానంలో ఉన్న అందరూ మరణించారు. మృతుల గుర్తింపును నిర్ధారించడానికి డిఎన్ఎ పరీక్షలను అధికారులు నిర్వహిస్తున్నారు. విమాన ప్రమాదం కారణంగా మృతదేహాలు కాలిపోవడం, గుర్తించలేని విధంగా తీవ్రంగా దెబ్బతినడంతో మరణించిన వారిని గుర్తించడానికి డిఎన్ఎ పరీక్షలు తప్ప మరో మార్గం లేదని అధికారులు తెలిపారు. 'గురువారం ఉదయం వరకూ 211 డిఎన్ఎ నమూనాలు సరిపోయాయి. 189 మృతదేహాలను సంబంధిత కుటుంబాలకు అప్పగించాం' అని అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాకేష్ జోషి విలేకరులకు తెలిపారు. అప్పగించిన 189 మంది మృతుల్లో 142 మంది భారతీయులు, 32 మంది బ్రిటీష్ పౌరులు, ఏడుగురు పోర్చుగీస్ దేశస్థులు, ఒక కెనడియన్ ఉన్నారు.

ఆధునిక బానిసత్వం

- పని గంటల పెంపుపై కర్ణాటక ఐటి ఉద్యోగుల ఆందోళన

బెంగళూరు : ఐటి, ఐటిఇఎస్, బిపిఒ రంగాల్లో రోజువారీ పని గంటలకు 12 గంటలకు పెంచాలన్న కర్ణాటక ప్రభుత్వ ప్రతిపాదనలపై ఆ రాష్ట్ర ఐటి/ ఐటిఇఎస్ ఉద్యోగుల సంఘం (కెఐటియు) ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ప్రతిపాదనలను నిరసిస్తూ గత ఆదివారం భారీ ప్రదర్శన నిర్వహించింది. కర్ణాటక దుకాణాలు, వాణిజ్య సంస్థల చట్టానికి సవరణలపై చర్చించేందుకు కార్మికశాఖ బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం ప్రతినిధులు నిరసన తెలిపారు. ఈ సవరణ ద్వారా గరిష్ట పని గంటలను 10 గంటలకు, ఓవర్‌టైమ్‌తో 12 గంటలకు పెంచాలని చూస్తున్నారని విమర్శించారు. ఈ ప్రతిపాదనలు ఆధునిక బానిసత్వమని, ఉద్యోగులంతా వీటికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

ఆస్పత్రి నుంచి సోనియా డిశ్చార్జి

- ఉదర సమస్యలతో నాలుగు రోజులుగా వైద్య సేవలు

న్యూఢిల్లీ : కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు ఉదర సమస్యలతో బాధపడుతున్న ఆమె ఈనెల 15న ఢిల్లీలోని సర్ గంగారాం ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే. నాలుగు రోజులుగా చికిత్స పొందిన సోనియా గాంధీ ఆరోగ్యం మెరుగుపడటంతో గురువారం డిశ్చార్జి అయ్యారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉండడంతో డిశ్చార్జి చేసినట్టు ఆస్పత్రి వైద్యులు ప్రకటించారు.

క్రిస్టినాకు మద్దతుగా ఆందోళనలు

- అర్జెంటీనా రాజకీయాలకు శాశ్వతంగా దూరం చేసే కుట్ర
- నిరసనల్లో విద్యార్థులు, ప్రొఫెసర్లు

బ్యూనస్ ఎయిర్స్ : అర్జెంటీనా మాజీ అధ్యక్షురాలు క్రిస్టినా ఫెర్నాండెజ్‌పై రాజకీయ కుట్రలకు వ్యతిరేకంగా భారీ నిరసనలు జరిగాయి. ఫెర్నాండెజ్‌ను సుప్రీంకోర్టు అవినీతి కేసులో దోషిగా తేల్చిన నేపథ్యంలో ఈ నిరసనలు వెల్లువెత్తాయి. ఆమెకు మద్దతుగా ఐరెస్‌లోని మేయోస్క్వేర్‌లో జస్టిసియాలిస్ట్ పార్టీ (పెరోనిస్ట్) ఆధ్వర్యాన నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. వీటిలో అన్ని తరగతుల ప్రజలు పాల్గొన్నారని ఆ పార్టీ శ్రేణులు వెల్లడించాయి.

ఫెర్నాండెజ్‌కు మద్దతుగా దేశవ్యాప్తంగా జరిగిన నిరసనలకు కొంత మంది గవర్నర్లు, కార్మిక సంఘాలైన జనరల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ లేబర్ (సిజిటి), అర్జెంటైన్స్ వర్కర్స్ సెంట్రల్ యూనియన్ (సిటిఎ) మద్దతు తెలిపాయి. యూనివర్శిటీ విద్యార్థులు, ప్రొఫెసర్లు పాల్గొన్నారు. దేశ అధ్యక్షుడు అయిన జేవియర్ మిలేయి ప్రభుత్వం నిరసనకారులను అడ్డుకునేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. సెనెటర్ ఎడ్వర్డ్ డి పెడ్రో మాట్లాడుతూ కోర్టు తీర్పు ప్రతీకార చర్యేనని, ఆమె నిర్దోషని, ముఖ్యనేతను రాజకీయాలకు శాశ్వతంగా దూరం చేసే కుట్ర అని అన్నారు.

స్పేస్ ఎక్స్‌లో పేలిపోయిన స్టార్‌షిప్ రాకెట్

టెక్సాస్ : టెక్సాస్‌లోని ఎలాన్ మస్క్‌కి చెందిన స్పేస్‌ఎక్స్ సంస్థలో భారీ పేలుడు జరిగింది. ఈ సంస్థకు చెందిన స్టార్‌షిప్ రాకెట్ పరీక్షిస్తున్న సమయంలో పేలిపోయినట్లు అధికారులు గురువారం తెలిపారు. షిప్‌ను కీలకమైన ఫైర్ టెస్ట్ కోసం షెడ్యూల్ చేయడానికి ముందు ఈ ఘటన జరిగింది. ఈ పేలుడుతో స్టార్‌షిప్ నమూనాకి తీవ్ర నష్టం వాటిల్లిందని, దీంతో స్పేస్ ఎక్స్ అన్ని ప్రయోగాలు నిలిపివేసినట్లు సంస్థ ప్రకటించింది.

స్పేస్‌ఎక్స్ స్థానిక కాలమానం ప్రకారం బుధవారం టెక్సాస్‌లోని పరీక్ష కేంద్రం వద్ద పరీక్షించేందుకు సిద్ధంగా ఉన్న స్టార్‌షిప్ పరిశీలన దశలోనే పేలిపోయిందని స్పేస్‌ఎక్స్ స్పష్టం చేసింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని, స్థానిక అధికారులతో కలిసి ఈ ప్రాంతాన్ని సురక్షితంగా ఉంచేందుకు ప్రయత్నిస్తున్నామని స్పేస్‌ఎక్స్ తెలిపింది. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

ఈ ఏడాది ప్రారంభంలో రెండు స్టార్‌షిప్ టెస్ట్ రాకెట్‌లు ప్రయోగించిన కొద్దిసేపటికే పేలిపోయిన సంగతి తెలిసిందే. ఒక వాహనం కరేబియన్ మీదుగా పేలిపోగా, మరొకటి అట్లాంటిక్ మహాసముద్రం మీదుగా వీడిపోయే ముందు నియంత్రణ కోల్పోయింది. ఈ ఘటనలపై ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ దర్యాప్తునకు ఆదేశించడంతో పాటు తాత్కాలికంగా గగనతలాన్ని మూసివేసింది.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా सेन्ट्रल बैंक ऑफ इंडिया
1911 से आपके लिए "केंद्रित" "CENTRAL" TO YOU SINCE 1911

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
బెంజ్ సర్కిల్ బ్రాంచి, బెంజ్ సర్కిల్ దగ్గర, గుత్తికొండవారి స్ట్రీట్, కళానగర్, విజయవాడ, ఎ.పి.-520010, Mobile: 6304906602, Phone: 0866-2472608

[రూల్ 8(1)] స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ప్రకారం **సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీత: 1) శ్రీ GVNRSSS వరప్రసాద్, తండ్రి: (లేటు) జివి సుబ్బారావు, 2) శ్రీమతి జి.సంపూర్ణ లక్ష్మి, భర్త:** GVNRSSS **వరప్రసాద్,** ఇరువురి నివాసం: డి.నెం.52-1/16-3, 3వ ఫ్లోర్, లక్ష్మీ నాగేశ్వరి నివాస్, యన్‌టిఆర్ కాలనీ, క్రాస్ రోడ్డు-4, విజయవాడ-520008 వారు మొత్తం బకాయిసొమ్ము **రూ.41,78,117.99/- (అక్షరాల నలభై ఒక్క లక్షల డెబ్బై ఎనిమిది వేల నూట పదిహేడు రూపాయలు మరియు తొంభైతొమ్మిది పైసలు మాత్రమే) మరియు వడ్డీ మరియు ఇతర ఛార్జీలు** నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.21.03.2025న డిమాండ్ నోటీసు** జారీచేయడమైనది.

బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీత విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ పేర్కొన్న **ఆస్తిని 19 జూన్ 2025 తేదీన స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీతకు, హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదనీ, ఎటువంటి లావాదేవీలైనా **21-03-2025 తేదీనాటికి బకాయిసొమ్ము రూ.41,78,117.99/- (అక్షరాల నలభై ఒక్క లక్షల డెబ్బై ఎనిమిది వేల నూట పదిహేడు రూపాయలు మరియు తొంభైతొమ్మిది పైసలు మాత్రమే) (నోటీసు తేదీ వరకు వడ్డీ విధించబడుతుంది) మరియు వడ్డీ మరియు మొత్తం బకాయి రికవరీ అయ్యేంత వరకు ఇతర ఛార్జీలు** సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీతను, హామీదారును మరియు సాధారణ ప్రజానీకానిని హెచ్చరించడమైనది. సదరు చట్టం 13వ విభాగం యొక్క ఉపవిభాగం(8) నియమావళి ననుసరించి సెక్యూర్డ్ ఆస్తులను విడిపించు కొనుటకు తగిన సమయం లభిస్తుందని ఋణగ్రహీతలకు, సహ ఋణగ్రహీతలకు విన్నవించటమైనది.

స్థిరాస్తి యొక్క వివరములు

ఐటమ్ నెం.1: కృష్ణా జిల్లా, నున్న సబ్ రిజిస్ట్రార్ క్రింద, నున్న గ్రామము, ఆర్.యస్.నెం.609/6 నందు శ్రీ సత్యసాయి టవర్స్, 2516.8 చ॥గ॥ లేదా 2104.37 చ॥మీ॥ విస్తీర్ణముగల మొత్తము స్థలములో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 80 చ॥గ॥ లేదా 66.89 చ॥మీ॥ స్థలము **ఈ దిగువ హద్దులలో: ఉత్తరం:** యార్కరెడ్డి వెంకటరెడ్డి మరియు ఇతరుల యొక్క ఆస్తి; **దక్షిణం:** బొంతు శివశంకరరెడ్డి యొక్క ఆస్తి; **తూర్పు:** రోడ్డు; **పడమర:** బొంతు విజయలక్ష్మి యొక్క ఆస్తి.
ఐటమ్ నెం.2: బిల్డింగ్ వివరాలు: సత్యసాయి టవర్స్ అపార్ట్‌మెంట్స్, బ్లాక్ నెం.1, గ్రౌండ్ ఫ్లోర్‌లో 1227 చ॥అ॥ ప్లింత్ ఏరియాలోని ఫ్లాట్ నెం.101 కు సంబంధించిన యావదాస్తి. **ఈ దిగువ హద్దులలో: ఉత్తరం:** శూన్యాకాశము; **దక్షిణం:** శూన్యాకాశము; **తూర్పు:** శూన్యాకాశము; **పడమర:** మెట్లు.

తేది: 19-06-2025 సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశము: విజయవాడ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

గవర్నర్‌పేట బ్రాంచి (01451)
డి.నెం.27-18-85, హోటల్ రాజ్ టవర్స్ దగ్గర, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, విజయవాడ-520002.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: ఋణగ్రహీతలు: 1. శ్రీ తనుబుద్ధి కనక వెంకట దుర్గా ప్రసాద్ (ఋణగ్రహీత), తండ్రి: కన్నయ్య, హెచ్.నెం. 9-41-13, ఆంజనేయ వాగు వీధి, కొత్తపేట, వన్ టౌన్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001. **2. శ్రీమతి తనుబుద్ధి లలిత (సహ ఋణగ్రహీత),** భర్త: తనుబుద్ధి కనక వెంకట దుర్గా ప్రసాద్, హెచ్.నెం. 9-41-13, ఆంజనేయ వాగు వీధి, కొత్తపేట, వన్ టౌన్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవర్నర్‌పేట బ్రాంచి (01451) వారికి శ్రీ తనుబుద్ధి కనక వెంకట దుర్గా ప్రసాద్ కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 01-06-2024** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 23-08-2024** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవర్నర్‌పేట బ్రాంచి (01451)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఈ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది.

విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయబడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఈ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఈ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.01-06-2024** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి
తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు ఇక్కడ వివరించబడ్డాయి:
ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ వన్ టౌన్, కొత్తపేట మున్సిపల్ వార్డు నెం. 4, రెవెన్యూ వార్డు నెం. 3, బ్లాక్ నెం. 4, ఎన్.టి.ఎస్. నెం. 1243, అసెస్‌మెంట్ నెం. 2324 & 2325, కొత్త అసెస్‌మెంట్ నెం. 25039, 25010, డోర్ నెం. 9-41-13 గల నివాస ఇల్లు శ్రీ తనుబుద్ధి కనక వెంకట దుర్గా ప్రసాద్ మరియు తనుబుద్ధి లలిత గార్లకి చెందినది. **హద్దులు: తూర్పు:** మున్సిపల్ రోడ్డు, **దక్షిణం:** ఇతరులకు చెందిన ఆస్తి, **పడమర:** ఇతరుల కు చెందిన ఆస్తి, **ఉత్తరం:** యెన్నేటి వరహాల రావు గారికి చెందిన ఆస్తి.

తేది: 17.06.2025 అధీకృత అధికారి
ప్రదేశము: విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1. M/s **శ్రీ సుజిత ఎంటర్‌ప్రైజెస్, ప్రొప్రయిటర్: శ్రీరాములు కొసన,** 3-66-ఎ, రామాలయం వీధి, సంకురాత్రిపాడు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522549. (ఋణగ్రహీత).
2. **శ్రీ కొసన శ్రీరాములు, తండ్రి:** కొసన చిన్నసుబ్బయ్య, 3-66/ఎ, సంకురాత్రిపాడు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522549 (ఋణగ్రహీత).
3. **శ్రీ బత్తుల వెంకటేశ్వర్లు, తండ్రి: బత్తుల పెద్దసుబ్బయ్య,** 4-33, మెయిన్ బజార్, సంకురాత్రిపాడు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522549 (హామీదారు).
4. **శ్రీమతి కొసన రమాదేవి, భర్త: శ్రీరాములు కొసన,** సంకురాత్రిపాడు, గుంటూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ - 522549 (హామీదారు).
5. **శ్రీ ప్రత్తి బ్రహ్మారావు, తండ్రి: ప్రత్తి జనార్దన్‌నాయుడు,** సంకురాత్రిపాడు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522549 (హామీదారు).
6. **శ్రీ ఆరేటి వెంకట పాపారావు, తండ్రి: ఆరేటి రత్తయ్య,** 3-7, వాటర్ ట్యాంక్ దగ్గర, సంకురాత్రిపాడు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522549 (హామీదారు).

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి నోటీసు.

కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) సెక్షన్ 13(8) క్రింద చదవబడు రూల్ 8(6) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్స్ (ఇక మీదట "రూల్స్"గా రిఫర్ చేయబడును) అనుసరించి మీ అందరికి ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత/సంస్థ M/s శ్రీ సుజిత ఎంటర్‌ప్రైజెస్, తనఖాదారు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి **రూ. 32,82,866.25/- (అక్షరాల ముప్పై రెండు లక్షల ఎనభై రెండు వేల ఎనిమిది వందల అరవై ఆరు రూపాయలు మరియు ఇరవై ఐదు పైసలు మాత్రమే)** మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి/ సెక్యూర్డ్ క్రెడిటార్ **చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 04.06.2022 తేదీన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.** .

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ తనఖాదారు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **తేది. 02.09.2022** న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక/భౌతికంగా **స్వాధీనం తీసుకున్నారు** మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును రెండు వార్తాపత్రికలలో ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. **29.05.2025** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ. 41,00,296.04/- (అక్షరాల నలభై ఒక లక్షల రెండు వందల తొంభై ఆరు రూపాయలు మరియు నాలుగు పైసలు మాత్రమే)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజల నుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటి. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు
1. నాదెండ్ల మండలం, సంకురాత్రిపాడు, వార్డు నెం. 4, సంకురాత్రిపాడు గ్రామం, డోర్ నెం. 398, డోర్ నెం. 3-66/ఎ నందు **144 చ॥గ॥ విస్తీర్ణంలోని భూమి మరియు అందులోని గ్రౌండ్ ఫ్లోర్ & గోడలు లేకుండా ఓపెన్ హాల్ 1వ అంతస్తు కలిగిన ఆర్‌సిసి రూఫ్ నివాసపు భవనం. హద్దులు డీడ్ ప్రకారం. టైటిల్ హోల్డర్:** శ్రీ కొసన శ్రీరాములు.
2. నాదెండ్ల మండలం, సంకురాత్రిపాడు, వార్డు నెం. 4, సంకురాత్రిపాడు గ్రామం, డోర్ నెం. 398, డోర్ నెం. 3-66/ఎ నందు **147 చ॥గ॥ విస్తీర్ణంలోని భూమి మరియు అందులోని గ్రౌండ్ ఫ్లోర్ & గోడలు లేకుండా ఓపెన్ హాల్ 1వ అంతస్తు కలిగిన ఆర్‌సిసి రూఫ్ నివాసపు భవనం. హద్దులు డీడ్ ప్రకారం. టైటిల్ హోల్డర్:** శ్రీ కొసన శ్రీరాములు.

తేది: 29.05.2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

పట్టపగలే ఘాతుకం

- తెనాలిలో ఇద్దరు మహిళల దారుణ హత్య

దాసరి రాజేశ్వరి (ఫైల్), అంజమ్మ (ఫైల్)

ప్రజాశక్తి - తెనాలి (గుంటూరు జిల్లా)

గుంటూరు జిల్లా తెనాలి పట్టణంలో ఇద్దరు మహిళలు దారుణ హత్యకు గురయ్యారు. ఒంటరిగా ఉన్న మహిళలే లక్ష్యంగా దుండగులు దారుణానికి ఒడిగట్టారు. పట్టపగలే ఇద్దరు యువకులు, ఓ మహిళ ఆటోలో వచ్చి ఈ హత్యకు పాల్పడి నగలు అపహరించి పరారయ్యారు. హఠాత్తుగా జరిగిన ఈ ఘటనతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పరిమి రోడ్డులో నివాసం ఉంటున్న దాసరి రాజేశ్వరి (65), పిటా అంజమ్మ (73) వియ్యపురాళ్లు. రాజేశ్వరి కుమార్తెను అంజమ్మ కుమారుడు వివాహం చేసుకున్నారు. అంజమ్మ, రాజేశ్వరి ఒంటరి మహిళలు కావడంతో ఇద్దరూ కలిసి ఒకే ఇంట్లో ఉంటున్నారు. తెనాలిలో ఓ శుభకార్యానికి బయలుదేరుతుండగా ఆటోలో ఇద్దరు యువకులు, ఓ మహిళ వచ్చి ఇంట్లోకి ప్రవేశించారు. పది నిమిషాల్లోనే వారు తిరిగి బయటకు వచ్చేశారు. స్థానికులు ఇంట్లోకి వెళ్లి చూడగా రాజేశ్వరి, అంజమ్మ విగతజీవులుగా పడి ఉన్నారు. ఒంటిపై తీవ్ర గాయాలున్నాయి. మృతురాలు అంజమ్మ చేతిలో రెండు కేజీల తూకం రాయి ఉండగా, రాజేశ్వరి చేతిలో కత్తి ఉంది. దీన్నిబట్టి దుండగులను మృతులు ప్రతిఘటించినట్టు తెలుస్తోంది. వారి ఒంటిపై నగలు కూడా మాయం కావడంతో కేవలం వాటిని అపహరించేందుకే దుండగులు వీరిని హతమార్చినట్టు పోలీసులు తెలిపారు. ఘటనా స్థలాన్ని ఎఎస్‌పి సతీష్ కుమార్ పరిశీలించారు. సిసి టివి పుటేజ్ ఆధారంగా నిందితులను త్వరితగతిన పట్టుకుంటామని తెలిపారు. త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. నిందితులు పోలీసు అదుపులో ఉన్నట్టు సమాచారం.

ముగిసిన సుగుణమ్మ అంత్యక్రియలు

- నివాళులర్పించిన సిపిఎం, సిపిఐ నేతలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు శాఖమూరి సుగుణమ్మ (91) అంత్యక్రియలు రంగారెడ్డి జిల్లా రాయదుర్గం మహాప్రస్థానంలో గురువారం ముగిశాయి. ఆమె భౌతికకాయానికి సిపిఎం, సిపిఐ నాయకులు నివాళి అర్పించారు. రెండు రోజుల క్రితం కొండాపూర్‌లోని సీఆర్ ఫౌండేషన్‌లో సుగుణమ్మ కన్నుమూశారు. ఆమె భౌతికకాయానికి సీఆర్ ఫౌండేషన్‌లో ప్రజల సందర్శనార్థం గురువారం ఉదయం గంటపాటు ఉంచారు. అనంతరం మియాపూర్‌లోని ప్రశాంత్‌నగర్‌లో ఆమె స్వగృహానికి తీసుకొచ్చారు. ఆయా ప్రాంతాల్లో సిపిఎం, సిపిఐ, ఇతర ప్రజాసంఘాల నాయకులు ఆమె మృతదేహానికి నివాళి అర్పించారు.

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య, టి జ్యోతి, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి, సిపిఐ జాతీయ నాయకులు నారాయణ, తెలంగాణ రాష్ట్ర మాజీ కార్యదర్శి చాడ వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ సత్యంతోపాటు ఇతర నాయకులు సుగుణమ్మ భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం ఇంటి నుంచి మహాప్రస్థానం వరకు అంతిమ యాత్ర నిర్వహించారు. ఈ ర్యాలీలో వామపక్ష పార్టీల నాయకులు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. 'సుగుణమ్మకు జోహార్లు... ఆమె ఆశయాలను కొనసాగిస్తాం' అంటూ నినాదాలు చేశారు. కళాకారులు పాటలు పాడారు. చివరగా రాయదుర్గం మహాప్రస్థానంలో అంతిమ సంస్కారాలు నిర్వహించారు.

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Center, Governorpet, Vijayawada – 520002 (A.P.)
E-Procurement Short Tender Notice

NIT No.	Name of the work
49/MAU61-ADMN0IS(INIP)/4/2025-IS, dated: 19-06-2025	Supply of Peripherals (external hard disks, RAM's, SSD's laptop batteries / chargers, pendrives, graphic cards, fingerprint devices etc.) @ O/o APCRDA, Vijayawada.
50/ MAU61-ADMN0IS(INPN)/7/2025-IS, dated: 19-06-2025	Providing Active + Passive Networking Services @ AP Secretariat, Amaravati.

The bid can be downloaded on AP e-procurement portal from **20.06.2025 to 30.06.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid is **30.06.2025 up to 15.00 Hrs**, Technical bid opening **30.06.2025 @16.00Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in**
Sd/- Addl.Commissioner, APCRDA, Vijayawada

తమిళ సంస్కృతిపై దాడి

కీలాడి నివేదికను కేంద్రం బహిర్గతం చేయకపోవడంపై సిఎం స్టాలిన్

చెన్నై : తమిళనాడులోని కీలాడి నాగరికత ప్రదేశం వద్ద తవ్వకాల నివేదికను కేంద్ర ప్రభుత్వం బహిరంగ పర్చక పోవడంపై ఆ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎంకె స్టాలిన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ వైఖరి తమిళ సంస్కృతిపై దాడిగా అభివర్ణించారు. ఈ మేరకు డిఎంకె పార్టీ శ్రేణులకు ఆయన లేఖ రాశారు. మోడీ ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకించాలని మదురైలో డిఎంకె విద్యార్థి విభాగం నిర్వహించిన ప్రదర్శన రాష్ట్రవ్యాప్తంగా ప్రతిధ్వనించిందని లేఖలో ముఖ్యమంత్రి తెలిపారు. తమిళ నాగరికత గొప్పతనాన్ని ప్రాచీనతను ఢిల్లీ గుర్తించే వరకు డిఎంకె విశ్రమించదని స్టాలిన్ స్పష్టం చేశారు. కీలాడి పరిశోధనలు రక్షించుకోకపోతే హరప్పా వంటి నాగరికత ఆవిష్కరణ కూడా అణచివేత ప్రమాదం ఉందని మాజీ ముఖ్యమంత్రి ఎం కరుణానిధి చేసిన హెచ్చరికలను స్టాలిన్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. 'మన నాయకుడు హెచ్చరించినట్లుగానే తమిళులను, తమిళ భాషను తమిళనాడుతో శత్రుత్వంతో చేసే బిజెపి ప్రభుత్వం కీలాడి వద్ద పరిశోధనల్లో కనుగొన్న వాటిని అణచివేసే పూర్తిస్థాయిలో ప్రయత్నిస్తోంది' అని స్టాలిన్ తన లేఖలో ఆరోపించారు. ఈ అంశంపై బిజెపి మిత్రపక్షమైన ఎఐఎడిఎంకె "మౌనంగా ఉండటం"పై స్టాలిన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఎఐఎడిఎంకెను బిజెపికి తాకట్టు పెట్టిన పళనిస్వామి నుండి మనం ఏమి ఆశించగలం?" అని ఆయన వ్యాఖ్యానించారు. బిజెపి రాష్ట్ర నాయకులు 'పార్టీ హైకమాండ్‌ను ప్రసన్నం చేసుకోవడానికి తమిళ భాష, సంస్కృతిపై ప్రేమను వదులుకున్నారని విమర్శించారు.

కీలాడి వద్ద తవ్వకాలలో కనుగొన్న వస్తువులతో ఒక మ్యూజియం ఏర్పాటుతో సహా తమిళ భాష, సంస్కృతిని పరిరక్షించడానికి డిఎంకె ప్రభుత్వం కృషి చేస్తోందని స్టాలిన్ తెలిపారు. తమిళ నాగరికత ప్రాచీనతను యువతరం అర్థం చేసుకోవడానికి ఈ మ్యూజియం సహాయపడుతుందని అన్నారు. శివగంగ జిల్లాలోని కీలాడి నాగరికతపై భారత పురావస్తు శాఖ ఆధ్వర్యంలో 2014లో తవ్వకాలు పరిశోధనలు ప్రారంభమయ్యాయి. రెండేళ్ల క్రితం అధికారులు నివేదికను సమర్పించారు. కేంద్రం ఇప్పటి వరకూ ఈ నివేదికను బహిరంగపర్చలేదు.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)

బెంజ్ సర్కిల్ శాఖ,
సితార టవర్స్, యన్.సి.బి.యన్ కాలని, విజయవాడ-520010. ఫోన్: 9326716091, E-mail:ubin0816094@unionbankofindia.bank

ఇ. వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం ఆస్తుల అమ్మకపు ప్రకటన, స్థిరాస్తుల అమ్మకమునకు సంబంధించి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1) ప్రకారం.
ఇందు మూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియచేయునది ఏమనగా ఋణగ్రహీతలకు మరియు హామీదారులకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్తిని **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బెంజ్ సర్కిల్ శాఖ** కు తనఖా పెట్టినారు, ఈ క్రింద ఉదహరించిన ఆస్తిని అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బెంజ్ సర్కిల్ శాఖ** వారు స్వాధీనం చేసుకున్నారు, మీరు బ్యాంకుకు బకాయి పడిన సొమ్ము మరియు వడ్డీ, కాంట్రాక్టెడ్ రేటు ప్రకారం ఇతర ఖర్చులతో కూడిన బకాయి చెల్లించనందున అధీకృత అధికారి ఇ-వేలం ద్వారా ఆస్థిని అమ్ముటకు నిర్ణయించడమైనది."ఆస్థి ఎక్కడ ఎలా ఉన్నదో" మరియు "అక్కడ అలానే" అనే పద్ధతిలో అమ్మబడును.

ఇ-వేలం తేది: 15-07-2025 **సమయం:12:00 Pm నుండి 5:00 Pm వరకు**

1) **ఋణగ్రహీత & హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) మెస్సర్స్ పద్మావతి జనరల్ ట్రేడర్స్ ప్రొ.జక్కిరెడ్డి నాగిరెడ్డి తండ్రి. జె. అంజిరెడ్డి 2) శ్రీ జక్కిరెడ్డి నాగిరెడ్డి తండ్రి. జె. అంజిరెడ్డి,** డోర్ నెం. 41/25/1, బైరెడ్డి వారి స్ట్రీట్, కృష్ణలంక, విజయవాడ-13.
స్థిరాస్తి వివరములు: కృష్ణా జిల్లా, గన్నవరం మండలం గన్నవరం సబ్‌రిజిస్ట్రరి, మడలవారిగూడెం పంచాయితీ, సూరంపల్లి గ్రామం & సూరంపల్లి శివారులో ఆర్.యస్.నెం.388/10, 388/11 2.18 సెంట్ల ఇళ్లస్థలంలో విస్తీర్ణంలో 166.66 చ॥గ॥ల లేదా 139.37 చ॥అ॥ల స్థలం (ఫ్లాట్ నెం.18) శ్రీ జక్కిరెడ్డి నాగిరెడ్డి తండ్రి. జె. అంజిరెడ్డికి చెందిన ఆస్తి ఈ దిగువ హద్దులలో తూర్పు: ఫ్లాట్ నెం.21- 30అ॥ దక్షిణం: ఫ్లాట్ నెం.19- 50అ॥ పశ్చిమం:30అడుగుల వెడల్పు రోడ్, ఉత్తరం: ఫ్లాట్ నెం.17- 50అ॥. సేల్ డీడ్ నెం.1836/2013 తేది: 21-03-2013
ది. 27-11-2023 నాటికి రూ॥ 10,18,216/- (పది లక్షల పద్దెనిమిది వేల రెండు వందల పదహారు రూపాయిలు మాత్రమే)
రిజర్వు ధర రూ. 7,50,000/- ధరావత్తు ధర రూ. 75,000/-

2) **ఋణగ్రహీత & హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) శ్రీ పసుమర్తి రాజేష్,** తండ్రి: వెంకట దుర్గ సుబ్రహ్మణ్యం, **2) శ్రీమతి పసుమర్తి సాయి సంగీత,** భర్త: శ్రీ పి. రాజేష్, హెచ్.నెం.బి-18,విజయనగర్,షుగర్ కాలనీ, గంగాపూర్ గ్రామం గడగ్ జిల్లా,కర్నాటక, **3) శ్రీ పసుమర్తి రాజేష్,** తండ్రి: వెంకట దుర్గ సుబ్రహ్మణ్యం, **4) శ్రీమతి పసుమర్తి సాయి సంగీత,** భర్త: శ్రీ పి. రాజేష్, ఫ్లాట్ నెం.యస్-1, 2వ అంతస్తు, శ్రీ సాయి రెసిడెన్సీ, యస్.బి.ఐ రోడ్డు, బాపులపాడు మండలం, కృష్ణాజిల్లా.
స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, బాపులపాడు గ్రామం వద్ద ఉన్న ఆర్ ఎస్.185/1ఏ మరియు 186/1ఏ లో 639 చ.గ మొత్తం విస్తీర్ణంలో 72 చ.గ అవిభక్త వాటా: తూర్పు: చిన్న సీతామహాలక్ష్మి స్థలం,దక్షిణం: పంచ్యాత్ రోడ్, పశ్చిమం: పంచ్యాత్ రోడ్, ఉత్తరం: కంటమనేని మాధవి లత స్థలము. షెడ్యూల్-బి: ఒక అసంపూర్తి ఫ్లాట్ ఎస్-1, "శ్రీ సాయి రెసిడెన్సీ" రెండవ అంతస్తులో 1149 చ.అ.ల ప్లింత్ వైశాల్యం మరియు షెడ్యూల్-ఏ లో చూపిన స్థలంలో నిర్మించబడిన 191 చ.అ సాధారణ ప్రాంతం: తూర్పు: ఓపెన్ టూ స్కై, తదుపరి ఫ్లాట్ ఎస్-2 దక్షిణం: ఓపెన్ టూ స్కై, పశ్చిమం: ఓపెన్ టూ స్కై, ఉత్తరం: సాధారణ కారిడార్ మరియు ఓపెన్ టూ స్కై.
ది. 31-03-2021 నాటికి రూ॥ 19,80,992.36 పై (పంతొమ్మిది లక్షల యనభై వేల తొమ్మిది వందల తొంభై రెండు మరియు ముప్పై ఆరు పైసలు మాత్రమే)
రిజర్వు ధర రూ. 15,84,000/- ధరావత్తు ధర రూ. 1,58,400/-

3) **ఋణగ్రహీత & హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) శ్రీ షేక్ కరిముల్లా,** తండ్రి: షేక్ బయాజీద్ వలీ మరియు **2) శ్రీమతి బుష్రా ఇఫ్సాత్,** భర్త: షేక్ కరిముల్లా, యద్దనపూడి వారి వీధి, విద్యాధరపురం, విజయవాడ-12.
స్థిరాస్థి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రేషన్ ప్రాంతం, గన్నవరం సబ్ రిజిస్ట్రీ కార్యాలయం, కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, చిన్నఅవుటపల్లి గ్రామపంచాయతీ ప్రాంతం, ఆర్.యస్.నెం.151/2లో మొత్తం 5178.80 చ॥గ॥లు లేదా 4330.15 చ॥మీ॥లలో 48 చ॥గ॥లు లేదా 40.134 చ॥మీ॥ల అవిభాజ్య మరియు అనిశ్చిత ఉమ్మడి కుడి ఇంటి స్థలం ఈ దిగువ హద్దులలో: **తూర్పు:** మద్దినేని వెంకయ్య భూమి ఆస్తి, **దక్షిణం:** డాక్టర్ లంకా వెంకటేశ్వరరావు భూమి ఆస్తి, **పడమర:** పంచాయతీ రోడ్డు, **ఉత్తరం:** మద్దినేని వెంకయ్య భూమి ఆస్తి. ఈ నాలుగు సరిహద్దుల మధ్య 5178.80 చ॥గ॥లు లేదా 4330.15 చ॥మీ॥ల విస్తీర్ణంలో 48 చ॥గ॥లు లేదా 40.134 చ॥మీ॥ల అవిభాజ్య వాటాలో గల నివాస ఉమ్మడి స్థలం. **షెడ్యూల్-బి:** పైన పేర్కొన్న షెడ్యూల్‌లో "శ్రీ రామ్స్ గోల్డెన్ నెస్ట్" పేరుతో నిర్మించిన ఆర్.సి.సి రూఫ్డ్ అపార్ట్‌మెంట్‌లో జైత్రి బ్లాక్ మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.జె.డి-5 ఈ దిగువ హద్దులలో: **తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఉమ్మడి కారిడార్, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.పై నాలుగు సరిహద్దుల మధ్య 1650 చ॥అ॥ల (ప్లింత్ ఏరియా, కామన్ ఏరియా, స్కూటర్ పార్కింగ్ ఏరియా) అన్ని సౌలభ్య హక్కులతో.
ది. 01-02-2019 నాటికి రూ॥ 36,54,676.80 పై (ముప్పై ఆరు లక్షల యాభై నాలుగు వేల ఆరు వందల డెబ్బై ఆరు మరియు యనభై పైసలు మాత్రమే)
రిజర్వు ధర రూ. 18,45,000/- ధరావత్తు ధర రూ. 1,84,500/-

ఆస్థి అమ్మకం యొక్క నియమ నిభంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ **https://baanknet.com.** and **https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx** నందు చూడగలరు.అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తి గల బిడ్డర్లు ఆస్థి పరిశీలన కోసం అధీకృత అధికారి/ఛీఫ్ మేనేజర్ గారిని సంప్రదించగలరు ఫోన్ నెం. **9326716091 (M)**, బ్రాంచ్ మెయిల్ ఐడీ: **ubin0816094@unionbankofindia.bank** నందు చూడగలరు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు చెల్లించవలసిన బకాయిలను చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదిన ఇ-వేలం అమ్మకము నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీతలు మరియు హామీదారులకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) క్రింద దీనిని నోటిసుగా పరిగణించవలెను.

తేది : 19-06-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రూపాయికి చమురు మంట

మూడో రోజూ భారత కరెన్సీ పతనం

న్యూఢిల్లీ : అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక ఉద్రిక్తతలు చమురు ధరలు ఆజ్యం పోయడంతో గురువారం రూపాయి విలువ ఒత్తిడికి గురైంది. ఇరాన్-ఇజ్రాయిల్ యుద్ధ అనిశ్చితులకు తోడు దిగుమతిదారుల నుంచి డాలర్లకు డిమాండ్ పెరగడంతో రూపాయి విలువ మరింత పడిపోయింది. దీనికి తోడు స్టాక్ మార్కెట్ల వరుస పతనం.. ఎఫ్‌ఐఐలు తరలిపోవడంతో గురువారం డాలర్‌తో రూపాయి మారకం విలువ ఏకంగా 30పైసలు పతనమై 86.73కు దిగజారింది. ఇంటర్‌బ్యాంక్ ఫారెన్ ఎక్స్ఛేంజ్ డాలర్‌తో రూపాయి విలువ 86.54వద్ద ప్రారంభమైంది.. ఇంట్రాడేలో 86.49కి కనిష్టానికి పడిపోయింది. తుదకు బుధవారం నాటి విలువతో పోల్చితే 30 పైసలు కోల్పోయి 86.73 వద్ద ముగిసింది. బుధవారం 9 పైసలు తగ్గింది.

ముడి చమురు బ్యారెల్ ధర 0.25 శాతం పెరిగి 76.89 వద్ద ముగిసింది. భౌగోళిక పరిస్థితులు ఇలాగే కొనసాగితే డాలరుతో రూపాయి విలువ 90కి చేరినా ఆశ్చర్యపోవాల్సిందేమీ లేదని నిపుణులు పేర్కొంటున్నారు. రూపాయి పతనంతో దిగుమతి, దిగుమతి ఆధారిత ఉత్పత్తులు భారం కానున్నాయి. బంగారం ధర మరింత పెరగనుంది. అదే విధంగా ప్రభుత్వ విదేశీ అప్పు చెల్లింపులు భారంగా మారనున్నాయి. ఈ పరిణామాలు అంతిమంగా దేశ ఆర్థిక వ్యవస్థను ప్రమాదంలోకి నెట్టనున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. "మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు దేశీయ కరెన్సీపై ఒత్తిడి తెస్తాయి. బలమైన అమెరికా డాలర్, పెరుగుతున్న ప్రపంచ ముడి చమురు ధరలు కూడా రూపాయిపై ప్రతికూల ఒత్తిడిని కలిగిస్తాయి." అని మిరే అసెట్ షేర్‌ఖాన్ పరిశోధన విశ్లేషకుడు అనుజ్ చౌదరి అన్నారు.

తిరుమలలో ఎపిఎస్‌ఆర్‌టిసి ఉచిత ట్రిప్పులు

ప్రజాశక్తి - తిరుమల

తిరుమలకు వచ్చే యాత్రికులను ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి చేరవేసేందుకు ఎపిఎస్‌ఆర్‌టిసి బస్సుల ద్వారా ఉచిత సర్వీసును అందుబాటులోకి తీసుకొచ్చినట్లు టిటిడి అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరి తెలియజేశా రు. తిరుమలలోని అశ్వినీ ఆస్పత్రి సర్కిల్ వద్ద గురువారం ఆర్‌టిసి బస్సులను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకయ్య చౌదరి మాట్లాడుతూ యాత్రికుల నుండి ప్రయివేట్ వాహనాలు వసూలు చేస్తున్న అధిక ఛార్జీలను అరికట్టడంతో పాటు కాలుష్యాన్ని నియంత్రించేందుకు బస్సులను ఉచితంగా తిప్పాలని ఎపిఎస్ ఆర్‌టిసిని కోరినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించి ముందుకొచ్చిన ఆర్‌టిసి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. తిరుమలలో టిటిడి శ్రీవారి ధర్మ రథాలు తిరిగే మార్గంలోనే ఈ బస్సులు తిరుగుతాయన్నారు. బస్సులు అందుబాటులోకి రావడంతో ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతమవ్వడంతో పాటు బహుముఖ ప్రయోజనాలు ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్ ఆర్‌టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పైడి చంద్రశేఖర్, టిటిడి ట్రాన్స్ పోర్ట్ జీఎం శేషారెడ్డి, డిప్యూటీ ఇఒ లోకనాథం, తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారి వెంకటరావు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి కన్వర్జెన్స్ కమిటీల ఏర్పాటు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

స్వయం సహాయక సంఘాలకు రుణాల మంజూరు కోసం జిల్లా స్థాయి కన్వర్జెన్స్ కమిటీ ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. సెర్ప్ సిఇఒ రూపొందించి ప్రతిపాధనలు పరిశీలించిన ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. జిల్లా స్థాయి కన్వర్జెన్స్ కమిటీకి ఛైర్మన్‌గా జిల్లా కలెక్టర్, మెంబర్ కన్వీనర్‌గా డిఆర్‌డిఎ పిడి, సభ్యులుగా జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా పశువైద్యాధికారి, జిల్లా మత్స్యశాఖ అధికారి, జిల్లా ఉద్యాన అధికారి, జిల్లా పట్టు పరిశ్రమ అధికారి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి, నాబార్డ్ డిడిఎంలు ఉంటారని ఉత్తర్వుల్లో వెల్లడించారు.

సోషల్ మీడియా పోస్టుపై 13 కేసులు

ప్రజాశక్తి, అమరావతి

రాష్ట్ర, జిల్లా స్థాయి పోలీసు కంప్లయింట్స్ అథారిటీలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడాన్ని సవాల్ చేసిన కేసులో రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు ఇచ్చింది. సమగ్ర వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని జస్టిస్ నూనెపల్లి హరినాథ్ గురువారం ఆదేశాలు జారీ చేశారు. సోషల్ మీడియాలో పెట్టిన పోస్టుపై రాష్ట్రంలోని వేర్వేరు పీఎస్‌ల్లో 13 కేసులు నమోదు చేశారంటూ కర్నూలు జిల్లా, మహానందికి చెందిన దివ్యాంగుడు తిరుమల కృష్ణ వేసిన పిటిషన్ తరపున న్యాయవాది వి. సురేందర్‌రెడ్డి వాదించారు. అన్యాయంగా సెక్షన్ 111 కింద కేసు పెట్టారని, ఇది సుప్రీం కోర్టు ఉత్తర్వులకు వ్యతిరేకమన్నారు. పోలీసుల వేధింపులపై ఫిర్యాదు చేసేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయిలో పోలీసు కంప్లయింట్స్ అథారిటీని ఏర్పాటు చేయాలన్న సుప్రీం కోర్టు ఉత్తర్వులు కూడా రాష్ట్రంలో అమలు కాలేదన్నారు. విచారణను జూలై 17కి వాయిదా పడింది.

బహిరంగ ప్రకటన

ICICI Bank **బ్రాంచ్ ఆఫీసు:** ఐసిఐసిఐబ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్స్, బొమన్నహల్లి హుసూర్, మెయిన్‌రోడ్, బెంగళూరు-560068.

దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు వారు బ్యాంకు నుండి పొందిన రుణ సదుపాయాలకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించుటలో డిఫాల్ట్ చెందినందున మరియు రుణాలు నాన్- పెర్ఫామింగ్ అసెట్స్ (ఎన్‌పిఎ)గా వర్గీకరించబడినవి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్-2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసును వారి గతంలో తెలిసిన చిరునామాలు కలిగిన వారికి నోటీసు జారీచేయబడినది, అయితే, అది వారికి చేరకుండానే వెనుదిరిగింది కావున, ఈ బహిరంగ ప్రకటన రూపేనా తెలియజేస్తున్నాము.

క్ర సం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు/ (రుణ ఖాతా నెంబరు) & చిరునామా	సెక్యూర్డ్ అసెట్/ స్వాధీనం చేసుకొను ఆస్తి చిరునామా	నోటీసు పంపిన తేది/ నోటీసు తేది నాటికి బకాయి మొత్తాలు	ఎన్‌పిఏ తేది
1.	ఎస్ఎస్ ట్రేడర్స్ ప్రతినిధియైన దీని భాగస్వాములు సోడదాసి ఆకర్షన్ కుమార్, సోడదాసి ఉషా రాణి, డి.నెం.20-15-52, కొండ వారి వీధి, గుంటూరు-522201/ 253105500674	రుణ పత్రం/ఆస్తి పత్రంలో వివరించిన విధంగా డోర్ నెం.11-4-98, 5వ డొంక రోడ్డు, చెంచుపేట్, వార్డ్ నెం.1, బ్లాక్ నెం.9, విస్తీర్ణం 303 చ.గ.లు, సర్వే నెం.209/1లోని ఎకరం 1.76 మరియు సర్వే నెం.214/లోని విస్తీర్ణం ఎకరం 1.68 విస్తీరంతో తెనాలి, గుంటూరు, తెనాలి, ఆంధ్రప్రదేశ్ లోని నివాస ఆస్తి మొత్తం భాగం (విస్తీర్ణం 303 చ.గ.ల ఏరియా: సరిహద్దులు: ఉత్తరం: నిస్సంకరరావు ప్రవీణ్ కుమార్ ఆస్తి, దక్షిణం: ఆవుల భాస్కరరావు ఆస్తి, తూర్పు: మునిసిపల్ బజార్ 27-6, పడమర: కోట సుబ్రహ్మణ్యం ఆస్తి.	May 31, 2025 Rs. 48,49,930.42/-	11-03-2025
2.	మైత్రీ టెక్నో సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రతినిధులైన దీని డైరెక్టర్లు నాగరాజు చింత, పనమల ఝాన్సీ శ్రీ కృష్ణ దేవరాయ నగర్, 8-3-677/25, ఆర్‌బిఐ క్వార్టర్స్ ఎదురుగా, యెల్లారెడ్డి గూడ, యూసుఫ్‌గూడ, హైదరాబాద్-500045/068005004042	**ఆస్తి 1):** మణికొండ జాగీర్ గ్రామం, గండిపేట మండలం, రంగారెడ్డి జిల్లాలోని సర్వే నెం.116/పి, 118, 118/ఏ, 118/ఏఏ, 119, 129/ఏఏ, 129/ఇ & 130/పిలోని ప్లాట్ నెం.23లోని (431చ.గ.లకుగాను) 62 చ.గ.ల యుడిఎస్ స్థలంతో పాటుగా 1565 చ.అ.ల నిర్మితమైన ఏరియాతో "సఫైర్ ఇస్టా" యొక్క రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.202 మొత్తం మరియు సరిహద్దులు: భూమి కోసం: తూర్పు: 30 అ.ల వెడల్పు రోడ్డు, దక్షిణం: పొరుగువారి భూమి, పడమర: పొరుగువారి భూమి, ఉత్తరం: పొరుగువారి భూమి. ఫ్లాట్ కోసం: తూర్పు: కారిడార్ & 201, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై. **ఆస్తి 2** షెడ్యూల్-ఏ: మణికొండ జాగీర్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ, రాజేంద్రనగర్ మండలం, రంగారెడ్డి జిల్లా లోని సర్వే నెం. 116 (పి), 118, 118/ఏ, 118/ఏఏ, 119, 129/ఏఏ, 129/ఇ మరియు 130 (పి)లోని 431 చ.గ.లు లేదా 360.31 చ.మీ.ల విస్తీర్ణంతో ప్లాట్ నెం.23 కలిగిన ప్లాట్ మొత్తం మరియు సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి భూమి, దక్షిణం: పొరుగువారి భూమి, తూర్పు: 30 వెడల్పు రోడ్డు, పడమర: పొరుగువారి భూమి. షెడ్యూల్-బి: మణికొండ జాగీర్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ, రాజేంద్రనగర్ మండలం, రంగారెడ్డి జిల్లాలోని సర్వే నెం.116 (పి), 118, 118/ఏ, 118/ఏఏ, 119, 129/ఏఏ, 129/ఇ మరియు 130 (పి)లోని (431 చ.గ.లకుగాను) 60 చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగంతోపాటుగా (ఉమ్మడి ఏరియా మరియు కార్ పార్కింగ్ కలిపి) 1565 చ.అ.ల విస్తీర్ణపు నిర్మితమైన ఏరియాతో "సఫైర్ ఇస్టా" యొక్క 4వ అంతస్తులోని ఫ్లాట్ నెం.402 మొత్తం మరియు సరిహద్దులు: మరియు ఈ క్రింది సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్ మరియు 401, పడమర: ఓపెన్ టు స్కై.	June 02,2025 Rs. 1,56,72,986.42/-	17/03/2025
3.	సుని ఎంటర్‌ప్రైజెస్, ప్రతినిధియైన దీని ప్రొప్రైటర్, వి సునీత , డి.నెం.24/9/29, పాపట్లవారి వీధి, భావాజీపేట్, విజయవాడ-520003/ 030405500581	గుణదల రామవరపాడు జిపి, విజయవాడ, కృష్ణా జిల్లా పరిధిలోని సర్వే నెం.లు 131/3 & 131/4 లోని 1056.88 చ.గ.లకుగాను 33.02 చ.గ.ల (1/32) వాటా యుడిఎస్‌తో 73 చ.అ.ల పార్కింగ్ ఏరియా & 455చ.అ.ల ఏరియాతో మదుమతి అపార్ట్‌మెంట్, 1వ అంతస్తులోని ఫ్లాట్ నెం.4గల ఆస్తి మొత్తం. మొత్తం నిర్మాణం యొక్క సరిహద్దులు: స్థలానికి సరిహద్దులు: ఉత్తరం: 33' వెడల్పు రోడ్డు, దక్షిణం: ఫ్లాట్ నెం.6, తూర్పు: ఫ్లాట్ నెం.1, 2, 3 & 4 పి, పడమర: 33' వెడల్పు రోడ్డు. ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఫ్లాట్ నెం.3, తూర్పు: ఉమ్మడి కారిడార్.	June 02, 2025 Rs. 10,30,571.95/-	13/03/2025
4.	మిత్ర ట్రేడర్స్, ప్రతినిధియైన దీని ప్రొప్రైటర్, సింహాద్రి కుమార్, డి.నెం.4-74, మోదుకూరు మెయిన్ రోడ్, గుంటూరు-522318/ 358305500201	రుణ పత్రం/ఆస్తి పత్రంలో వివరించిన విధంగా గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్-నగరం, జిల్లా, పొన్నూరు సబ్ (1) జిల్లా, సుందూరు మండలం, మోదుకూరు గ్రామ పంచాయతీ వార్డ్ ప్రాంతం, నెం.4, చెరివుండి పంచాయతీ అసిస్ట్ నెం. 319, ఎస్ నెం. డి.నెం.259/సి10, డోర్ నెం.4-63 (పన్ను రసీదు ప్రకారం) డోర్ నెం.4-74, మోదుకూరు గ్రామం, డి. నెం.259/సి10, ఎక 1.17 సెంట్ల విస్తీర్ణంలో సైట్ (గ్రౌండ్ ఫ్లోర్ ఆర్.సి.సి.రూఫ్ 435 చ.గ.ల విస్తీర్ణంలో రూఫ్ నివాస బిల్డింగ్ ఆర్.సి.సి.లో గ్రౌండ్ ఫ్లోర్ ఏరియా 435 చ.గ.లలో, ఆర్‌సిసిరూఫ్ నివాస బిల్డింగ్ ఆపెర్టీ ఈ సరిహద్దుల్లో 435 చ.గ.లు (లేదా) 363.66 చ.మీ.ల గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి నివాస బిల్డింగ్, దానిపై ఉన్న అన్ని నిర్మాణాలతో (435 చదరపు గజాల విస్తీర్ణంలో సరిహద్దులు: ఉత్తరం: ఆస్తి సింహాద్రి పాములయ్యకు చెందినది, దక్షిణం: స్థలం సింహాద్రి రాఘవరావుకు చెందినది, తూర్పు: పంచాయతీ బజార్, పడమర: ఆస్తి సుంకర శ్రీనివాసరావు, కోనకల భారతి ఇతరులకు చెందినది	May 15, 2025 Rs. 26,14,258.00/-	02/03/2025
5.	రాజేశ్వర్ ఎలక్ట్రికల్ అండ్ జనరల్, ప్రతినిధియైన దీని ప్రొప్రైటర్, షకర్లాల్ చౌదరి, 3/421/1, ముక్త్యాల రోడ్, జగ్గయ్యపేట, కృష్ణా, విజయవాడ- 521175/ 179705004778	ఆర్ఎస్ నెం.276/1, (పన్ను రసీదు డోర్ నెం.9-113) రెవెన్యూ వార్డ్ నం.9, అసెస్‌మెంట్ నం.1069003355, అప్సర రెసిడెన్సీ రోడ్ యొక్క అప్సర థియేటర్ రోడ్, జగ్గయ్యపేట మునిసిపాలిటీ, కృష్ణా జిల్లా, ఆం.ప్ర, జగ్గయ్యపేట సబ్ రిజిస్ట్రీ పరిధిలో డోర్ నెం.9-113 కలిగిన 64.38 చ.గ.ల విస్తీర్ణపు ఆర్‌సిసి బిల్డింగ్ మొత్తం మరియు ప్రస్తుతం శంకర్ లాల్ తండ్రి ప్రేమా రామ్ ఆధీనంలో ఉంది డాక్యుమెంట్ నెం.3828/2020 ఆధారంగా సరిహద్దులు : ఐటం నెం. 32.72 చ.గ.లు. సరిహద్దులు: తూర్పు: 30 అ.లు, 2వ ఐటం మరియు శేషం ప్రసాద్, దక్షిణం: 10 అ.లు, అంకమ్మ తల్లి ఆలయం, పడమర: 32 అ.ల రోడ్డు, ఉత్తరం: 9 అ.ల గల్లి. 2వ ఐటం: 31.66 చ.గ.లు: సరిహద్దులు: తూర్పు: 19 అ.లు & ఆర్&బి రోడ్డు, దక్షిణం: 15 అ.ల శేషం ప్రసాద్ ఆస్తి, పడమర: 19 అ.లు 10 ఐటం, ఉత్తరం: 15 అ.ల గల్లి.	May 13, 2025 Rs. 10,19,035.45/-	26/03/2025

నోటీసు సరిగా బట్వాడాఅగుట కొరకు తగిన చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/ మరియు/లేదా వారి హామీదారులు (వర్ణించినట్లుగా) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క నియమాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవటంతో పాటు ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులు కాలవ్యవధిలోగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది.

తేది: 20 జూన్, 2025. ప్రదేశం: విజయవాడ & గుంటూరు & క్రిష్ణ **అధీకృత అధికారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్**

మడ అడవి సందర్శన

హాయ్ ఫ్రెండ్స్,
నా పేరు వేద ధాత్రి. వేసవి సెలవులకు మేము తమిళనాడులో పిచవరం మడ అడవులు సందర్శించాం. ఇది చిదంబరం సమీపంలో రెండు నది ముఖ ద్వారాల మధ్య ఉంది. ఇక్కడ 177 రకాల పక్షి జాతులు ఉన్నట్లు తెలుసుకున్నాం. మడ అడవులలో పడవ ప్రయాణం ఒక ప్రత్యేక అనుభూతి. గుబురు చెట్ల మధ్య పడవలో ప్రయాణిస్తూ, బ్యాక్ వాటర్‌లో చేపలు చూడడం భలే అనిపించింది. అమ్మ, నాన్న, తమ్ముడు, చెల్లి, నాకు మొత్తం ఐదుగురికి కలిపి పడవ ప్రయాణం ఖర్చు 700 రూపాయలు తీసుకున్నారు. ఇది ఎకో ఫారెస్ట్. ప్రయాణికుల సందర్శన సమయం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు కల్పించారు.

- వి. సాయి వేద ధాత్రి,
7వ తరగతి,
వెస్ట్‌బెర్రి స్కూల్, భీమవరం.

వేసవి సెలవుల ముచ్చట్లు

హాయ్ ఫ్రెండ్స్,
నా పేరు లక్ష్మీ ప్రియ. ఈ వేసవి సెలవులకు నేను మా కుటుంబంతో కలిసి అరుణాచలం వెళ్ళాను. అక్కడకి వెళ్లే మార్గంలో చాలా జింకలను చూశాను. రమణ మహర్షి ఆశ్రమం చూసి బయటకు వస్తుంటే అందమైన నెమలి కనిపించింది. నాకు ఆ దృశ్యం ఎంతగానో నచ్చింది. ఇంటికి వచ్చాక తమిళనాడు నుంచి మా పెద్దమ్మ వాళ్ళు వచ్చారు. వాళ్లతో సరదాగా గడిపాం. మా పెద్దమ్మ పిల్లలతో చాలా ఆటలు ఆడుకున్నాము. కొన్నిరోజులకు వాళ్ళందరూ తమిళనాడు వెళ్ళి పోయారు. తర్వాత మా అక్క, నేను కలిసి రెండు రోజులు మా నానమ్మ ఇంటికి వెళ్ళాం. అక్కడ మా అత్త వాళ్ళ పిల్లలతో బోలెడు ఆటలు ఆడుకున్నాం. సెలవులు అయిపోతున్నాయని రెండు రోజుల ముందే ఇంటికి వచ్చేసాము. ఇలా వేసవి సెలవులను చాలా సరదాగా గడిపాను.

- ఎ.లక్ష్మీ ప్రియ,
7వ తరగతి,
అరవింద మోడల్ స్కూల్,
మంగళగిరి.

నేను గీసిన బొమ్మ

ధీరజ్ సాకరే,
8వ తరగతి,
అక్షర శ్రీ మోడల్ హై స్కూ,
ఆదోని,
కర్నూలు జిల్లా.



పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

జీవన సౌరభం

గమ్యం ఎంత దూరంలో ఉన్నప్పటికీ దానిని చేరుకునే మార్గం మొదటి అడుగు నుంచే మొదలవుతుంది.

మీకోసం

ఈగలు ఎక్కువగా వస్తున్న ప్రదేశంలో పుదీనా ఆకులను కత్తిరించి పెడితే ఈగల బెడద తగ్గుతుంది.

తంగవేల్ సెలూన్.. సమ్‌థింగ్ స్పెషల్



స్కూళ్లు తెరిచారు. పిల్లల యూనిఫామ్‌లు, పుస్తకాలు, బ్యాగులు వంటివి సమకూర్చడంలో తల్లిదండ్రులు తీరిక లేకుండా గడుపుతున్నారు. ఈమధ్యలోనే పిల్లాడికి జుత్తు బాగా పెరిగిపోయి వుంటుంది. వాడ్ని సెలూన్‌కి తీసుకెళ్లి నీట్‌గా హెయిర్‌కట్ చేయించాలి అనుకుంటారు. అయితే 'ఈసారి తరచూ వెళ్లే సెలూన్ షాప్‌కి కాకుండా సెంటర్లో ఉన్న ఏసీ సెలూన్‌లో హెయిర్ కట్ చేయించు నాన్న' అని కొడుకు మారాం చేస్తే.. అంతే వాడి వీపు విమానం మోత మోగాల్సిందే.. అక్కడ అయ్యే ఖర్చు తలచుకుని నోరు వెళ్లబెట్టాల్సిందే. ఇలాంటి తల్లిదండ్రులు, పిల్లలు చెన్నైలో ఓ సెలూన్ షాపు గురించి తెలుసుకుంటే మాత్రం తెగ ఆనందపడిపోతారు. అక్కడ తంగవేలు అనే అతను పదేళ్లుగా తన ఏసీ సెలూన్‌షాపు మూడు బ్రాంచుల్లో ప్రభుత్వ స్కూలు విద్యార్థుల కోసం ఉచితంగా హెయిర్ కట్ చేస్తున్నాడు.
తంగవేలు నిర్వహించే మూడు బ్రాంచ్‌లు ఇప్పుడు స్కూలు పిల్లలతో నిండిపోయాయి. స్కూలు ప్రారంభమైన ఈ నెలలో ఒక్కో సెలూన్‌లో 50 నుండి 100 మంది పిల్లలు ఎంచక్కా ఏసీ రూంలో పెద్ద పెద్ద కుషన్ చైర్లలో కూర్చొని, ఇంతెత్తు ఉన్న నిలువుటద్దాల్లో తమ జుట్టు స్టైల్‌ని దువ్వెనతో సరిచేసుకుంటూ కనిపిస్తున్నారు. తంగవేలుకి ఈ ఆలోచన ఎప్పుడు, ఎలా వచ్చింది?

'మా సొంతూరు చెన్నైలోని మైలాపూర్. హెయిర్ డ్రెస్సర్‌గా నేను మూడోతరం వాడ్ని. 12వ తరగతితో చదువు ఆపేశాను. ప్రైవేటుగా చదువుదామనుకున్నా కుదరలేదు. ఆర్థిక పరిస్థితులు సహకరించలేదు. 2000లో కామరాజ్ అవెన్యూలో ధనుష్-మెన్ సెలూన్‌ని ప్రారంభించా. 2016 నాటికి నా భార్య విజయలక్ష్మి భాగస్వామ్యం తోడైంది. ఆమె సహకారంతో పురుషులకు, మహిళలకు, పిల్లలకు ఉపయోగ పడేలా అడయార్ శాస్త్రి నగర్‌లో ధనుష్-ఫ్యామిలీ సెలూన్ ప్రారంభించా. ఆ తరువాత 2018లో వెట్టువంకేనిలో మూడో బ్రాంచ్ మొదలుపెట్టా' అని తన ప్రస్థానం గురించి ఆయన చెప్పారు.

భార్య తోడు, సహకారం లేకపోతే, షోరూమ్‌ల నిర్వహణ వరకే తంగవేలు పరిమితమయ్యేవారు. ఆమె ప్రోద్బలంతోనే రెండు దశాబ్దాలుగా విద్యార్థులకు ఫ్రీ హెయిర్ కట్ చేస్తున్నారు.

'ప్రతి ఏడాది స్కూలు తెరిచినప్పుడు ప్రభుత్వ స్కూళ్లల్లో చదువుతున్న పిల్లల కోసం నా భార్య ఉచితంగా నోటు పుస్తకాలు, స్టేషనరీ పంచిపెట్టేది. వేసవిలో చలివేంద్రాలు ఏర్పాటు చేసేది. అప్పుడు అక్కడికి వచ్చిన చాలామంది పిల్లలు ఏసీ సెలూన్‌లోకి తొంగి చూస్తూ, 'ఇక్కడ హెయిర్ కట్ చేయించుకుంటే ఎంతవుతుంది? అని అడిగేవారు. 'మా అమ్మానాన్న దీని గుమ్మంలోకి కూడా కాలు పెట్టనివ్వరు' అని ఒకింత నిరుత్సాహంగా మాట్లాడేవారు. ఆ పిల్లల ఉత్సుకతే మాతో ఈ అడుగు వేయించింది. రెండో సెలూన్ ప్రారంభించడానికి ఏడాది ముందు అంటే 2015లోనే మేము దీన్ని మొదలుపెట్టాం. పదేళ్లుగా దీన్ని కొనసాగిస్తున్నాం' అని చెప్పిన తంగవేలు సెలూన్ షాపుల ముందు, 'ప్రభుత్వ స్కూలు యూనిఫామ్‌లో గాని ఐడి కార్డులతో గాని వచ్చిన విద్యార్థు లకు హెయిర్ కట్ ఉచితం' అన్న బోర్డు వేలాడదీసి వుంటుంది.

ఈ ఆఫర్‌పెట్టిన కొత్తల్లో తంగవేల్, చెన్నై కార్పొరేషన్ హయ్యర్ సెకండరీ స్కూలుకి వెళ్లి మరీ చెప్పారు. అక్కడ ప్రిన్సిపాల్‌తో ఈ విషయంపై మాట్లాడి, 'అవసరమైన పిల్లలను తమ సెలూన్‌కి పంపమ'ని అడిగారు.

ప్రభుత్వ పాఠశాల పిల్లలకు ఏదైనా సాయం చేయదలిస్తే పుస్తకాలు, పెన్నులు, డ్రెస్‌లు, బ్యాగుల వంటివి పంచవచ్చు కదా! ఇలా హెయిర్ కట్ చేస్తే ఏం ఉపయోగం? అని చాలామంది అనుకోవచ్చు. దీనిపై తంగవేల్ ఇలా అంటున్నా రు. 'హెయిర్ కట్ చాలా చిన్న విషయంగా అనిపించవచ్చు. కానీ పేద కుటుంబాలు పాఠశాల ఖర్చును నిర్వహించడం ఎంత కష్టమో నాకు తెలుసు. ఉచిత హెయిర్ కట్ వాళ్లకి పెద్ద తేడాని చూపిస్తుంది. అయితే వాళ్లకి డొనేషన్లు, పుస్తకాల పంపిణీ చేస్తే మరింత చేయూత గా ఉంటుందని అందరూ అనుకుంటారు. కానీ ఈ ఉచిత హెయిర్ కట్ ఆఫర్ మా ప్రొఫెషనల్ జీవితాన్ని మనసుకు హత్తుకునే పనిలా చేయిస్తోంది' అంటున్నారు.

తంగవేల్ సెలూన్లలో ఈ పిల్లల కోసం స్కూలు ప్రారంభంలో ఒకలా, వేసవి సెలవులు మొదలయ్యాక పిల్లలు కోరినట్లు కూడా హెయిర్ కట్ చేస్తున్నారు. ఈ సెలూన్‌లో మరో మంచి పనికి కూడా తంగవేల్ దంపతులు శ్రీకారం చుట్టారు. 'క్యాన్సర్ బాధితుల కోసం జుట్టుని విరాళంగా ఇచ్చేవారికి ఉచితంగా హెయిర్ కట్ చేస్తున్నామ'ని తంగవేల్ భార్య విజయలక్ష్మి చెప్పారు. 'ఈ పోటీ ప్రపంచంలో ప్రతిదీ వ్యాపారమే. ఇలాంటి చోట మా కస్టమర్లు మమ్మల్ని విడిచిపెట్టకుండా ఇక్కడికే వస్తున్నారంటే ఇక్కడ మేం చేస్తున్న పనులే వాళ్లని మళ్లీ మళ్లీ రప్పిస్తున్నాయి. మేం చేసే ఈ పనులను వాళ్లు ఎంతో ప్రోత్సహిస్తు న్నారు. ఆనందిస్తున్నారు' అంటున్న తంగవేల్, 'హెయిర్ కట్ ప్రపంచాన్ని మార్చకపోవచ్చు. కానీ నీట్‌గా జుత్తు కత్తిరించుకున్న పిల్లవాడు స్కూలుకు వెళ్లే దారి అతనికి కొత్తగా అనిపిస్తుంది. ఇది చెబితే అర్థం కాని మ్యాజిక్. అది అనుభవించిన వాళ్లకే తెలుస్తుంది. ఇలాంటి సెలూన్లు మరిన్ని రావాలి. వందలమంది పిల్లలు సంతోషంగా స్కూళ్లకి వెళ్లాలి' అంటున్న తంగవేల్ సెలూన్ షాప్.. రూటే సెపరేటు..

టామ్ క్రూజ్‌కి ఆస్కార్ గవర్నర్స్ అవార్డు

హాలీవుడ్ నటుడు, నిర్మాత టామ్ క్రూజ్ ఆస్కార్ అవార్డు అందుకోనున్నారు. అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ పదిహేనేళ్లుగా ప్రతి ఏడాది గవర్నర్స్ అవార్డ్సను అందిస్తోంది. 16వ వార్షిక అవార్డు ప్రదానం ఈ ఏడాది నవంబరులో జరగనుంది. ఈసారి ఆస్కార్ గవర్నర్ అవార్డులను అందుకోనున్న వారి వివరాలను ఆస్కార్ కమిటీ అధికారికంగా వెల్లడించింది. టామ్ క్రూజ్‌తో పాటు అమెరికన్ నటి, దర్శక, నిర్మాత, కొరియోగ్రాఫర్ డెబ్బీ అల్లెన్, ప్రొడక్షన్ డిజైనర్ విన్ థామస్‌లు ఈ ఏడాది ఆస్కార్ గౌరవ పురస్కారాలను స్వీకరించనున్నారు. అలాగే అమెరికన్ గాయని, నటి, రచయిత, సంగీత దర్శకురాలు డాలీ పార్టన్‌కు జీన్ హెర్షోల్ట్ హ్యూమానిటేరియన్ అవార్డు లభించింది. 'సినిమా రంగంలో సుదీర్ఘమైన కెరీర్, సినిమాల పట్ల ఎంతో అంకితభావం చూపిన నలుగురు దిగ్గజ వ్యక్తులను ఈ ఏడాది ఆస్కార్ గవర్నర్స్ అవార్డ్స్‌తో సత్కరించనున్నాం' అని ఆస్కార్ అకాడమీ అధ్యక్షురాలు జానెట్ యాంగ్ పేర్కొన్నారు. ఈ 16వ ఆస్కార్ గవర్నర్స్ అవార్డ్స్ వేడుక కాలిఫోర్నియాలోని లాస్ ఏంజిల్స్‌లో నవంబరు 16న జరగనుంది. ఇప్పటివరకు నాలుగు ఆస్కార్ అవార్డుల నామినేషన్స్ దక్కించుకున్నప్పటికీ టామ్ క్రూజ్‌కు అవార్డు దక్కలేదు. ఫైనల్‌గా 'అకాడమీ గౌరవ పురస్కారం' దక్కుతున్నందుకు ఆయన ఫ్యాన్స్ హ్యాపీ ఫీలవుతున్నారు.

తండ్రీ కొడుకుల కథలో శివ కార్తికేయన్

శివ కార్తికేయన్ తన 26వ చిత్రానికి సిద్ధమవుతున్నారు. ఈ సినిమాకి 'గుడ్‌నైట్' చిత్రం ఫేమ్ వినాయక్ చంద్రశేఖరన్ దర్శకత్వం వహించనున్నారు. ఫ్యాషన్ స్టూడియోస్ సంస్థ నిర్మిస్తోంది. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ కార్యక్రమాలు మొదలైనట్లు సమాచారం. ఇది తండ్రీ కొడుకుల అనుబంధాలను ఆవిష్కరించే కథా చిత్రంగా ఉంటుందని, శివకార్తికేయన్‌కు తండ్రిగా మలయాళ నటుడు మోహన్‌లాల్ నటింపజేసే ప్రయత్నాలు జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. చిత్ర షూటింగ్ ఆగస్టులో ప్రారంభం కానున్నట్లు సమాచారం.

రాజీవ్ హత్య కేసు నేపథ్యంలో వెబ్ సిరీస్

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్య కేసును ఆధారం గా చేసుకుని 'ద హంట్' పేరుతో ఓ వెబ్ సిరీస్ తెరకెక్కు తోంది. ఈ విషయాన్ని ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ సోనీలివ్ ప్రకటించింది. జూలై 4 నుంచి సోనీలివ్‌లో ఈ సిరీస్ ప్రసారం కానున్నట్లు వెల్లడిం చింది. ఈ మేరకు ఓ టీజర్ కూడా రిలీజ్ చేసింది. అందులో.. 'రాజీవ్ గాంధీ బతికే ఉన్నారా? ఆయనింకా బతికే ఉన్నారా?' అని శ్రీలంకలోని భారత హై కమిషనర్ కార్యాలయానికి ఫోన్ రావడంతో టీజర్ మొదలవుతుంది. బాంబు పేల్చి రాజీవ్‌గాంధీని చంపిందెవరు? వారి ఉద్దేశ్యం ఏంటి? అన్న కోణాల్లో విచారణ మొదలుపెడతారు. ఈ వెబ్ సిరీస్‌కి నగేశ్ కుకునూర్ దర్శకత్వం వహించారు. 1991, మే 21న తమిళనాడులోని శ్రీ పెరంబుదూర్‌లో నాటి దేశ ప్రధాని రాజీవ్ గాంధీ ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. ఆ సమయంలో లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం ఆత్మాహుతి దాడికి పాల్పడటంతో రాజీవ్ గాంధీ హతమయ్యారు.

కన్నప్పతో అవ్రామ్ సినీ ప్రయాణం మొదలు : విష్ణు

'కన్నప్ప' చిత్రంలో మంచు ఫ్యామిలీకి చెందిన మూడు తరాలు నటించాయి. మోహన్‌బాబు, విష్ణు మంచుతో పాటు ఆయన కుమారుడు అవ్రామ్, కుమార్తెలు అరియానా, వివియానా కూడా ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషించారు. ఇలా మూడు తరాలు కలిసి నటించిన అతి కొద్ది ప్రముఖ చిత్రాల్లో 'కన్నప్ప' నిలిచింది. తాజాగా ఈ చిత్రం నుంచి అవ్రామ్ మేకింగ్ వీడియోని రిలీజ్ చేశారు. అవ్రామ్ తిన్నడు చిన్నప్పటి పాత్రలో కనిపిస్తారు. ట్రైలర్‌లోనూ అవ్రామ్‌కు సంబంధించిన సీన్లు ఉన్నాయి. ఇక ఈ పాత్రకు సంబంధించిన మేకింగ్ వీడియోని విష్ణు మంచు షేర్ చేశారు. 'కన్నప్ప'తో నా తనయుడు అవ్రామ్ తెరంగేట్రం చేస్తున్నారు. అతడు సెట్‌లోకి అడుగు పెట్టడం, కెమెరా ఎదుట నిల్చోవడం, డైలాగ్స్ చెప్పడం.. ఇలా ప్రతీదీ నా జీవితంలో భావోద్వేగపూరితమైన క్షణాలు. ఓ తండ్రిగా, ఒకప్పుడు నేను కలలుగన్న అదే ప్రపంచంలోకి నా తనయుడు అడుగు పెట్టడం చూస్తుంటే నాకు ఎంతో ఆనందంగా ఉంది. ఈ క్షణంలో నేను అనుభవిస్తున్న ఆనందానికి ఏదీ సాటి రాదు.. ఇది అవ్రామ్ తెరంగేట్రం మాత్రమే కాదు.. నా జీవితాంతం గుర్తుండిపోయే ఓ మధుర జ్ఞాపకం. నాపై చూపించిన ప్రేమాభిమానాలే నా కుమారుడిపైనా చూపిస్తారని భావిస్తున్నాను. అవ్రామ్ ప్రయాణం 'కన్నప్ప'తో మొదలైంది' అని విష్ణు ట్వీట్ వేశారు. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై డాక్టర్ మోహన్‌బాబు నిర్మాతగా ముఖేష్‌కుమార్‌సింగ్ దర్శకత్వంలో 'కన్నప్ప' సినిమా తెరకెక్కింది. ఈ సినిమాలో అక్షయ్‌కుమార్, మోహన్‌లాల్, మోహన్‌బాబు, ప్రభాస్, బ్రహ్మానందం వంటి దిగ్గజ నటులు కీలకపాత్ర పోషించారు. ఈనెల 27న ఈ సినిమా విడుదల కానుంది.

గిల్ కెప్టెన్సీకి పరీక్ష

- యువ ఆటగాళ్లకు కీలకం
- నేడు భారత్-ఇంగ్లండ్ జట్ల మధ్య తొలిటెస్ట్
- మధ్యాహ్నం 3.30గం॥ల నుంచి

కోచ్ గంభీర్‌తో శుబ్‌మన్ గిల్

లీడ్స్: భారత్-ఇంగ్లండ్‌జట్ల మధ్య తొలిటెస్ట్ నేటినుంచి ప్రారంభం కానుంది. ఐదు టెస్ట్‌మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా లీడ్స్ వేదికగా తొలిటెస్ట్ శుక్రవారం నుంచి జరగనుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి లేకుండానే తొలిసారి టీమిండియా సుదీర్ఘ ఫార్మాట్‌లో పటిష్ట ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్‌కు సిద్ధమైంది. కెఎల్ రాహుల్, జడేజాలకు తోడు యువ ఆటగాళ్లతో పటిష్టంగా ఉన్న టీమిండియా.. ఇంగ్లండ్‌ను వారి గడ్డపై చిత్తుచేయాలంటే చెమటోడ్చాల్సిందే. భారత జట్టు అసాధారణ పోరాటాలను ఏమాత్రం తక్కువ చేయడానికి వీల్లేదు. గత పదేళ్ల కాలంలో విదేశీ గడ్డపై చరిత్రాత్మక విజయాలు సాధించింది టీమిండియా. గత 23 ఏళ్లుగా హెడింగ్లే మైదానంలో భారత్‌కు ఓటమి ఎదురవుతూనే ఉంది. కెప్టెన్లు మారినా సరే అక్కడ గెలుపు మాత్రం సాధ్యం కాలేదు. అయితే.. ఈసారి యువరక్తంతో నిండిన శుభ్‌మన్ గిల్ సేన అద్భుతం చేయాలనుకుంటోంది. డబ్ల్యూటిసి సైకిల్‌లో తొలి సిరీస్, తొలి మ్యాచ్‌ను విజయంతో ఆరంభించి.. ఆతిథ్య ఇంగ్లండ్‌కు కొత్త రికార్డు నెలకొల్పానే కసితో ఉన్నారు కుర్రాళ్లు. ఇంగ్లండ్‌కు కంచుకోటగా పేరొందిన లీడ్స్‌లోని హెడింగ్లే మైదానం భారత జట్టుకు ఎన్నో పీడకలల్ని మిగిల్చింది. 1979లో తొలిసారి హెడింగ్లేలో టీమిండియా మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. సునీల్ గవాస్కర్ వీరోచిత పోరాటం చూపి, 1986లో ఇంగ్లండ్‌పై 279 పరుగుల భారీ విజయంతో చరిత్ర సృష్టించింది. ఆ తర్వాత విక్టరీ కోసం దాదాపు రెండు దశాబ్దాలు నిరీక్షించింది టీమిండియా. సచిన్ టెండూల్కర్(193), సౌరభ్ గంగూలీ(128), 'వాల్' రాహుల్ ద్రవిడ్ (148) శతకంతో విజృంభించగా 2002లో ఇంగ్లండ్‌పై ఇన్నింగ్స్ 46 పరుగుల తేడాతో జయభేరి మోగించింది. ఆ మ్యాచ్‌లో భారత జట్టు 628/8 వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేయగా.. అనిల్ కుంబ్లే, హర్భజన్ సింగ్ తలా మూడేసి వికెట్లు తీయగా ఫాలో ఆన్ ఆడింది ఇంగ్లండ్. రెండో ఇన్నింగ్స్‌లోనూ కుంబ్లే(4/66) తిప్పేయగా గెలుపొందిన భారత్‌కు ఈ మైదానంలో ఇదే ఆఖరి విజయం అయింది.

2021లో విరాట్ కోహ్లీ నేతృత్వంలోని జట్టు గట్టిగానే ప్రయత్నించింది. కానీ, ప్రత్యర్థి బౌలింగ్ దళాన్ని ఎదుర్కోలేక ఇన్నింగ్స్ 76 పరుగుల ఓటమిని మూటగట్టుకుంది. అయితే.. అదంతా గతం. ప్రస్తుతం టీమ్‌లో కెప్టెన్ గిల్‌తో పాటు కేఎల్ రాహుల్, యశస్వీ, రిషభ్ పంత్, సాయి సుదర్శన్, కరుణ్ నాయర్.. బుమ్రా, కుల్దీప్ వంటి మ్యాచ్ విన్నర్లు ఉన్నారు. వీరంతా ఒంటిచేత్తో మ్యాచ్ స్వరూపాన్ని మార్చేయగల సమర్థులు. ఫార్మాట్ ఏదైనా రికార్డులు బద్దలు కొట్టడం.. చిరస్మరణీయ విజయాలు సాధించడం టీమిండియాకు వెన్నతో పెట్టిన విద్య. ఈసారి హెడింగ్లేలో విజయగర్జనతో 23 ఏళ్ల నిరీక్షణకు తెరపడుతుందా? లేదా? అనేది ఈ టెస్ట్‌తో తేలిపోనుంది.

సచిన్-ఆండర్సన్ ట్రోఫీ ఆవిష్కరణ..

భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య జరిగే ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌కు సచిన్-ఆండర్సన్ ట్రోఫీగా నామకరణం చేశారు. దిగ్గజ క్రికెటర్లు సచిన్-అండర్సన్ గురువారం ట్రోఫీని ఆవిష్కరించారు. తమ పేరుతో తొలిసారి నిర్వహిస్తున్న ఈ ట్రోఫీ ఆవిష్కరణలో పాల్గొన్న ఇద్దరూ చిరునవ్వులు చిందించారు. షెడ్యూల్ ప్రకారం లార్డ్స్ మైదానంలో డబ్ల్యూటిసి ఫైనల్ సమయంలోనే ట్రోఫీ పరిచయ కార్యక్రమం నిర్వహించాలనుకున్నారు. అయితే.. అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం జరగడంతో ఆ కార్యక్రమాన్ని ఇంగ్లండ్-వేల్స్ క్రికెట్‌బోర్డు వాయిదా వేసింది. అనంతరం బిసిసిఐ అంగీకారంతో నేడు ట్రోఫీని ఆవిష్కరించింది.

'ఈ ఏడాది నుంచి భారత్, ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌ను పటౌడీ పేరుతో కాకుండా సచిన్-అండర్సన్ ట్రోఫీగా నిర్వహించాలని ఇసిబి నిర్ణయించింది. అయితే.. అలా చేయడం దిగ్గజ ఆటగాడైన పటౌడీని అగౌరవపరచడమేనంటూ పలువురు భారత క్రికెటర్లు మండిపడ్డారు. తన పేరుతో ట్రోఫీ జరపాలనుకుంటున్న ఇసిబికి టెండూల్కర్ ప్రత్యేక విన్నపం చేశాడు. ఎట్టిపరిస్థితుల్లోనూ ఇరుదేశాల సిరీస్‌లో పటౌడీ పేరు ఉండేలా చూడాలని కోరాడు. దాంతో, సానుకూలంగా స్పందించిన ఇసిబి.. విన్నింగ్ కెప్టెన్‌కు 'పటౌడీ మెడల్'ను కానుకగా అందజేస్తామని తెలిపింది.

జట్లు(అంచనా)..

భారత్: శుభ్‌మన్(కెప్టెన్), పంత్(వైస్ కెప్టెన్, వికెట్ కీపర్), జైస్వాల్, కెఎల్ రాహుల్, సాయి సుదర్శన్, కరణ్ నాయర్, జడేజా, బుమ్రా, సిరాజ్, ప్రసిధ్, ఆకాశ్‌దీప్/అర్ష్‌దీప్.

ఇంగ్లండ్: బెన్ స్టోక్స్(కెప్టెన్), క్రాలే, డకెట్, పోప్, రూట్, బ్రూక్, జేమీ స్మిత్(వికెట్ కీపర్), వోక్స్, కర్సే, టోంగే, బషీర్.

నిశాంక సూపర్ సెంచరీ

- తొలి టెస్టులో ధీటుగా బదులిస్తున్న శ్రీలంక

నిస్సంక (187)

గాలే: బంగ్లాదేశ్‌తో జరుగు తున్న తొలి టెస్టులో శ్రీలంక బ్యాటర్ పథుమ్ నిస్సంక(187) కెరీర్ బెస్ట్ సెంచరీతో చెలరేగాడు. మరోవైపు దినేశ్ చండీమాల్(54) అర్ధ శతకం తో మెరవడంతో మూడోరోజు ఆట నిలిచే సమయానికి ఆతిథ్య శ్రీలంక జట్టు 4వికెట్ల నష్టానికి 368పరుగులు చేసింది. ఓవర్‌నైట్ స్కోర్ 9వికెట్ల నష్టానికి 484పరుగులతో గురువారం తొలి ఇన్నింగ్స్‌ను కొనసాగించిన బంగ్లాజట్టు మరో పదకొండు పరుగులు జతచేసి 495పరుగులకు ఆలౌటైంది. నహీద్ రాణా(0) వికెట్‌ను ఫెర్నాండో పడగొట్టాడు. శ్రీలంక బౌలర్లు ఫెర్నాండోకు నాలుగు, రత్నాయకే, తరిందుకు మూడేసి వికెట్లు దక్కాయి. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన శ్రీలంక ఓపెనర్ పథుమ్ నిశాంక విధ్వంసక సెంచరీకి మెరిసి జట్టును పటిష్ట స్థితిలో నిలిపాడు. దినేశ్ చండీమాల్(54)తో కలిసి రెండో వికెట్‌కు రెండొందలకు పైగా భాగస్వామ్యం నెలకొల్పాడు. శ్రీలంక జట్టు ఇంకా పరుగులు 127 వెనుకబడి ఉంది.

టెన్నిస్‌కు క్విటోవా గుడ్‌బై

- యుఎస్ ఓపెన్ చివరిదంటూ వెల్లడి

లండన్: 2025 ఏడాది నాలుగు గ్రాండ్‌స్లామ్ టోర్నీల అనంతరం టెన్నిస్‌కు గుడ్‌బై చెప్పనున్నట్లు రెండుసార్లు వింబుల్డన్ ఛాంపియన్ పెట్రా క్విటోవా ప్రకటించింది. 2025 వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీకి వైల్డ్‌కార్డ్ ఎంట్రీద్వారా నేరుగా అర్హత సాధించిన 35ఏళ్ల క్విటోవా.. సామాజిక మాధ్యమాల ద్వారా ఈ విషయాన్ని తెలిపింది. 'మరొకసారి వింబుల్డన్ ఛాంపియన్ షిప్ ఆడడం కోసం ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా. నా కెరీర్‌లో ఎంతో అందమైన జ్ఞాపకాల్ని పోగేసుకున్న టోర్నీ ఇది. అయితే.. యుఎస్ ఓపెన్ నాకు ఆఖరిది. అక్కడి హార్డ్ కోర్టులో నా ఆట ఎలా ఉండనుంది? అనేది నేను ఇప్పుడే చెప్పలేను. సో.. యూఎస్ ఓపెన్‌తోనే రాకెట్ వదిలేద్దామని అనుకుంటున్నా' అని తెలిపింది. 2011, 2014లలో వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టైటిళ్లను నెగ్గిన క్విటోవా.. ఈ ఏడాది ఫిబ్రవరిలో టెక్సాస్‌లో జరిగిన ఆస్టిన్ ఓపెన్‌లో పునరాగమనం చేసి ఇప్పటివరకు 1-6 ఓటములతో కొనసాగుతోంది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68